Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 184 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం 28-07-2025 పేజీలు :12 వెల :2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

# నేటి నుంచి వాడీ వేడీ

న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొ లివారం వాయిదాలతో ముగిసింది. సోమవారం నుంచి సెషన్ రెండో వారంలో పహల్గాం, ఆపరేషన్ సిందూర్పై తీవ్రస్థాయి వాడివేడి చర్చలు జరుగనుంది. ఈ రెండు అంశాలు దేశ భద్రతకు సం బంధించి అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఉభయసభల్లో ఈ అంశాలపై సుదీర్ఘ చర్చ కు బిఎసి సమావేశాలలో ప్రభుత్వం అంగీకరించింది. విపక్షం పట్టు నెగ్గింది. భద్రత, విదేశాంగ విధానం అంశాల ప్రస్తావిత ఈ విషయాలపై ఢీ అంటే ఢీ అనే చర్చకు అధికార ఎన్డిఎ, ఇప్పటికైతే అంత సంఘటితంగా లేని ఇండియా కూటమి త మతమ వ్యూహాలను ఖరారు చేసుకుంటున్నాయి. ప్రధానంగా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఈ రెండు అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీయనుంది. ఈ దిశలో రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తోడుగా సమాజ్వాది పార్టీ, ఆర్జేడీ ఇతర పార్టీల నేతలతో కలిసి తమ దాడికి సమాయత్తం అవుతున్నారు. మరో వైపు బీహార్లో ఓటర్ల జాబి తా సవరణ (సర్)పై నిరసనల ఉధృతి కూడా ప్రతిపక్షం అస్త్రంగా ఉంది. రెండు కీలక విషయాల పై ప్రభుత్వం తరపున ప్రధానంగా రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, హెూం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్ మాట్లాడుతారని అధికార పక్షం వర్గాల ద్వారా వెల్లడైంది. చర్చల దశలో ప్రధాని నరేంద్ర మోడీ జోక్యం చేసుకునే అవకాశం ఉంది.



జాతీయ భద్రత విషయాలలో తమ ప్రభుత్వ వైఖరి అత్యంత ధృఢమైన రీతిలోనే ఉం టుందని, ఈ విషయం పలుసార్లు స్పష్టం అయిందనే విషయాన్ని సభకు తెలియచేయనున్నారు. ఇందుకు ప్రధాని సిద్ధం అవుతున్నారు. ఈ కోణం లో ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వ ఉక్కుపాదం, పాక్లోని ఉగ్ర స్థావరాల ధ్వంసం గురించి తెలియచేయడం ద్వారా ప్రభుత్వం పట్ల ప్రజలలో సానుకూలత సంఘీభావం పాదుకునే స్థాయిలో ఆయన తమ వాదనకు పదును పెట్టుకుంటారని వెల్లడైంది. కాగా, సెషన్ మొదటి వారం ప్రజోపయోగ విషయాల ప్రస్తావన లేకుండా తుడిచి పెట్టుకు పోయిందనే విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ కూడా అంగీకరించారు. సోమవారం లోక్సభలో పహల్గాం, ఆపరేషన్ సిందూర్పై చర్చ జరుగుతుంది. మరుసటిరోజు రాజ్యసభలో చర్చ ఉంటుంది. ఈ మేరకు అంగీకారం కుదిరిందని, ఈ దశలో పలు విషయాలపై స్పష్టత వస్తుందని రిజిజూ తెలిపారు. సభలలో 16 గంటల చొప్పున సుదీర్ఘ చర్చ జరుగుతుంది. ఇటీవలి కాలంలో ఇది అసాధారణ రీతిలో నిలిచే చర్చగానే మిగులుతుంది. ఆపరేషన్ సిందూర్ విజయవంతం, తరువాతి క్రమంలో దౌత్య ప్రతినిధుల బృందాల విదేశీ పర్యటనల వివరాలు సభల్లో ప్రస్తావనకు వస్తాయి. ఈ క్రమంలో పలువురు కేంద్ర మంత్రులు , బహుళ పార్టీ ప్రతినిధి బృందాలలోని ఎంపిలు తమ వివరణాత్మక ప్రసంగాలకు దిగుతారు. శివసేనకు చెందిన శ్రీకాంత్ షిండే, జెడియు ఎంపి సంజయ్ ఝా, టిడిపి నుంచి హరీష్ బాలయోగి ఇతరులు మాట్లాడుతారు. ఇక కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ పార్టీ తరపున ఈ విషయంపై మాట్లాడేందుకు పార్టీ వర్గాలు అనుమతిస్తాయా? అనేది స్పష్టం

మిగితా 2లో



# బ్యాంకుల నిర్వచనం మారింది

- టెక్నాలజీని మిళితం చేస్తూ మార్పుకు అనుగుణంగా సేవలు
- దేశార్థిక వ్యవస్థలో సహకార బ్యాంకుల పాత్ర కీలకం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- అగ్రసేన్ బ్యాంక్ అమీర్ పేట్ బ్రాంచ్ను ప్రారంభించిన మంత్రి

హైదరాబాద్ : ఒకప్పుడు బ్యాంకుల ంటే కేవలం డబ్బుల డిపాజిట్, విత్డ్రా మాత్రమే అనుకునేవారని, కానీ ఇప్పుడా నిర్వచనం మారిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఖాతాదారుల అవసరాలు, ఆకాంక్ష లకు అనుగుణంగా టెక్నాలజీని మిళితం చేస్తూ మార్పులను అందిపుచ్చుకుంటూ వివిధ రకాల సేవలను అందిస్తున్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆదివారం అగ్రసేన్ బ్యాంక్ అమీర్ పేట్ బ్రాంచ్ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో సహకార బ్యాంకుల పాత్ర కీలకం అని, ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు ఆర్థిక సేవలను అందించడంలో ఇవి ముందున్నా యని తెలిపారు. ఆర్బీఐ వార్షిక నివేదిక 2024 ప్రకారం దేశవ్యా ప్తంగా 8.5 కోట్ల మందికి పైగా ప్రజలు వీటి సేవలను వినియోగించు కుంటున్నారని, మొత్తం డిపాజిట్లు, రుణాలు రూ. 5.5 లక్షల కోట్ల మార్కును

మిగితా 2లో

# రైతులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: ఎంఎల్ఎసి కవిత



హైదరాబాద్ : రైతులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరిస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్ఎసి కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఆదివారం హన్మకొండ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆమె మాట్లాడుతూ.. తనది కూడా ఓ రైతు కుటుంబమేనని, తాను పొలంలో నాట్లు వేసిన వ్యక్తినని, రైతుల బాధలు ఎలా ఉంటాయనేది తెలుసునని అన్నారు. జూటా మాటలతో జూటా రాజకీయాలు చేసి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ రైతులను అరిగోస పెడుతోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో వరంగల్లో ఆనాడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి రైతుల డిక్లరేషన్ హామీలు చేసిందని, కానీ అధికారంలోకి

మిగితా 2లో



# రైతాంగంతో రాజకీయాలా?

హైదరాబాద్: రాష్ట్రానికి యూరియా సరఫరా కొరతపై బిజె పి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు వ్యవసాయరంగంపై కనీసం అవగాహన లేకుండా మాట్లాడడం విడ్డూరంగా ఉందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. కేంద్ర ప్రభు త్వం నుంచి యూరియా కేటాయింపులు, సరఫరా అంశాలపై అవగాహన లేకుండా, రాష్ట్ర రైతాంగాన్ని తప్పుదోవ పట్టించేలా మట్లాడడం సరికాదని మంత్రి తుమ్మల హితవు పలికా రు. ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుకు యూరియా సరఫరాకు సంబంధించి పూర్తి లెక్కలతో మంత్రి తుమ్మల లేఖ రాశారు.

యూ రియాపై బిజెపివి అర్ధంలేని మాటలని ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వ్యవసాయరంగంపై కనీసం అవగాహన లేకుండా, ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ నిజనిజాలు బేరీజు వేసుకోకుండా మాట్లాడడం సరికాదని సూచించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి 12లక్షల మెట్రిక్ టన్నుల యూరి యా సరఫరా చేసిందని చెప్పడం వారికి, వారి పార్టీకి రాష్ట్ర రైతాంగం పట్ల ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. రైతాంగం విషయంలో ఎలాంటి రా జకీయాలకు తావివ్వకూడదని ఎకన్నోసార్లు వ్యవసాయ మంత్రిగా


మిగితా 2లో




# దమ్ముంటే చర్చకు రా..

2లో

# కన్నకొడుకు వీధిపాలు.. ప్రియుడితో మురిపాలు



2లో



# కాళేశ్వరంపై నేడు నివేదిక

2లో



# ఎవరితోనూ కలువం

హైదరాబాద్: బిజెపిలో తమ పార్టీ విలీ నం ప్రసక్తే లేదని ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామారావు స్పష్టం చేశారు. భూపాలపల్లి జిల్లా, మొగుళ్లపల్లి, భూపాలపల్లి, హన్మకొండ జిల్లా పరకాలలో నిర్వహించిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల్లో గులాబీ జెండా ఎగురవేయాలని హితవు పలికారు. తమ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, వాటిని గ్రామాల్లో ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు.

తమ పాలనలో రాష్ట్రంలో నూతన జిల్లాలను, తండా పంచాయతీలను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాకో మెడికల్ కాలేజీ, ఆసుపత్రులు కట్టించి కెసిఆర్ నాయకత్వాన తెలంగాణను అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. కాంగ్రెస్, బిజెపి సింగరేణిని ప్రైవైటుపరం చేయాలని చూస్తున్నాయని అన్నారు. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక ప్రజల కష్టాలు తీరుతాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం యుద్ధమే చేయాల్సి వస్తోందని అన్నారు. ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్లో బిసిలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నాట్ల టైంలో రైతుబంధు ఇస్తే కాంగ్రెస్ ఓట్ల టైంలో ఇస్తోందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో గురుకులాలను పట్టించుకోక 20 నెలల్లో రెండు నుండి మూడు వేల మంది విద్యార్థులు

మిగితా 2లో

# బ్యాంకుల నిర్వచనం మారింది

దాటాయి' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

**క్రెడిట్, డిపాజిట్ నిష్పత్తి 66.7 శాతం :**

తెలంగాణలో 48 అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకులు 321 శాఖల ద్వారా అర్బన్, సెమీ - అర్బన్ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్నాయని, గత ఆర్థిక సంవత్సరంలో వీటి బిజినెస్ టర్నోవర్ రూ.17వేల కోట్లుగా ఉందని వివరించారు. క్రెడిట్, డిపాజిట్ నిష్పత్తి 66.7 శాతం. కూకట్ పల్లి, మలక్ పేట్, అమీర్ పేట్ తదితర ప్రాంతాల్లో క్రియాశీలకంగా ఉన్నాయని చెప్పారు.

**తెలంగాణ మోడల్ 'పాథ్' :**

సహకార బ్యాంకులు లాభాపేక్షతో కాకుండా, ఖాతాదారుల ప్రయోజనాల కోసం కమ్యూనిటీ ఆధారిత సేవలను అందిస్తున్నాయని చెప్పారు. కేర్(కమ్యూనిటీ ఫోకస్డ్, అఫర్డబుల్ అండ్ యాక్సెసిబుల్ క్రెడిట్, రిలేషన్‌షిప్ బేస్డ్ బ్యాంకింగ్, ఎంపవరింగ్ లోకల్ ఎంటర్‌ప్రెన్యూర్స్) మోడల్‌లో పని చేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకార రంగ బ్యాంకుల అభివృద్ధికి పాథ్ (పాలసీ సపోర్ట్, యాక్సెస్ టూ డిజిటల్ టూల్స్, ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్, హైబ్రిడ్ ఫైనాన్స్ ఎకోసిస్టమ్స్) మోడల్‌ను అనుసరిస్తుందన్నారు. యువత, వెనుకబడిన వర్గాలకు స్వయం ఉపాధి రుణాలు, మహిళా స్వయం సహాయక బృందాలకు రుణ అనుసంధానాలు, గ్రీన్ లోన్స్ వంటి పథకాలను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా, టిబారుమల్ జ్యువెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రాంభరోసే గుప్తా, సోమాని ఇస్పాత్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ అశోక్ కుమార్ సోమాని, అగ్రసేన్ బ్యాంక్ ఛైర్మన్ ప్రమోద్ కుమార్ ఖేడియా, సీనియర్ వైస్ ఛైర్మన్ నవీన్ కుమార్ అగర్వాల్, వైస్ ఛైర్మన్ సురేష్ కుమార్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: ఎంఎల్‌ఎసి కవిత

వచ్చి రెండేళ్లు గడుస్తున్నా రైతు డిక్లరేషన్ హామీలు ఏ ఒక్కటీ నెరవేరలేదన్నారు. అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిందని, ఇప్పటికీ 50% మందికి కూడా చేయలేదని మండిపడ్డారు. మళ్ళీ స్థానిక ఎన్నికలు వస్తున్నాయని రైతు ఖాతాలలో రైతు భరోసా నిధులు వేస్తున్నారని చెపుతూ వస్తున్నారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా గెలిచిన నాటి నుంచి ఎప్పుడూ ఫ్లైట్ మోడులోనే ఉంటాడని, ఢిల్లీకి పోవడం రావడంలో ఆఫ్ సెంచరీ దాటిందని ఎద్దేవా చేశారు. ఒక్కసారైనా రైతుల సమస్యలు ప్రధాని మోడీకి వివరించలేదన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఊదరగొడుతున్నారని, కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, నకిలీ విత్తనాల వల్ల రైతులు ఆత్మహత్యలు పెరిగాయని ఆరోపించారు. బిఆర్ఎస్ హయాంలో కల్తీ విత్తనాలు లేకుండా అరికట్టామని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపణల వర్షం కురిపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధర్మసాగర్ దేవాదుల ప్రాజెక్టు పంప్‌హౌస్ పూర్తి చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మిము పూర్తి చేశామని చెప్పుకుంటూ దేవాదుల ప్రాజెక్టు పంప్ హౌస్ ప్రారంభోత్సవం చేసి మోటార్ ఆన్ చేస్తే.. పైపులు పగిలిపోయాయని అన్నారు. చరిత్ర గల వరంగల్ నగరంలోకి విమానాశ్రయం రావడం గొప్ప విశేషమని అన్నారు. మామునూర్ విమానాశ్రయానికి రాణి రుద్రమ దేవి పేరు పెట్టాలని సూచించారు. ఆగస్టు 6న జయశంకర్ జయంతి ఉత్సవాలను వరంగల్‌లో తెలంగాణ జాగృతి పెద్ద ఎత్తున నిర్వహిస్తుందని, ఏ కార్యక్రమాలు నిర్వహిస్తామనేది త్వరలోనే కార్యాచరణ కూడా రూపొందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్, వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నూకల రాణి, తెలంగాణ జాగృతి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాధవి లత, భారత జాగృతి విద్యార్థి సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంతచారి, స్థానిక కార్పొరేటర్ ఇమ్మడి లోహిత, తెలంగాణ జాగృతి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే చర్చకు రా..

**హైదరాబాద్ :** ఎపి బిజెపి ఎంపి సిఎం రమేశ్ చేసిన ఆరోపణలు అబద్ధమని చెబుతున్న కెటిఆ ర్ అందుకు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ఆదివారం ఇక్కడ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'నేను సవాల్ చేస్తున్నా. .వేదికను ఏర్పాటు చేస్తా..సిఎం రమేశ్‌ను తీసుకొస్తా. ఆధారాలతో సహా వివరిస్తా. డేట్, టైం ఫిక్స్ చెయ్.. దమ్ముంటే చర్చకు ' అని సవాల్ చేశారు. 'సిఎం రమేశ్ కూడా ఇదే చెబుతున్నడు కదా? "కవితను జైలు నుండి విడిపిస్తే విలీనం చేస్తామని కెసిఆర్ కొడుకు ప్రతిపాదిస్తే... బిజెపి ఒప్పుకోలేదు. అది జరగని పని. అవినీ తి, కుటుంబ పార్టీ అయిన బిఆర్ఎస్‌ను విలీనం చేసుకోవడమే ఉండదు" అని తేల్చిచెప్పారు కదా? అని అన్నారు. ముఖ్యమంత్రి పదవికి కనీస గౌరవం ఇవ్వాలనే సోయి లేకుండా హౌలే, వాడు, నీ బొంద అని కెటిఆర్ మాట్లాడుతున్నాడని మండిపడ్డారు.

కనీస సంస్కారం లేకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని అన్నారు. కాంగ్రెసోళ్లకు సిగ్గు లేదు.. చేతకాని దద్దమ్మలు వాళ్లు అని వ్యాఖ్యానించారు. ప్రధానిని, బిజెపి నేతలను దూషిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. తమ కార్యకర్తలే నీ సంగతి చూస్తారని కెటిఆర్‌ను ఘాటుగా హెచ్చరించారు. అడ్డగోలుగా సంపాదించిన సొ మ్ముతో బలిసి సోషల్ మీడియా ద్వారా ఇష్టానుసారం రాయిస్తూ తమపై దుష్ప్రచారం చేస్తానంటే ఒప్పుకునే ప్రసక్తే లేదన్నారు.

కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చేది అది బిసి డిక్లరేషన్ కాదని ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ బిల్లును తీసుకొచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో 27 శాతం రిజర్వేషన్లు బిసిలకు అమలవుతున్నాయని, అదనంగా బిసిలకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఆ ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు న్నారని ఆరోపించారు.

అంటే తెలంగాణలో వంద శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించబోతోందని మండిపడ్డారు. అట్లాంటప్పుడు అది బిసి డిక్లరేషన్ ఎట్లా అవుతుంది? అది ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే" అని స్పష్టం చేశారు. బిసి జాబితా నుండి ముస్లింలను తొలగించేదాకా ఆ బిల్లును అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బిసిలకు అమలు చేస్తేనే సంపూర్ణ మద్దతిచ్చి బిల్లు ఆమోదానికి కేంద్రాన్ని ఒప్పిస్తామని చెప్పారు. 50 శాతం రిజర్వేషన్ల గేట్లను బద్దలు కొట్టడం ద్వారా హిందుత్వాన్ని దెబ్బకొడతామంటూ మొన్న రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పత్రికల్లో చూసి హిందువులంటే ఎంత ద్వేషమో ఆయన మాటల్లోనే అర్ధమవుతోందని అన్నారు.

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే పెద్దమ్మ గుడి కూల్చివేత**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముస్లిం ఓట్ల కోసమే పెద్దమ్మగుడి కూల్చివేత అని ఆరోపించారు. ప్రతి ఏటా బోనాల పండుగను నిర్వహించుకునే బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిని అధికారులు కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. హిందువులంటే అంత చులకనా? తక్షణమే అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో జూ బ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగబోతోంది కాబట్టి ఆ నియోజకవర్గంలో 30 శాతం ఓట్లున్న ఒక వర్గం వారిని సంతృప్తిపరిచేందుకు పెద్దమ్మ గుడిని కూల్చినట్లు అర్థమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి..లేనిపక్షంలో హిందువుల దమ్మేందో చూపిస్తామని హెచ్చరించారు.రాబోయే స్థానిక సంస్థల్లో కూడా బిజెపి అత్యధిక స్థానాలు గెలవబోతోందని జోస్యం చెప్పారు. ఎందుకంటే.. గ్రామాల్లో నిధులు ఎవరిస్తున్నారు? కేంద్రమే ఇస్తోంది కదా? మరి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఎందుకు ఓట్లు వేయాలి? ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు.

# కన్నకొడుకు వీధిపాలు.. ప్రియుడితో మురిపాలు

**నల్లగొండ :** నల్లగొండలో హృదయవిదారక ఘటన చో టుచేసుకుంది. ప్రియుడి మోజులో పడిన ఓ మహిళ తనకు కొడుకును బ స్టాం డ్‌లో వదిలేసి ప్రియుడితో జంప్ అ య్యింది. ఏడుస్తున్న చిన్నారిని ప్రయాణికులు గమనించి పోలీసులకు సమాచా రం అందించారు. నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకా రం.. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్‌టిసి బస్టాండ్‌లో ఓ మహిళ తన 15 నెలల బాబును వదిలేసి.. వేరే యువకుడితో బైక్ మీద వెళ్లింది.

పట్టణంలోని పాతబస్తీకి చెందిన ఒక యువకుడితో.. హైదరాబాద్‌కు చెందిన ఒక మహిళ ఇన్‌స్టాగ్రామ్ లో పరిచయం అయ్యింది. ఆమెకు పెళ్లి అయ్యి. 15 నెలల బాబు ధనుష్ ఉన్నాడు. ఈ క్రమంలోనే.. భర్తను, 15 నెలల పిల్లాడిని వదిలేసి మహిళ వెళ్లేందుకు ప్లాన్ వేసింది. డైరెక్ట్‌గా నల్లగొండ ఆర్‌టిసి బస్టాండ్‌కు బాబుతో పాటు వచ్చి.. బాబును బస్టాండ్‌లోనే వదిలేసి వెళ్ళింది.

ఆ తర్వాత.. బాలుడు తల్లి కోసం ఏడవడం చూసిన ప్రయాణికులు, డిపో సిబ్బంది.. నల్లగొండ టూ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. టూటౌన్ ఎస్ఐ సైదులు వెంటనే స్పందించి.. స్టేషన్‌లోని సిబ్బందిని బస్టాండ్‌కు పంపారు.

పోలీసులు.. బస్టాండ్‌లోని అన్ని సిసి కెమెరాల ఫుటేజీలను పరిశీలించగా.. బైక్ మీద వెళుతున్న ఓ మహిళ వీడియోను చూసి.. ఆ బాలుడు 'మమ్మీ' అంటూ గుర్తించాడు. ఆ బైక్ నెంబర్ ప్లేట్ ఆధారంగా.. విచారణ చేపట్టిన పోలీసులకు.. బైకు యజమాని నుంచి అతని స్నేహితుడు బైక్ తీసుకెళ్లినట్లు తేలింది. అటువైపుగా విచారణ చేపట్టగా.. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన యువకుడి కోసం భర్తను, పిల్లాడిని వదిలేసి వెళ్లేందుకు సిద్ధమైందని తెలిసింది. అనంతరం.. మహిళను, ఆమె ఇన్‌స్టాగ్రామ్ ప్రేమికుడిని.. ఆమె భర్తను పోలీస్ స్టేషన్‌కి పిలిపించి.. కౌన్సెలింగ్ ఇచ్చి.. తండ్రికి పిల్లాడిని అప్పగించారు.

నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు గౌడ్, పోలీసు సిబ్బంది పనితీరుపై నల్గొండ ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ప్రియుని కోసం ముక్కు పచ్చలారని చిన్నారిని నిర్ధాక్షిణ్యంగా బస్టాండ్‌లో వదిలి వెళ్లడం ఏమిటని సదరు మహిళపై పలువురు దుమ్మెత్తి పోస్తున్నారు.

# కేంద్రాన్ని బద్నాం చేసే కుట్ర

కేంద్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకే రాష్ట్రంలో ఎరువుల కొర త సృష్టిస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. జోగులాంబ గద్వాల పట్టణంలోని ఎస్‌వి ఈవెంట్ మాల్‌లో మ హబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణతో కలిసి ఆదివా రం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ఇతరులపై నిందలు మోపుతోందని మండిపడ్డారు. యుపిఎ పాలనలో రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి క్యూలైన్లలో నిల్చోవాల్సి వచ్చేదని, అప్పట్లో యూరి యా కొరతతో రైతు లు ఎన్నో ఇబ్బందు లు ఎదుర్కొన్నారన్నా రు. క్యూలైన్లలో పోలీసులు లాఠీచార్జీలు చేసేవారని, కానీ మోడీ ప్రభు త్వం వచ్చాక, ఇంపోర్టెడ్ యూరియాను అందుబాటులోకి తెచ్చిందని అన్నారు.

తెలంగాణకు అవసరమైన 9.5 లక్షల మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ గా 12.02 లక్షల మె ట్రిక్ టన్నుల యూరియాను కేం ద్రం సరఫరా చేసిందని అన్నారు. ఇది అవసరానికి మించి 2.5 లక్షల మెట్రిక్ టన్నుల అదనపు సరఫరా చేశారన్నారు. అయినప్పటికీ రాష్ట్రం లో యూరియా కొరత ఉందంటూ కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి జెపి నడ్డాను కలిసినప్పుడు తెలంగాణకు అవసరమైన యూరియాను కేంద్రం



పూర్తిగా పంపిణీ చేస్తుందని తెలిపిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే కేంద్రం తెలంగాణకు అవసరమైన మేరకు యూరియా పంపుతున్నప్పటికీ మార్కెట్‌లో యూరియా కొరత ఎందుకు ఏర్పడిందని, దీనిపై దర్యాప్తు చేయాలని కూడా రేవంత్ రెడ్డిని కోరామని తెలిపారు.ఏదేశంలో ఎక్కడా లేనివిధంగా ఎరువుల కొరత తెలంగాణలోనే ఎందుకు వస్తోందనే అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎరువుల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని, రైతుల జీవితాలతో చెలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను రైతులు నిలదీయాలని, ఎరువులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించాలని అన్నారు. గద్వాల కాటన్ సీడ్ ఉత్పత్తిలో కీలకంగా నిలుస్తోంది కానీ ఇక్కడ రైతులకు సాగునీటి సదుపాయం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన మద్దతు అందడం లేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి స్నిగ్ధా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, నాగర్‌కర్నూల్ ఎంపిగా పోటీ చేసిన పార్టీ అభ్యర్థి భరత్ ప్రసాద్, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అప్సర్ పాషా, పార్టీ మాజీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట్రాములు, అక్కల రమాదేవి, జయలక్ష్మి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎంఎష్ రెడ్డి, గత అసెంబ్లీలో పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థులు బలిగేరా శివారెడ్డి, రాజగోపాల్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాల సృష్టి






సంతానలేమి జంటలే టార్గెట్‌గా నడుస్తున్న ఓ టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్ నిర్వాకం బట్టబయలైంది. రాజస్థాన్‌కు చెందిన దంపతులు నగరంలో నివాసముంటున్నారు. సంతానం లేకపోవడంతో సంతానం కోసం సికింద్రాబాద్‌లోని సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్‌ను ఆశ్రయించారు. ఈ క్రమంలో సెంటర్ నిర్వాహకులు దంపతులకు వైద్య పరీక్షలు నిర్వహించి సంతానం కలుగదని సరోగసీ ద్వారా సంతానం కలిగిస్తామని నమ్మబలికి మొదటి విడతగా 15 లక్షల రూపాయలు తీసుకున్నారు. తొమ్మిది నెలల తరువాత తన భర్త వీర్యంతో సరోగసీ ద్వారా బిడ్డ పుట్టాడని మరో 30 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పుట్టిన బిడ్డ అనారోగ్యంగా ఉండటంతో అనుమానం వచ్చిన రాజస్థాన్‌కు చెందిన దంపతులు డిఎన్ఏ టెస్ట్ చేయించగా అసలు విషయం బయటపడింది. పుట్టిన బిడ్డ డిఎన్ఏ సరిపోకపోవడంతో అనుమానం వచ్చిన వారు సికింద్రాబాద్‌లోని గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కేసు నమోదు చేసిన పోలీసులు నార్త్‌జోన్ డిసిపి రష్మీ పెరుమాల్ నేతృత్వంలో హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి, రెవెన్యూ సిబ్బందితో శనివారం సాయంత్రం నుండి ఆదివారం తెల్లవారు జాము వరకు ఆసుపత్రిలో క్షుణంగా తనిఖీలు నిర్వహించి అక్కడ ఉన్న సిబ్బంది, టెక్నీషియన్‌లను విచారించి కీలక పత్రాలను, శాంపుల్లను స్వాధీనం చేసుకున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. వైద్య విధాన పరిషత్ నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా ఈ వ్యవహారం నడిపిస్తున్నారని తెలుసుకున్న వైద్యాధికారులు ఫెర్టిలిటీ సెంటర్ లైసెన్స్‌ను రద్దు చేసి టెక్నీషియన్‌లతో పాటు నిర్వాహకురాలు నమ్రతను అరెస్టు చేశారు. విజయవాడలో ఉన్న సెంటర్ నిర్వాహకురాలు నమ్రతను విజయవాడలో అరెస్టు చేసి సికింద్రాబాద్‌లోని గోపాలపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో ఆదివారం నార్త్‌జోన్ కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటీ కలిసి సంయుక్తంగా డిసిపి రష్మీ పెరుమాల్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి సంచలన విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకట్, డిసిపి రష్మీ పెరుమాల్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులే లక్ష్యంగా నియమ నిబంధనలకు విరుద్ధంగా సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్ నిర్వహిస్తున్నట్టు తమ దర్యాప్తులో తేలిందని, ఈ సెంటర్‌పై గతంలో కూకట్‌పల్లి, గోపాలపురం పోలీస్ స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయని, అక్రమంగా నడుస్తున్న ఈ సెంటర్‌ను గతంలో లైసెన్స్ రద్దు చేసినప్పటికీ మరో వైద్యురాలి పేరుతో అక్రమ టెస్ట్ ట్యూబ్ బేబి సెంటర్‌ను నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇన్‌ఫెర్టిలిటీ సమస్య తీవ్రంగా ఉందని ఈ క్రమంలోనే పుట్టగొడుగుల్లా ఫెర్టిలిటీ సెంటర్‌లు వెలుస్తున్నాయని తెలిపారు. వైద్య విధాన పరిషత్ నియమనిబంధనలకు లోబడి సరోగసీ చేయాలని అలా కాకుండా అక్రమంగా చేయడం నేరమన్నారు. దంపతుల బలహీనతలను ఆసరాగా తీసుకొని ఇతరుల వీర్యంతో సంతానోత్పత్తి చేయడం చట్టవిరుద్ధమన్నారు. సంతానం కల్పిస్తామని పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తు మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనుమానాలు ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారు తెలిపారు. సరోగసీపై ప్రభుత్వం స్పష్టమైన నియమ నిబంధనలు విధించిందని ఆన్‌లైన్‌లో సెర్చ్ చేసిన సరోగసీకి సంబంధించిన అన్ని విషయాలు తెలుస్తాయని ప్రభుత్వ గైడ్‌లైన్స్ ప్రకారం నడుచుకోవాలని సంతానలేమి దంపతులకు సూచించారు.

# నేటి నుంచి వాడీ వేడీ

కాలేదు. ఇటీవలి కాలంలో ఆయన మోడీని మెచ్చుకుంటూ చేస్తున్న ప్రకటనలు కాంగ్రెస్ అగ్రనేతలకు కంటకంగా మారాయి. థరూర్ నాయకత్వపు ప్రతినిధి బృందం అమెరికా ఇతర దేశాలలో పర్యటించింది. ఆపరేషన్ సిందూర్ గురించి తెలియచేసింది. పాక్ ఉగ్రవాద ప్రేరక ధోరణిని ఆయా దేశాలకు వివరించేందుకు దౌత్యం నిర్వహించింది. పహల్గాం దాడి భద్రతా వైఫల్యం అంతకు మించి ఇంటలిజెన్స్ వర్గాల సమాచార లోపం అనే విషయంపై ఇప్పటికే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నాయి. తరువాతి సైనిక చర్య కూడా సరిగ్గా జరగలేదని, ఈ విషయాన్ని సైనిక ఉన్నతాధికారులు ఇతర నిపుణులు కూడా ధృవీకరించారనే విషయం కూడా చర్చల దశలో ప్రస్తావనకు రానుంది. భారత్ పాక్ మధ్య ఘర్షణల నివారణ ఘనత అంతా తనదే అని ,ఈ దశలో తాను భారత్ పాకిస్థాన్‌లపై ఆంక్షల బెదిరింపులకు దిగానని పదేపదే ట్రంప్ ప్రకటించడంపై కూడా ప్రతిపక్షాలు దాడికి దిగనున్నాయి. ప్రధాని మోడీ సాధికారిక ప్రకటనకు డిమాండ్ చేయనున్నాయి. బీహార్ సర్ అంశంపై కూడా ప్రధాని , హెూం మంత్రి ప్రకటన అంతకు ముందు చర్చ జరగాల్సి ఉందని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. అయితే పలు అంశాలు ఉంటాయని, ప్రతిదానిపై చర్చ వెంట వెంటనే అసాధ్యం అని , అయితే బీహార్ ఓటర్ల జాబితాపై చర్చ నిబంధనల మేరకు జరుగుతుందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి రిజిజూ స్పష్టం చేశారు.

# రైతాంగంతో రాజకీయాలా?

తాను విన్నవించినప్పటికీ కేంద్రం వైఖరి మారడం లేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవానికి రాష్ట్రానికి కేంద్రం ఈ ఖరీఫ్ సీజన్ మొత్తానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని, ఇది కూడా తెలియకుండా 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించడం ఇకపై మానుకోవాలకని మంత్రి తుమ్మల సూచించారు. ఇప్పటికే పలు సందర్భాల్లో గణాంకాలతో సహా కేంద్ర రసాయన మంత్రికి, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సహాయ మంత్రి బండి సంజయ్‌లకు లేఖలు రాయడం జరిగిందని తెలిపారు.

# ఎవరితోనూ కలువం

అవస్థలకుగురై 100 మంది వరకు చనిపోయారని అన్నారు. బిఆర్ఎస్ నాయకులంతా బాధ్యతగా తీసుకొని జిల్లాలోని గురుకులాలను సందర్శించి విద్యార్థులను కాపాడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు అవస్థలకు గురైతుంటే ప్రభుత్వం దున్నపోతు నిద్రపోయినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అందాల పోటీలకు వచ్చిన వారికి ప్లేటుకు లక్షరూపాలయల చొప్పున బోజనాలు పెట్టారని, కానీ విద్యార్థులను పట్టించుకోవడంలేదని అన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టని అన్నారు. 80 అడుగుల నీటిమట్టం నుండి 618 అడుగుల ఎత్తుకు నీటిని తీసుకెళ్లే ఒక బృహత్తర ప్రాజెక్టు అని, దానిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీళ్లను చంద్రబాబు పాలు, నిధులను రాహుల్‌గాంధీపాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి బండ ప్రకాష్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంఎల్‌ఎలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, గండ్ర జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై నేడు నివేదిక

**హైదరాబాద్ :** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (కెఎల్‌ఐపి)పై విచారణ చేపట్టిన జస్టిస్ పినా కి చంద్ర ఘోష్ కమిషన్ సోమవా రం ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు సమాచారం. అదేరో జు సాయంత్రం రాష్ట్ర మం త్రివర్గ సమావేశం జరుగనున్న నేపథ్యంలో ఉదయమే జస్టిస్ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారని ఈ వర్గాల సమాచారం. మంత్రివర్గం సమావేశంలో కమిషన్ నివేదికపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఈ నివేదిక ప్రభుత్వానికి మంత్రివర్గ సమావేశానికి ముందే అందజేయడం కోసమే జస్టిస్ ఘోష్ ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకోవడానికి కారణంగా పేర్కొంటున్నారు. కాళేశ్వరం ప్రా జెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లా క్‌లోని పిల్లర్లు కుంగిన ఘటనతో పాటు అన్నా రం, సుందిల్ల బ్యారేజీలకు జరిగిన ఇతర నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వం 2014 మార్చి 14న జస్టిస్ పిసి ఘోష్ అధ్యక్షతన కాళేశ్వరం ప్రాజెక్టుపై వి చారణ కమిషన్‌ను నియమించిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా మాజీ ము ఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రా వు, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, తన్నీరు హరీష్ రావులతో పాటు నీటి పారుదల శాఖలో పనిచేసిన ముఖ్యకార్యదర్శులు ఎస్.కె.జోషి, వికాస్ రాజ్, సోమేష్ కుమార్ రజత్ కుమార్‌లతో పాటు ఆనాడు ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేసిన కె.రామకృష్ణారావులను జస్టిస్ పి.సి.ఘోష్ విచారించారు. నీటిపారుదల శాఖ ఇంజినీర్లు, నిర్మాణ కంపెనీల ప్రతినిధులతో పాటు మొత్తం 115 మందిని కమిషన్ విచారణకు పిలిచి వారి నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా విచారించింది. అంతే కాకుండా కమిషన్ కంట్రోలర్ అండ్ ఆడిటర్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటి(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికలను కూడా పరిగణలోకి తీసుకుంది. ఇలా ఉండగా, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ త్వరలోనే తమకు కాళేశ్వరం కమిషన్ నివేదిక అందబోతుందని, దానిపై మంత్రి వర్గంలో చర్చించాక ఏ విధంగా ముందుకు వెళ్లాల్లో నిర్ణయిస్తామని చెప్పిన విషయం తెలిసిందే.

# 22 జిల్లాల్లో అధిక వర్షపాతం

**హైదరాబాద్ :** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసాయి. వారం రోజుల పాటు కురిసిన వర్షానికి గత నెల ఉన్న లోటు వర్షపాతం ఈ నెలలో భర్తీ అయినట్లు వాతావరణ శాఖ గణాంకాలు చెపుతున్నాయి. అయితే ఈ సీజన్‌లో సగటు వర్షపాతం మాత్రం 10 శాతం లోటు ఉందని భారత వాతావరణ కేంద్రం నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ ఏడాది వర్షాకాలంలో కురవాల్సిన సగటు వర్షపాతం జూలై 23వ తేదీ వరకు భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం.. సాధారణ సగటువర్షపాతం 286.5 మిల్లీమీటర్లకు గాను 257.8 మిల్లీమీటర్ల వర్షపాతం కురవగా, 10 శాతం లోటు వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని 33 జిల్లాలకు గాను 17 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 3 జిల్లాల్లో స్వల్పంగాఅధిక వర్షపాతం, 13 జిల్లాల్లో లోటు వర్షపాతం కురిసింది. ఈ నెల 17వ తేదీ నుంచి 23వ తేదీ వరకు సాధారణ వర్షపాతం 50.2 మిల్లీ మీటర్లకు గాను, 88.6 మిల్లీమీటర్ల వర్షపాతంతో 77 శాతం అధికంగా వర్షాలు కురిసాయి. ఈ వారం రోజుల పాటు 22 జిల్లాలో అధిక వర్షపాతం నమోదైంది. అయితే నైరుతి రుతుపవనాల ముందస్తు రాకతో అన్నదాతల్లో వెల్లివిరిసన ఆనందం జూన్ నెల లోటు వర్షపాతంతో ఆవిరైంది. ఈ క్రమంలో బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి అల్పపీడన ప్రభావంతో ఈ నెల రెండవ, మూడవ వారంలో కురిసిన వర్షాలకు గత నెలలో నమోదైన లోటు వర్షపాతం ఈ నెలలో భర్తీ అయింది. ఈ క్రమంలో జూన్ 1వ తేదీ నుంచి ఆదివారం(ఈ నెల 27) వరకు వర్షపాత గణాకాంలను హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. సాధారణ వర్షపాతం 336.8 మిల్లీ మీటర్లు నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటి వరకు 334.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# నెలసరి సమస్యలకు చెక్!



కొందరిలో 'నెలసరి'తోపాటు అనేక ఆరోగ్య సమస్యలూ పలకరిస్తాయి. హార్మోన్లలో మార్పులు, రక్తస్రావం, కడుపు నొప్పి, నీరసం లాంటివి ఇబ్బంది పెడుతాయి. అలాంటి సమయంలో సరైన పోషకాహారం తీసుకోవాలి. అధిక శక్తినిచ్చే, రోగనిరోధకతను పెంచే పదార్థాలను ఎంచుకోవాలి. వివిధ రకాల పండ్లు.. ఈ విషయంలో ఎంతో సాయపడతాయి. పీరియడ్స్ సమయంలో రక్తస్రావమై హిమోగ్లోబిన్ స్థాయిలు తగ్గుతాయి. దాంతో అలసట, బలహీనత ఏర్పడుతుంది. వీటిని ఎదుర్కోవాలంటే.. డైట్‌లో సిట్రస్ పండ్లను చేర్చుకోవాల్సిందే! విటమిన్ సి అధికంగా లభించే ఆరెంజ్, ద్రాక్ష, బత్తాయిలు.. శరీరం ఐరన్‌ను శోషించుకోవడంలో సహకరిస్తాయి. యాపిల్స్‌లోని ఫైబర్.. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిమ్మిరి, ఉబ్బరం తగ్గించడంలో సాయపడుతుంది. ఇందులో లభించే సహజసిద్ధమైన చక్కెరలు.. తక్షణ శక్తిని అందిస్తాయి. అలసట, నీరసం వంటి లక్షణాలను నివారిస్తాయి. కివీపండ్లలో విటమిన్ కె, ఇతోపాటు ఫోలేట్ లాంటి పోషకాలెన్నో లభిస్తాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరచడంతోపాటు శరీరానికి కావాల్సిన శక్తిని అందిస్తాయి. దీన్ని తినడం వల్ల నెలసరి సమయంలో ఎదురయ్యే అనేక సమస్యల నుంచి బయటపడొచ్చు. బెర్రీలు.. అద్భుతమైన యాంటి ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి.. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. అధికస్థాయిలో ఫైబర్ ఉండటం వల్ల మలబద్ధకాన్నీ నివారిస్తాయి. కాబట్టి, స్ట్రాబెర్రీలు, బ్లూ బెర్రీలను ఈ సమయంలో ఎక్కువగా తీసుకోవాలి.అరటి పండులో పొటాషి యం, విటమిన్ బి6 అధికంగా లభిస్తాయి. నెలసరి సమయంలో కనిపించే మూడ్ స్వింగ్స్‌ను ఇవి కంట్రోల్‌లో ఉంచుతాయి. నిస్సత్తువనూ తగ్గిస్తాయి. పైనాపిల్‌లో ఉండే 'బ్రోమ్లైన్' అనే ఎంజైమ్.. ఇన్‌ఫ్లమేషన్‌తోపాటు కండరాల ఒత్తిడిని తగ్గిస్తుంది. నెలసరి నొప్పుల నుంచి ఉపశమనంకలిగిస్తుంది.

సత్యమేవ జయతే
సోమవారం 28 జూలై 2025

# పాములు తోకలు లేపుక తిరుగుతున్నాయి జాగ్రత్త...!



**- డపోల్ల రమేష్**

పాముల్లో పాములు పచ్చవైన పాములు
పచ్చ పచ్చ నాగు పాములు
ఏ రంగు పాములు ఆ రంగు పాములను
ఎప్పటికైనా చేరుకోవడమే వాటి ధర్మం కదా!
రుచుల మాట వాటి వాటి సొంతం
చెప్పుకోవుబయటపడవు
పచ్చ పచ్చని గడ్డిలో దూరిపోయి
నీరెండలో భలే నీల్గుతుంటాయి
నివురుగప్పిన విషం పంట్లో పట్టుకుని
పాములు చక్కగా ముచ్చట్లాడుకుంటున్నాయి

ఏడ పచ్చ గడ్డి ఇగురిస్తే ఆడ
పాగా వేసి ఇచ్ఛగా పగను మేస్తాయి
పచ్చికలో మచ్చిక పలుకులు
పలుక్కుంటూ హాయిగా బతికేస్తాయి
భలే చలాకి వియ్యంకులు ఈ పాములు
పసిగట్టలేని పచార్లు చేస్తుంటాయి
కనపడకుండా పరిహాసాలాడుకుంటాయి

గడ్డి దాటి రాస్తల్లోకొచ్చినంక
పాములు కలెవడుతుంటాయి
భలే చూడాలనిపించేలా సుడులు తిరుగుతాయి
ఒకదాని మీద ఒకటి మించి బుసలు కొట్టి
పన్నుకుపన్ను తగలకుండా చుంబించుకుంటాయి
భయం గొలుపుతాయి
చూడాలనిపిస్తుంది
అటువైపు మరే జీవి సంచారం లేకుండా
చేసుకుంటాయి
వాటి పోట్లాట అంతా ఎందుకోసం ?
తెలిసిన వారు చెప్పలేరు
ఇంకొకరితో చెప్పుకోరు

పాములు పెట్టని పుట్టల కోటలు
అన్నీ పాములవేనని అంటాయి
అబ్బిచ్చుకుంటాయి
నిస్సిగ్గుగా తలదాచుకుంటాయి
రక్తమాంసాలు ధారపోసి నిర్మించిన జీవితాలు
దరిదాపుల్లోకి రానంతలా విషం కక్కుతుంటాయి
అన్ని పుట్టలు
అన్ని దారులు
పాములవే అనుకోవాలి
చివరకు ఓ పుట్టలో గాని
ఓ దారిలో గాని ఉండవు
పచ్చ గడ్డిని చేరుకోవడమే విధి

పాములు వక్ర బుద్ధివి గనుక
వక్ర మార్గాన్నే ఎంచుకుంటాయి
సప్పుడు చెయ్యటం వల్ల సక్కిగాదు
అనే తలంపు అయ్యుండొచ్చు
కనుక సందులు గొందులు పడతాయి
పాములిప్పుడు తోక లేపి
వంకర టింకరగా నడుస్తున్నాయి
మూతి ఏవైపున ఉన్నదో పసిగట్ట కూడదని...
పాములు తోకలు లేపుక తిరుగుతున్నాయి జాగ్రత్త...!
అవును...పాములిప్పుడు తోక లేపి కుడుతున్నాయి
పాములు ముసలి పురుగుల్ని సైతం వదలవు జాగ్రత్త !

ప్రముఖ కవి, రచయిత – ప్రజావాగ్గేయకారులు – డపోల్ల రమేష్




సత్యమేవ జయతే న్యూస్ మునిపల్లి మండల పరిధిలోని మన్ సాన్ పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యం మరియు శాస్త్రం సాంకేతిక శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనరసింహ గారు గ్రామానికీ సైడ్ డ్రైనేజీ కాలువను మంజూరు చేశారు. ఈ కార్యక్రమానికి భూమిపూజ చేయడం జరిగింది. మునిపల్లి మాజీ ఎంపీ పీ రాంరెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు, గ్రామ మాజి సర్పంచ్ అశోక్ గౌడ్ గారు, గ్రామస్తులు వీరన్న పాటిల్ ,గొల్ల భూషయ్య ,సంగన్న పాటిల్ ,సుభాష్ రెడ్డి, మొగులయ్య గౌడ్, బోయిని శివయ్య ,మస్కురి సాయిలు, పి జగదీశ్వర్, గొల్ల కొమ్రయ్య, పిరంగుల బాలయ్య, యాదాగౌడ్, అవుసలి శేఖర్, గొల్ల నర్సిములు, గొల్ల నాగరాజు ,వడ్ల రాజు, నర్సిములు గౌడ్, మస్కురి మల్లన్న,గొల్ల మల్లేశం, పిరంగుల మోహన్ ,కొయ్య రవి, పిరంగుల యేసయ్య, కొయ్య అశోక్, పిరంగుల సామేల్, కొయ్య ప్రభుదాస్, పిరంగుల రత్నయ్య,బోయిని లాలుప్రసాద్,మహేష్ గౌడ్ , పిరంగుల రత్నయ్య, కళ్లపల్లి సుధాకర్ ,అనిల్ గౌడ్ ,ఈ కార్యక్రమములో పాల్గొనడం జరిగింది. గ్రామస్థులు అందరికి
ధన్యవాదాలు
తెలుపుతుజి
పీ ఆనంద్
(యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు )

# చిరుత దాడిలో గాయపడిన వారిని పరామర్శించిన కలెక్టర్



సత్యమేవ జయతే – మహబూబ్‌నగర్ మహబూబ్‌నగర్ : మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్‌కొండ మండలం కొత్లాబాద్ గ్రామ శివారులో శనివారం రాత్రి చిరుత పులి దాడిలో గాయపడి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ముగ్గురిని ఆదివారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరామర్శించారు. సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు.

గొర్రెల కాపరి గొల్ల మైబన్న గ్రామానికి సమీపంలో శనివారం రాత్రి తన గొర్రెల మందను నిలిపి నిద్రించాడు. అర్ధ రాత్రి మందలో అలజడి కని పించడంతో గొర్రెల కాపరి పక్కనే ఉన్న రైతులు సత్యనారాయణ రెడ్డి, చెన్నారెడ్డి లను పిలిచాడు. అందరూ కలిసి బ్యాటరీ సహాయంతో మందలో పరిశీలించగా చిరుత పులి అప్పటికే నాలుగు గొర్రెలను చంపి వాటి రక్తాన్ని తాగి నిద్రిస్తుంది. ఈ ముగ్గురి మాటలకు చిరుత లేచి వారిపై దాడికి పాల్పడింది. ముగ్గురి కేకలతో గొర్ల అలజడికి చిరుత వెనక్కి తగ్గి గుట్టలోకి వెళ్లిపోయింది. గాయపడ్డ వారిని కుటుంబ సభ్యులు హాస్పిటల్‌కు తరలించారు. ఇప్పటికే చిరుత సంచరించే ప్రదేశంలో అటవీ అధికారులు బోనును ఏర్పాటు చేసి కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు.

# అపజయాలు..విజయానికి సోపానాలు




సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : విద్యార్థులు చిన్ననాటి నుండే ఉన్నత లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని నటుడు నిర్మాత ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ బెల్లి జనార్ధన్ సూచించారు. నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రస్మా సహకారంతో స్థానిక శకుంతల ఫంక్షన్ హాల్‌లో జరిగిన యువ వికాస్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అపజయాలు విజయానికి సోపానాలని వివరించారు. యువత, విద్యార్థులు డ్రగ్స్, మద్యం, ధూమపానం లాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మెలగాలన్నారు. దానివల్ల కలిగే నష్టాలు ఎల్ఈడీ స్క్రీన్ పై విద్యార్థులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయకుండా చిన్ననాటి నుండే కష్టపడి భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుకోవాలని చెప్పారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షుడు ఎర్ర శంభు లింగారెడ్డి ప్రోగ్రాం చైర్మన్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్డాక్టర్ వై మోహన్ రెడ్డి, రీజియన్ చైర్మన్ సంతోష్ కుమార్, జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందాల పాపిరెడ్డి, ట్రస్ట్ చైర్మన్ ఎన్ రామ్మోహన్‌రావు, మండల విద్యాధికారి నాగయ్య, ట్రస్ట్ కార్యదర్శి ఎల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి, క్లబ్ కార్యదర్శి సూర్యచంద్రరావు, క్లబ్ ప్రతినిధులు గుర్రం అంతయ్య, దైద రవీందర్, వరకాంతం నారాయణరెడ్డి, సామంతపురి మురళి, ఉప్పల సంతోష్, ట్రస్మా మండల కార్యదర్శి కన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రమేశ్ లాంటి బ్రోకర్ల మాటలు పట్టించుకోవద్దు.. బీజేపీతో పొత్తు ఉండదు.. జగదీశ్ రెడ్డి ఫైర్



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని సీఎం రమేశ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ప్రాణం పోయినా సరే బీజేపీతో పొత్తు ఉండదని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల సమయంలోనే బీజేపీతో పొత్తు అని వార్తలు వచ్చాయని.. అప్పుడే ప్రాణం పోయినా సరే బీజేపీతో పొత్తు ఉండదని కేసీఆర్ చెప్పారని తెలిపారు. ఈరోజుకు కూడా అదే మాట మీద ఉన్నామని పేర్కొన్నారు. సీఎం రమేశ్ లాంటి బ్రోకర్లు చెప్పే మాటలు పట్టించుకోవద్దని సూచించారు.

బీజేపీ తెలంగాణకు పనికివచ్చే పార్టీ కాదని.. బీఆర్ఎస్ భావజాలం వేరు.. బీజేపీ భావజాలం వేరు అని కేసీఆర్ చెప్పారని జగదీశ్ రెడ్డి తెలిపారు. చిన్న, పెద్ద బ్రోకర్లు మాట్లాడితే అది పట్టించుకోవద్దని.. చంద్రబాబు నాయుడు అలాంటి వారికే పదవులు ఇచ్చారని అన్నారు. సీఎం రమేశ్ ఇంటికి నేను కూడా మిత్రునిగా వెళ్ళాను. ఆయన ఇంటికి కేటీఆర్ లేదా నేను వెళ్తే తప్పు ఏంటి అని ప్రశ్నించారు. సీఎం రమేశ్ ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి ఇంట్లోనే ఉంటున్నాడని జగదీశ్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ తుగ్లక్ రోడ్డులోని 23వ బంగ్లాలో ఉన్న రేవంత్ రెడ్డి ఇంట్లోనే సీఎం రమేశ్ ఇంట్లోనే ఉంటున్నాడు.. ఆ సీసీ టీవీ ఫుటేజి తీద్దామా అని నిలదీశారు. సీసీ టీవీ ఫుటేజ్‌లు తీయాలంటే సీఎం రమేశ్ తన జీవితకాలంలో ఎక్కువగా చంద్రబాబు నాయుడు, సీఎం రేవంత్ రెడ్డి ఇంట్లో ఉంటారన్నారు.

తమను భయపెడితేనే బీజేపీలోకి వెళ్లామని సీఎం రమేశ్ తనతో చెప్పారని జగదీశ్ రెడ్డి తెలిపారు. తాను బీజేపీలోకి వెళ్లినా కూడా ఎప్పటికీ చంద్రబాబు మనుషులమే అని ఆయన చెప్పారని అన్నారు. కవిత జైలుకు వెళ్తే బెయిల్ ఇచ్చేది కోర్టు.. ఆమె విషయంలో పార్టీని బీజేపీలో విలీనం చేస్తామని కేటీఆర్ ఎట్లా అంటారని ప్రశ్నించారు. కేటీఆర్ భాష విషయంలో ఒక్క అక్షరం తప్పు లేదని.. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో బీజేపీ ఎంపీ మధ్యవర్తిత్వం వహించారని కేటీఆర్ ముందే చెప్పారన్నారు. పథకం ప్రకారం బీజేపీ, చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి కలిసి డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు.

తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కేసీఆర్ అని జగదీశ్ రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో దేశ ప్రభుత్వాన్ని నడపటంలో కేసీఆర్ కీలకం అవుతారని తెలిపారు. తాత్కాలికంగా మీరు నాలుగు రోజులు సంతోషపడవచ్చని అన్నారు. బీజేపీ వచ్చి బీఆర్ఎస్ పార్టీలో విలీనం అవుతామన్నా కేసీఆర్ ఒప్పుకోరని స్పష్టం చేశారు. కులం ప్రస్తావన తెలంగాణ రాజకీయాల్లో ఉందా. ఏపీలో కులం గురించే మాట్లాడతారని తెలిపారు. కులగజ్జి శిష్యుడు రేవంత్ రెడ్డికి అంటుకుందని అన్నారు. రుత్విక్ కంపెనీ నాది కాదు అన్న సీఎం రమేశ్.. ఆ మాటలకు కట్టుబడి ఉంటారా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ఆఫీసు నుంచి వచ్చిన స్క్రిప్టునే సీఎం రమేశ్ చదివారని విమర్శించారు. బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తే ఇంకా బీఆర్ఎస్ ఎక్కడ కలుస్తుందని ప్రశ్నించారు. సీఎం రమేశ్ ఎప్పుడూ బీజేపీ ఆఫీస్‌కు వెళ్లలేదని.. మమ్మల్ని చేయి విరిసి బీజేపీలో చేర్చుకున్నారని అన్నారు. ఆయనకు బీజేపీలో అంత సీన్ లేదు. ఆయనను ఎక్కడ ఉంచాలో బీజేపీ వాళ్ళు అక్కడే ఉంచుతారని తెలిపారు.

# దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధికి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో షెడ్యూల్డ్ కులాలు, తెగలు, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల సంక్షేమానికి తననవంతుగా ఎక్కువ నిధులు అందించి సహకరిస్తానని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఆదివారం అయన చందంపేట మండలం పోలేపల్లిలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవరకొండ నియోజకవర్గంలో శాసనసభ్యులు కోరిన విధంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి తన వంతు సహకారాన్ని అందిస్తానని చెప్పారు.

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వడ ఇస్తున్నామన్నారు. అంతేకాక ధనవంతులతో సమానంగా సన్న బియ్యం ఇస్తున్నామని, 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని మంత్రి చెప్పారు. తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణతో పాటు, 42 శాతం బీసీ రిజర్వేషన్ కు సిఫారసు చేసిందన్నారు. తన మంత్రిత్వ శాఖల ద్వారా తప్పనిసరిగా దేవరకొండకు ఎక్కువ నిధులను ఇచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి పునరుద్ఘాటించారు.



## అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి.. జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన



సత్యమేవ జయతే – జగిత్యాల జగిత్యాల : అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన పేర్కొన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు డిక్కి, జిల్లా కో ఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం నివాళులర్పించారు.

దేశానికి అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని ఈ కార్యక్రమం ప్రతీ ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మద్దెల నారాయణ, ఆనంతుల కాంతారావు, తక్కళ్ళ దేవయ్య, నల్ల బొల్లం ప్రభాకర్, బొట్ల విజయ్ రతన్, దాసరి లచ్చయ్య, పల్లె రవి, రాగం రమేష్, తూము వెంకటేష్, కూనమళ్ళ రాజం, సంకె మహేష్, బాసమల్ల చంద్రశేఖర్, గాదం రాజేశం, దాసరి ప్రవీణ్, కూనమల్లా గంగాధర్, సంగ మల్లేశం, బుయ్య శాంతయ్య, మూగల జలందర్, బత్తుల రాజేందర్, నకుమల్ల నరేందర్, జవ్వాజి శంకర్, అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

## నిందితులపై చర్యలు తీసుకోవాలని రాస్తారోకో



సత్యమేవ జయతే –కరీంనగర్ కరీంనగర్ : రుద్రంగి మండలానికి చెందిన సిర్రం వెంకటి వారం రోజుల క్రితం రుద్రంగి గ్రామ శివారులోని నందివాగు వద్ద రోడ్డుపై అనుమానాస్పద స్థితిలో మృతి చెందిగా సిర్రం వెంకటి బంధువు అయిన ఆధరవేణి వినోద్ హత్య చేశాడంటూ వెంకటి కుటుంబ సభ్యులు ఆదివారం రుద్రంగిలోని ఇందిరాచౌక్లో కోరుట్ల–వేములవాడ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. వెంకటి అనుమానాస్పదంగా మృతి చెందగా, పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోవడం లేదని మృతుని భార్య కొమురవ్వ, కుమారుడు మహేంధర్, కూతురు మంజుల, కుటుంబ సభ్యులు ఆరోపించారు.గతంలో తమ రెండు కుటుంబాల మధ్య ఉన్న గొడవల నేపథ్యంలో పథకం ప్రకారంగా హత్య చేశారని ఆరోపించారు. సంఘటన స్థలానికి ఎస్సై శ్రీనివాస్ చేరుకొని బాధితులతో మాట్లాడి బాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో సిర్రం వెంకటి కుటుంబ సభ్యులు ధర్నా విరమించారు. సిర్రం వెంకటి మృతిని అనుమానాస్పదంగా మృతి కేసుగా నమోదు చేశామని, హత్యా లేక ప్రమాదమా అన్న కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి కంకర లారీ బోల్తా



సత్యమేవ జయతే – నిజామాబాద్

నిజామాబాద్ : విద్యుత్ స్తంభాన్ని ఢీకొని కంకర లారీ బోల్తా కొట్టిన ఘటన నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బీర్కూర్ నుండి కంకర లోడ్‌తో లారీ కోటగిరి వైపు వెళ్తున్న క్రమంలో మండల కేంద్రంలోని ములమలుపు వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో కరెంటు స్తంభాన్ని ఢీకొట్టి అదుపుతప్పి బోల్తా పడింది.

డ్రైవర్ నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడం వల్ల ఈ ఘటన జరిగిందన్నారు. దీంతో రెండూ కరెంటు స్తంభాలు విరిగి పోయి మండల కేంద్రంలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.



సంగారెడ్డి జిల్లా (సత్యమేవ జయతి న్యూస్) మునిపల్లి మండల్ ని కాంకోల్ టోల్ ప్లాజా వద్ద తనిఖీలో భాగంగా పోలీస్ లు తనిఖీలు నిర్వహించారు జహీరాబాద్ నుండి వస్తున్నటువటువంటి వాహనలను మునిపల్లి పోలీసు లు వాహనాలకు సరిఅనా పత్రాలను హెల్మెట్ లేనివారికి చలాన్ విధించారు హెల్మెట్ లేకుండా వాహనాలను నడిపే వాహన దారులకు జరిగే ప్రామాదలగురించి వివరించడం జరిగింది

# పలుగు పోచమ్మ ఆలయం... సమస్యల నిలయం









### టాయిలెట్స్ లేక భక్తుల ఇబ్బందులు
### పారిశుద్ధ్య లోపం.. తాగునీరు కలుషితం
### పట్టించుకోని ఎండోమెంట్ అధికారులు... ఆలయ కమిటీ

సత్యమేవ జయతే/హత్నూర:ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యం... ఆలయ కమిటీ పట్టించుకోకపోవడంతో...భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారం పలుగు పోచమ్మ ఆలయం.... నేడు సమస్యల నిలయంగా మారింది... సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం శేర్ ఖాన్ పల్లి గ్రామ శివారులో వెలసిన శ్రీ పలుగు పోచమ్మ ఆలయం ఎప్పుడు భక్తులతో కిటకిటలాడుతుంది..... హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు దగ్గరగా ఉండడంతో ప్రతిరోజు భక్తుల తాకిడి ఎక్కువ... భక్తుల కోరికల రూపంలో ఆలయ హుండీకి ఆదాయం ఉన్న భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఆలయ కమిటీ ఎండోమెంట్ అధికారులు నిర్లక్ష్యం చేయడంతో భక్తుల ఇబ్బందులు అన్నీ ఇన్ని కావు.

ఆలయ వద్ద కనీసం మహిళ భక్తుల కోసం టాయిలెట్స్ లేకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది... ఆదాయం మీద ఉన్న శ్రద్ధ భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఆలయ కమిటీ అధికారులకు లేకపోవడం బాధాకరం... అలాగే మంచినీటి ట్యాంకుల వద్ద పారిశుద్ధ్య లోపంతో తాగునీరు కలుషితమవుతుంది... చికెన్ వ్యర్థాలు ఆలయ పరిసరాల్లో వేయడంతో దుర్వాసన వెదజల్లడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు... ఇప్పటికైనా అధికారులు ఆలయ కమిటీ సభ్యులు స్పందించి శ్రీ పలుగు పోచమ్మ ఆలయం వద్ద భక్తుల నమ్మకాన్ని నిలబెడుతూ సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు... ఆలయం వద్ద అసౌకర్యాలపై ఈవో దేవానందం ఫోన్లో వివరణ కోసం ప్రయత్నించగా ఫోను కలవలేదు.

టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి : కొట్టగల సురేష్ ( భక్తుడు)

సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం పలుకు పోచమ్మ ఆలయం వద్ద మహిళా భక్తుల కోసం టాయిలెట్స్ ఏర్పాటు చేయాలి. అలాగే ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ఏవో వివరణ**

సమస్యల గూర్చి ఫోన్ చేయగా ఏవో దేవానందం అందుబాటులోకి రాలేదు

# గుంతల మయం.. గుండెల్లో భయం.. కోరుట్లలో అధ్వాన్నంగా రహదారుల దుస్థితి

### - పట్టించుకోని అధికారులు

సత్యమేవ జయతే – కోరుట్ల

కోరుట్ల : కోరుట్లలో అంతర్గత రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కంకర తేలి రాకపోకలకు ఇబ్బంది కరంగా మారాయి. మోస్తారు వర్షానికే అడుగుకో గుంత.. గజానికో గొయ్యిలా తయారయ్యాయి. గతుకులు, గుంతలు పడిన రోడ్లపై ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. రోడ్లపై వర్షపు నిలవడంతో ఎక్కడ గుంత ఉందో, ఎపక్కన గొయ్యి ఉందో తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

అంతర్గత రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా మారి, చినుకు పడితే చిత్తడిగా మారి కాలినడకన వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కంకర తేలిన రహదారుల్లో ప్రయాణమంటేనే వాహనదారులు జంకుతున్నారు. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే పట్టణంలోని జాతీయ రహదారి తీవ్రంగా దెబ్బతింది. అక్కడక్కడ ప్యాచ్ వర్క్ చేసిన కొద్దిపాటి వర్షంతో మళ్లీ పరిస్థితి మొదటికే వచ్చింది.స్థానిక నంది చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై ఏర్పడ్డ




గుంతలు వాహనదారులకు ఇబ్బందికరంగా మారాయి. పలుమార్లు గుంతలో వాహనాలు పడి ప్రమాదాలు చోటు చేసుకున్న ఘటనలు ఉన్నాయి. సంబంధిత అధికారులు రహదారులను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూస్తూ ఊరుకోం.. మళ్లీ గురుకుల బాట పడతాం.. సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు వార్నింగ్

సత్యమేవ జయతే – నాగర్‌కర్నూల్ నాగర్‌కర్నూల్ : రాష్ట్రంలోని గురుకులాల్లో జరుగుతున్న వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటలను హ్యూమన్ రైట్స్ కమిషన్ సుమోటోగా తీసుకుని విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనలపై సుమోటోగా కేసు స్వీకరించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రెండు చేతులు జోడించి అభ్యర్థించారు. నాగర్ కర్నూలు జిల్లా ఉయ్యాలవాడ మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో నిన్న రాత్రి కలుషితాహారంతో అస్వస్థతకు గురైన విద్యార్థినిలను హరీశ్‌రావు పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ..గురుకుల విద్యార్థుల గురించి పట్టించుకోవా? బావి భారత పౌరులైన ఈ విద్యార్థుల భవిష్యత్తుపైన మీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని సీఎం రేవంత్ రెడ్డిపై ధ్వజమెత్తారు. పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టడం కూడా చేతకాదా ఈ ప్రభుత్వానికి అని ప్రశ్నించారు. బాలల దినోత్సవం నాడు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కడైనా ఫుడ్ పాయిజన్ అయితే అధికారులను సస్పెండ్ చేస్తా అని ప్రగల్భాలు పలికాడని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి.. నువ్వే విద్యాశాఖ మంత్రివి. నీ సొంత జిల్లా మహబూబ్ నగర్ లో విద్యార్థులు ఆస్పత్రి పాలైతే కూడా స్పందించవా అని నిలదీశారు. అందాల పోటీల్లో లక్ష రూపాయలకు ప్లేట్ భోజనం పెట్టావు%ొ% అందాల భామలను చూడడానికి అందాల పోటీలకు ఐదుసార్లు పోయావు. మరి అనారోగ్యానికి గురైన ఈ పిల్లలను చూడడానికి ఆసుపత్రికి రావా అని నిలదీశారు. ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ పిల్లలు ఆసుపత్రి పాలైతుంటే వాళ్ళని పరామర్శించాలని ఎందుకు మీకు అనిపించదు



రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు నిలదీశారు. వారికి మంచి భోజనం పెట్టాలని ఎందుకు నీకు అనిపించదని ప్రశ్నించారు.

ఇంటిగ్రేటెడ్ స్కూలు పెడతా అని డబ్బా కొట్టిన రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాల్లో ఒక్క ఇటుక పెట్టింది లేదు. ఒక స్కూల్ కట్టింది లేదు అని హరీశ్‌రావు విమర్శించారు. ఉన్న గురుకుల విద్యార్థులకు అన్నం పెట్టకుండా ఏడిపించే పరిస్థితి రాష్ట్రంలో ఉందని మండిపడ్డారు. "ఒక విద్యార్థిని తల్లి రూప అనే మహిళ నన్ను కలిశారు. వారు బండై గుట్ట గ్రామం కొల్లాపూర్ నుంచి వచ్చారు.. నిన్న వారి బిడ్డ కలుషిత ఆహారం తిని ఆసుపత్రిపాలైందని తెలిసి వచ్చింది. ఆదివారం రోజు విద్యార్థులకు పెట్టవలసింది పూరి, చపాతి. కానీ ఉదయం పెట్టింది సాంబారు అన్నం. ఆ సాంబార్లో కూడా పురుగులు వచ్చాయని ఆ తల్లి స్వయంగా చూసి చెప్పింది. " అని తెలిపారు. గురుకులాల్లో మెనూ కూడా ఈ ప్రభుత్వం పాటించడం లేదని తెలిపారు. ప్రతీరోజు ఏదో ఒక జిల్లాలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇప్పటివరకు అన్ని జిల్లాలో రోజుకి 100 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్నారు అని తెలిపారు. ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన సంఘటన అని మండిపడ్డారు.

ఆరు లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యం చేసి వారి జీవితాలతో రేవంత్ రెడ్డి చెలగాటమాడుతున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు. పిల్లల భవిష్యత్తుతో చెలగాటమాడకండని సూచించారు. బీఆర్ఎస్ మీ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూస్తూ ఊరుకోదు.. మళ్లీ గురుకుల బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. హ్యూమన్ రైట్స్ కమిషన్ సుమోటోగా తీసుకొని రాష్ట్రంలో గురుకుల హాస్టల్స్ లో జరుగుతున్న సంఘటనలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. దీన్ని సుమోటోగా తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని రెండు చేతులు జోడించి అభ్యర్థిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోండని కోరారు.

# స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే..

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సెట్ అవుతారు: కేటీఆర్



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : గతంలో బీసీలకు న్యాయం చేసింది, రేపు కూడా బహుజనులకు వారి న్యాయమైన వాటాను ఇచ్చేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా పరకాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళలకు కుట్టు మిషన్లు, కేసీఆర్ కిట్లు పంపిణీ చేసిన కేటీఆర్.. స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన మెజారిటీలతో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు సెట్ అవుతారని చెప్పారు.

పరకాల నియోజకవర్గంలో ఉన్న 55 ఎంపీటీసీల్లో 58వ శాతం టికెట్లను అంటే 32 ఎంపీటీసీ స్థానాలను రేవంత్ రెడ్డి గాఢ నిద్రలో ఉన్నప్పుడే బీసీ సోదరులకు ఇచ్చామని కేటీఆర్ తెలిపారు. ఇంతేకాదు 109 సర్పంచులలో 49 శాతం అంటే సుమారు 49 స్థానాలను బీసీలకు ఇవ్వడంతో పాటు ఆరు జడ్పీటీసీల్లో 3 స్థానాలు, ఆరు ఎంపీపీలో 3 స్థానాలను బహుజనులకే ఇచ్చామన్నారు.

దేశంలోనే అతిపెద్ద కాకతీయ టెక్స్ టైల్ పార్క్ లో 25 వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించిన కీటెక్స్ సంస్థను కాంగ్రెస్ నేతలు బెదిరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. తాము చెప్పిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలన్న కాంగ్రెస్ గుండాయిజంతో పరిశ్రమలు పారిపోయే పరిస్థితి దాపురించిందన్నారు. కాకతీయ టెక్స్ టైల్ పార్కులో కాలువ నిర్మాణానికి జనవరిలో రూపొందించిన 137 కోట్ల రూపాయల అంచనాలు కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల ధనదాహంతో 297 కోట్ల రూపాయలకు పెరిగాయన్నారు. కాలువ నిర్మాణం పేరుతో వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతలు 167 కోట్ల రూపాయలు దోచుకోవాలనుకున్నారని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు కు పరిశ్రమలను తెప్పించి తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని బీఆర్ఎస్ అనుకుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దాన్ని నిలువు దోపిడి చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ప్రశ్నించకపోతే కాంగ్రెస్ నేతలు చేస్తున్న దోపిడీ ఆగదన్న కేటీఆర్, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అక్రమాలపై నిలదీస్తామన్నారు.

తెలంగాణ లోని ప్రతీ ఆడబిడ్డకు రాష్ట్ర ప్రభుత్వం 50 వేల రూపాయలు బాకీ ఉన్నదని కేటీఆర్ అన్నారు. చారాణ కోడికి బారాణ మసాలా అన్నట్టు స్వయం సహాయక బృందాలకు 3000 కోట్ల రూపాయలు ఇవ్వాల్సిన రేవంత్ ప్రభుత్వం కేవలం 300 కోట్లు ఇచ్చి సంబరాలు చేసుకోమంటున్నదని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులకు సమ్మక్క– సారక్క, రాణి రుద్రమ వారసురాళ్లయిన వరంగల్ ఆడబిడ్డలు కర్రు కాల్చి వాత పెట్టాలని సూచించారు. మొన్న పార్లమెంటు ఎన్నికలప్పుడు రైతుబంధువేసి ఇప్పుడు పంచాయతీ ఎలక్షన్స్ ఉన్నాయని మళ్లీ రైతుబంధు వేశారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ కండువా కప్పుకుని మీ ఇంటికి వచ్చే బీఆర్ఎస్ క్యాడర్ ను కేసీఆరే వచ్చిందని భావించి కడుపులో పెట్టుకొని ఆశీర్వదించండని కోరారు.

– ఎరువులు ఇవ్వలేని ముఖ్యమంత్రికి పదవిలో ఉండే అర్హత లేదు.. రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ధ్వజం

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జనవరిలోనే ఎరువులు కొని బఫర్ స్టాక్ చేసుకునేదని కేటీఆర్ గుర్తుచేశారు. అందుకే ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు యూరియా దుకాణాల ముందు లైన్లో చెప్పులు, ఆధార్ కార్డులు కనిపించలేదని అన్నారు. టైం కి యూరియా, ఎరువులు, విత్తనాలు ఇవ్వలేని ముఖ్యమంత్రికి పదవిలో ఉండే అర్హత లేదని మండిపడ్డారు.

కార్యక్రమంలో భాగంగా పరకాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహిళలకు కేటీఆర్ కుట్టు మిషన్లు, కేసీఆర్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తానని రేవంత్ రెడ్డి ప్రగల్బాలు పలుకుతున్నాడని అన్నారు. పరకాల నియోజకవర్గంలో ఇండ్లు నిర్మించుకున్న 3 వేల మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు డబ్బులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సతాయిస్తున్నదని మండిపడ్డారు. లబ్ధిదారుల తరపున పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కోర్టుకు పోతే, న్యాయస్థానం చెప్పినా కూడా రేవంత్ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. 3000 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు న్యాయం జరిగేదాకా పోరాడుదాం.. అసెంబ్లీలో కొట్లాడుతామని స్పష్టం చేశారు.

తెలంగాణ షాన్‌గా ఉన్న ఆజం జాహీ మిల్లు సమైక్య పాలనలో మూతపడిందని.. నాటి సమైక్య పాలకులు ఆజం జాహి మిల్లు భూములను అడ్డకి పావు సేరు అమ్ముకున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ఆజం జాహి మిల్లు మూతపడడంతో వరంగల్ జిల్లాలోని పద్మశాలీలు బతుకుదెరువు కోసం భీమండి, సూరత్, షోలాపూర్, వలస పోయారని నాటి రోజులను గుర్తుచేశారు. అలా వలస పోయిన వాళ్లందర్నీ స్వరాష్ట్రంలో తిరిగి వెనక్కి తెప్పించుకుంటామని ఉద్యమ కాలంలో కేసీఆర్ చెప్పారని.. అందుకు అనుగుణంగానే తెలంగాణ వచ్చాక ఇదే వరంగల్ గడ్డపై 1500 ఎకరాల్లో భారత దేశంలోనే అతిపెద్ద కాకతీయ టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశారని తెలిపారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధి, పట్టుదల, నిజాయితీ కారణంగా కేరళకు చెందిన కీటెక్స్ సంస్థ 2400 కోట్ల రూపాయలను పెట్టుబడిగా పెట్టిందన్నారు. దాంతో పాటు జంగ్ వన్ అనే కొరియా సంస్థ, గణేష్ అనే బొంబాయి సంస్థ కూడా పెట్టుబడులు పెట్టడంతో 2022– 23 నాటికి ఒక టెక్స్ టైల్ పార్క్ లో ఒక యూనిట్ ను ప్రారంభించామన్నారు. శిక్షణ పొందుతున్న ఆడబిడ్డలకు కాకతీయ టెక్స్ టైల్ పార్కులో ఉద్యోగాలు వచ్చే బాధ్యత మేము తీసుకుంటామని స్పష్టం చేశారు. శ్రామికులుగా సూరత్ కు వలస పోయిన కార్మికులను తిరిగి పారిశ్రామికులుగా తెలంగాణకు రప్పించేందుకు కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మడికొండలో 100 ఎకరాల్లో ఏర్పాటుచేసిన షెడ్లు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో నిరుపయోగంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## సింగరేణి మండలంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టిన వైద్య సిబ్బంది



సత్యమేవ జయతే – ఖమ్మం ఖమ్మం : ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండడంతో ఖమ్మం జిల్లా సింగరేణి మండల వైద్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, వైద్యశాఖ ఉన్నత అధికారుల ఆదేశాలతో ఆదివారం గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. ఆరోగ్య ప్రాథమిక ఉప కేంద్రాల పరిధిలోని వైద్య సిబ్బంది గ్రామాలలోని ఇంటింటికి వెళ్లి పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీలో స్థానిక ఏఎన్ఎంలు అంజలి, కృష్ణవేణి ఆశా కార్యకర్త పద్మతో కలిసి కారేపల్లి క్రాస్ రోడ్, లింగం బంజారా, విశ్వనాథపల్లి, బొక్కల తండా గ్రామాలలో పర్యటించారు.

ఇండ్లలో నిల్వ ఉన్న నీటి తొట్లను, పాత టైర్లను తొలగించారు. ఇంటి ఆవరణలతో పాటు పరిసర ప్రాంతాల్లో లార్వా చేరకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా డెంగ్యూ, మలేరియా చికెన్ గున్యా ఇతర విషపు జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించారు. షుగర్, బిపి వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ చేశారు. ఈనెల 31 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. అనారోగ్యానికి గురైన వారు వెంటనే స్థానిక సబ్ సెంటర్లు వైద్య సిబ్బంది సంప్రదించాలని కోరారు. ఒకటి, రెండుకు మించి ఎక్కువ జ్వర కేసులు నమోదైతే ఆయా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు.

## ఉయ్యాలవాడ గురుకుల పాఠశాలలో ఫుడ్‌పాయిజన్.. 79 మంది బాలికలకు అస్వస్థత



సత్యమేవ జయతే – నాగర్‌కర్నూల్ నాగర్‌కర్నూల్: రాష్ట్రంలోని మరో గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయింది. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో ఉన్న మహాత్మాజ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాలలో రాత్రి భోజనం చేసిన తర్వాత విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో 79 మంది బాలికలను పాఠశాల సిబ్బంది దవాఖానకు తరలించారు. ప్రస్తుతం అందరి పరిస్థితి నిలకడగా ఉన్నదని వైద్యులు వెల్లడించారు. 12 మంది డిశ్చార్జి అవగా, ఇంకా 67 మంది చికిత్స పొందుతున్నారని తెలిపారు. పూర్తిగా తోడుకోని పెరుగు తినడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు తెలుస్తున్నది.

కాగా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి గురుకుల, ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు పరిపాటిగా మారాయి. పలువురు విద్యార్థులు మరణించినప్పటికీ సర్కార్‌లో చలనం రావడం లేదు. వరుసగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ జాగ్రత్తలు తీసుకోవడంలేదు. ఈ నెల 21న సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్ద మండలంలోని మొర్గి ఆదర్శ పాఠశాల హాస్టల్‌లో సోమవారం ఫుడ్ పాయిజన్‌తో 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మొర్గి మాడల్ స్కూల్‌లో ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం కలిపి 70 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆదివారం రాత్రి చికెన్ తిన్న 11 మంది విద్యార్థులు వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురికాగా వాచ్‌మన్ నారాయణఖేడ్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

ఈ నెల 14న నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం ముదిగొండలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 35 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. స్థానికుల సమాచారం మేరకు.. పాఠశాలలో సుమారు 310 మంది విద్యార్థినులు ఉండగా ఆదివారం సాయంత్రం విద్యార్థినులకు స్నాక్స్, పెసర గుగ్గిళ్లు అందించారు. రాత్రి భోజనం బగారాతో చికెన్ వడ్డించారు. రాత్రి భోజనం తర్వాత కొందరు విద్యార్థినులు కడుపునొప్పితో బాధపడటంతోపాటు విరేచనాలు చేసుకున్నారు. సోమవారం ఉదయం అల్పాహారంగా పులిహోర తిన్న తర్వాత 35మంది తీవ్రమైన కడుపునొప్పి, విరేచనాలతో బాధపడుతుండగా, పాఠశాల ఏఎన్ఎం, టీచర్లు 13మంది విద్యార్థినులను దేవరకొండ దవాఖానలో, తూర్పుపల్లి పీహెచ్‌సీలో 22మందిని చేర్పించారు.

## గోవా నుంచి అక్రమంగా మద్యం.. టోల్ ప్లాజా వద్ద గంజాయి సీజ్



సత్యమేవ జయతే – మునిపల్లి మునిపల్లి : గోవా నుంచి హైదరాబాద్ తరలిస్తున్న 6.5 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ వినారెడ్డి తెలిపారు. ఆదివారం మునిపల్లి మండల పరిధిలోని కంకోల్ గ్రామ శివారులో గల ముంబై జాతీయ రహదారిపై ఉన్న డెక్కన్ టోల్ ప్లాజా వద్ద ఉన్నతాధికారుల ఆదేశాల సంబంధిత ఎక్సైజ్ అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ వినారెడ్డి మాట్లాడుతూ.. గోవా నుంచి హైదరాబాద్ వస్తున్న ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేయగా.. ఓ ట్రావెల్స్ బస్సులో అక్రమ మద్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. 6.5 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు. కంకోల్ టోల్ ప్లాజా వద్ద వాహనాలు తనిఖీ చేపట్టి వాహనాలు తనిఖీ చేసే క్రమంలో జహీరాబాద్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న బైకుపై ఇద్దరు వ్యక్తులు 1250 గ్రాముల ఎండు గంజాయి తరలిస్తున్నట్టు గుర్తించారు.

గంజాయితోపాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. గంజాయి తరలిస్తున్న శ్రీధర్, జెహార అనే ఇద్దరు వ్యక్తులు హైదరాబాద్ పట్టణంలోని మూసాపేట్ ప్రాంతానికి చెందిన వారిగా ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ అలీమ్, కానిస్టేబుల్స్ యాదయ్య, మల్కయ్య, కరీం, ప్రహ్లాద రెడ్డి, ఉమాలు ఉన్నారు.

# కల్తీ కల్లులో కలరా బ్యాక్టీరియా



**- కలుషిత నీటితో కల్లు తయారీ**

**- ల్యాబ్ టెస్టుల్లో విషపూరితమని నిర్ధారణ**

**- ఇప్పటి వరకు 11 మంది బలి**

సత్యమేవ జయతే – కూకట్‌పల్లి కూకట్‌పల్లి : కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో సంచలన విషయాలు బయటపడుతున్నాయి. 11మంది ప్రాణాలు బలిగొన్న ఈ ఘటనపై ఆబ్కారీ శాఖగాని, ప్రభుత్వం గాని ఇప్పటి వరకు స్పందించలేదు. అస్వస్థతకు గురైన కొంత మంది బాధితులను గాంధీ, నిమ్స్ దవాఖానలో చికిత్స చేయించి చేతులు దులుపుకున్నారు. మృతి చెందిన వారి వివరాలను నేటి వరకు కూడా ప్రభుత్వం ప్రకటించలేదు.

ఇదిలా ఉంటే కల్తీ కల్లులో కలరా బ్యాక్టీరియా బయటపడినట్లు తెలిసింది. కల్లు దుకాణాలను సీజ్ చేసిన అధికారులు సదరు కల్లును రసాయన పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించిన విషయం తెలిసిందే. అయితే ప్రాథమిక పరీక్షల్లోనే కల్లులో ఆల్ప్రాజోలం కలిపినట్లు నిర్ధారణ కావడంతో నిర్వాహకులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

– ధనార్జనే ధ్యేయంగా..

ఆల్ప్రాజోలంతో పాటు కలరా బ్యాక్టీరియాతో కూడిన కలుషిత నీటితో కల్తీ కల్లును తయారు చేసి విక్రయించడంతోనే బాధితుల్లో మరణాలు సంభవించినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. సాధారణంగా కొందరు నిర్వాహకులు ధనార్జనే ధ్యేయంగా కల్తీ కల్లులో నీటితో పాటు ఇతర పదార్థాలు, కిక్కు కోసం ఆల్ప్రాజోలంను కలుపుతారు. అయితే కూకట్‌పల్లి ఘటనలో కలుషిత నీటితో కల్లును తయారు చేయడం వల్ల అది విషపూరితంగా మారినట్లు రసాయన, మైక్రోబయాలజి పరీక్షల్లో తేలినట్లు సమాచారం. దీంతో 11మంది చనిపోయారని నిపుణులు చెబుతున్నారు.

– నష్టపరిహారం ఇవ్వాలి..

కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటన జరిగి దాదాపు 20రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఈ ఘటనకు సంబంధించిన రసాయన పరీక్షలు, మైక్రోబయాలజి, ఎఫ్ఎస్ఎల్ నివేదికలను ఆబ్కారీ శాఖ బయటపెట్టకపోవడం గమనార్హం. అంతేకాకుండా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 11మందిని సైతం అధికారులు ఇప్పటి వరకు గుర్తించకపోవడంతో బాధిత కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అధికారుల అవినీతి, నిర్లక్ష్యం కారణంగానే కల్తీ కల్లు విక్రయాలు జరిగి, అమాయక ప్రజలు ప్రాణాలు పోగొట్టుకున్నారని, వారి కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని బాధిత కుటుంబాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

# సిగాచి బాధితులకు న్యాయం చేయాలి

**- హైకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం(పిల్) దాఖలు చేసిన రిటైర్డ్ సైంటిస్ట్**



సత్యమేవ – పటాన్‌చెరుపటాన్‌చెరు : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో జూన్ 30న సంభవించిన ఘోర పేలుడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన వారికి న్యాయం చేయాలని కోరుతూ రిటైర్డ్ సైంటిస్ట్ కలపాల బాబురావు తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం(పిల్) దాఖలు చేశారు. ఈ దుర్ఘటనపై నమోదైన కేసు విచారణ భానూర్ పోలీస్‌స్టేషన్ నుంచి ప్రత్యేక దర్యాప్తు బృందానికి బదిలీ చేయాలని, నేరపూరిత నిర్లక్ష్యానికి కారణమైన సిగాచి పరిశ్రమ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని పిల్‌లో కోర్టును కోరారు. సీఎం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ నివేదిక వెంటనే విడుదల చేయాలని కోరారు.

ప్రమాద సమయంలో పరిశ్రమలో 143 మంది కార్మికులు ఉన్నారని సిగాచి పరిశ్రమ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నదని, వాస్తవానికి 163 మంది కార్మికులు పరిశ్రమలో ఆ సమయంలో ఉన్నారని, సెక్యూరిటీ గేటు వద్ద ఉన్న రిజిస్టర్లు, సీసీటీవీ రికార్డులు దీనికి ధృవీకరిస్తున్నాయని పిల్‌లో రిటైర్ట్ శాస్త్రవేత్త పేర్కొన్నారు. గల్లంతైన ఎనిమిది మంది కార్మికులకు సంబంధించి వారి మృతదేహాలు లభ్యం కానప్పటికీ వారిని మరణించిన వారి కిందనే ప్రకటించి పరిహారం అందించాలని కోరారు.

వారికి రూ.15 లక్షల మధ్యంతర పరిహారం చెల్లించినట్లు పరిశ్రమ తెలిపిందని, మరణించిన ఇతర కార్మికుల కుటుంబాలకు లక్ష, గాయపడిన వారికి 50 వేల రూపాయలు తాతాలిక పరిహారం ప్రకటించినప్పటికీ పూర్తి పరిహారం అందలేదని పిల్‌లో ఆయన పేర్కొన్నారు. చాలామంది మరణించిన కార్మికులు ఉత్తరాది నుంచి వలస వచ్చిన వారిని, వారికి సరైన సమాచారం, మద్దతు లభించడం లేదని పేర్కొన్నారు. పిల్ పూర్తిగా ప్రజాప్రయోజనాలకు సంబంధించినదని, గతంలో జరిగిన ఎబ్బీ ఆర్గానిక్స్ (సంగారెడ్డి), ఎస్ఎస్టీయా అడ్వా న్స్ సైన్సెస్ (అనకాపల్లి) వంటి ప్రమాదాల్లో పరిహారం చెల్లింపు తీరును పిల్‌లో ఉదహరించారు. అనకాపల్లి ఘటనలో పరిహారం చెకులను వెంటనే పంపిణీ చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ సిగాచి కేసులో జాప్యాన్ని ప్రశ్నించారు.

ఈ దుర్ఘటనలో బాధితులకు పూర్తి సత్వర న్యాయం జరగాలని, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ట భద్రత ప్రమాణాలు అమలు చేయాలని ప్రజాప్రయోజన వాజ్యంలో రిటైర్డ్ సైంటిస్ట్ కలపాల బాబురావు కోరారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. కోటి పరిహారం విషయంలో క్లారిటీ లేదని, విచారణ వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేయాలని ఆయన పిల్‌లో పేర్కొన్నారు.

# సిగాచి బాధితులకు న్యాయం చేయాలి





### - హైకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యం(పిల్)

### దాఖలు చేసిన రిటైర్డ్ సైంటిస్ట్

సత్యమేవ – పటాన్‌చెరుపటాన్‌చెరు : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్రమలో జూన్ 30న సంభవించిన ఘోర పేలుడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన వారికి న్యాయం చేయాలని కోరుతూ రిటైర్డ్ సైంటిస్ట్ కలపాల బాబురావు తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం(పిల్) దాఖలు చేశారు. ఈ దుర్ఘటనపై నమోదైన కేసు విచారణ భానూర్ పోలీస్‌స్టేషన్ నుంచి ప్రత్యేక దర్యాప్తు బృందానికి బదిలీ చేయాలని, నేరపూరిత నిర్లక్ష్యానికి కారణమైన సిగాచి పరిశ్రమ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని పిల్‌లో కోర్టును కోరారు. సీఎం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ నివేదిక వెంటనే విడుదల చేయాలని కోరారు.ప్రమాద సమయంలో పరిశ్రమలో 143 మంది కార్మికులు ఉన్నారని సిగాచి పరిశ్రమ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నదని, వాస్తవానికి 163 మంది కార్మికులు పరిశ్రమలో ఆ సమయంలో ఉన్నారని, సెక్యూరిటీ గేటు వద్ద ఉన్న రిజిస్టర్లు, సీసీటీవీ రికార్డులు దీనికి ధృవీకరిస్తున్నాయని పిల్‌లో రిటైర్ట్ శాస్త్రవేత్త పేర్కొన్నారు. గల్లంతైన ఎనిమిది మంది కార్మికులకు సంబంధించి వారి మృతదేహాలు లభ్యం కానప్పటికీ వారిని మరణించిన వారి కిందనే ప్రకటించి పరిహారం అందించాలని కోరారు.వారికి రూ.15 లక్షల మధ్యంతర పరిహారం చెల్లించినట్లు పరిశ్రమ తెలిపిందని, మరణించిన ఇతర కార్మికుల కుటుంబాలకు లక్ష, గాయపడిన వారికి 50 వేల రూపాయలు తాతాలిక పరిహారం ప్రకటించినప్పటికీ పూర్తి పరిహారం అందలేదని పిల్‌లో ఆయన పేర్కొన్నారు. చాలామంది మరణించిన కార్మికులు ఉత్తరాది నుంచి వలస వచ్చిన వారిని, వారికి సరైన సమాచారం, మద్దతు లభించడం లేదని పేర్కొన్నారు. పిల్ పూర్తిగా ప్రజాప్రయోజనాలకు సంబంధించినదని, గతంలో జరిగిన ఎబ్బీ ఆర్గానిక్స్ (సంగారెడ్డి), ఎస్ఎస్టీయా అడ్వా న్స్ సైన్సెస్ (అనకాపల్లి) వంటి ప్రమాదాల్లో పరిహారం చెల్లింపు తీరును పిల్‌లో ఉదహరించారు. అనకాపల్లి ఘటనలో పరిహారం చెకులను వెంటనే పంపిణీ చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ సిగాచి కేసులో జాప్యాన్ని ప్రశ్నించారు.ఈ దుర్ఘటనలో బాధితులకు పూర్తి సత్వర న్యాయం జరగాలని, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా పటిష్ట భద్రత ప్రమాణాలు అమలు చేయాలని ప్రజాప్రయోజన వాజ్యంలో రిటైర్డ్ సైంటిస్ట్ కలపాల బాబురావు కోరారు. ప్రభుత్వం ప్రకటించిన రూ. కోటి పరిహారం విషయంలో క్లారిటీ లేదని, విచారణ వేగవంతం చేసి నిందితులను అరెస్టు చేయాలని ఆయన పిల్‌లో పేర్కొన్నారు.

## మీది ప్రజా ప్రభుత్వం కాదు..

## ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు.. ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం అని మండిపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఉయ్యాలవాడ గురుకుల పాఠశాలలో చోటు చేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆర్ఎస్పీ తీవ్రంగా స్పందించారు.

బీఆర్ఎస్ పార్టీ అంటే ఇంత భయమైనప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొని పాలన చేయవచ్చు కదా అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. మీది ప్రజా ప్రభుత్వం కాదు ముమ్మాటికీ ప్రతీకార ప్రభుత్వం. మీ కాంగ్రెస్ పాలన చూసి తెలంగాణలో పెళ్లయిన జంటలు పిల్లలను కనడానికి కూడా జంకుతున్నరు. ఇప్పటికే కన్న బిడ్డలను మీ బడులకు పంపడానికి భయపడుతున్నరు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.

మీరు మాత్రం ఇవేమీ పట్టనట్టుగా మా భావితరాల భవిష్యత్తును బొంద పెట్టి 'ఆంధ్ర' బీజేపీ కాంట్రాక్టర్ సీయం రమేష్ తో కలసి భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తమంటున్నరు! కేవలం మీ నలుగురు అన్నదమ్ముల భవిష్యత్ బాగుంటే చాలా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు.

# తండ్రిని మార్చిన సృష్టి.. డాక్టర్ నమ్రత అరెస్టు





సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తండ్రిని మార్చిన వ్యవహారంలో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతను గోపాలపురం పోలీసులు అరెస్టు చేశారు. ఆమెతోపాటు ఇద్దరు ల్యాబ్ టెక్నీషియన్లను అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం ముగ్గురినీ గాంధీ దవాఖానకు తరలించారు. రాత్రి 2 గంటల వరకు సిబ్బందిని ప్రశ్నించిన పోలీసులు, పలు కీలక పత్రాలతోపాటు వీర్యకణాల శాంపిల్స్ తీసుకెళ్లారు. సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్‌కు ఇండియన్ స్పెర్మ్ టెక్ సంస్థకు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు.

ఓ మహిళ భర్త వీర్య కణాలతో సంతానం కలిగించాలని వైద్యురాలు నమ్రతను ఆశ్రయించగా.. వేరే వ్యక్తి స్పెర్మ్ ద్వారా గర్భం దాల్చేలా చేశారు. జన్మించిన మగబిడ్డ ఆరోగ్యం క్షీణించింది. పరీక్షలు నిర్వహించగా క్యాన్సర్ అని తేలింది. దీంతో తల్లిదండ్రులు శిశువుకు డీఎన్ఏ టెస్ట్ చేయించారు. శిశువు డీఎన్ఏ, భర్త డీఎన్ఏతో వేరుగా ఉండటంతో ఆ దంపతులు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తెలంగాణ టాస్క్‌ఫోర్స్ పోలీసులు విజయవాడ వెళ్లి, దవాఖాన నిర్వాహకురాలు నమ్రతతో పాటు సెంటర్‌లో పని చేస్తున్న ఏడుగురిని అరెస్ట్ చేశారు. 2019లో కూడా ఒక కేసుకు సంబంధించి డాక్టర్ నమ్రత అరెస్టయ్యారు. సరోగసి ద్వారా బిడ్డను అందిస్తామంటూ విశాఖకు చెందిన దంపతుల నుంచి రూ.12.5 లక్షలు తీసుకుని, ముఖం చాటేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సికింద్రాబాద్ గోపాలపురం పోలీసులు కేసు నమోదు చేశారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దవాఖాన లైసెన్స్‌ను ఐదేండ్లపాటు రద్దు చేసింది. ఆ తర్వాత 2020లో డాక్టర్ కరుణ పేరుతో లైసెన్స్ తీసుకుని దవాఖాన నిర్వహిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. శనివారం రెవెన్యూ, పోలీస్, వైద్యశాఖల అధికారులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో తనిఖీ చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన 50 మంది స్పెర్మ్‌ను గుర్తించారు. కొంతమంది యువకులకు డబ్బు ఆశ చూపి.. వీర్యం సేకరిస్తున్నారని అధికారులు తెలిపారు.

– సృష్టి సెంటర్ మోసాల చరిత్ర!

పిల్లలు లేని దంపతులను లక్ష్యంగా చేసుకుని, సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ వైద్యవ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించింది. ఏజెంట్లను నియమించుకుని, సరోగసి కోసం పేద మహిళలకు ఎర వేస్తున్నారు. డబ్బు ఆశ చూపి ఐవీఎఫ్ విధానం ద్వారా గర్భధారణ చేయించి, పసికందులను విక్రయించిన చరిత్ర యూనివర్సల్ సృష్టి సెంటర్‌ది అని వైద్యవర్గాలు తెలిపాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖ, బెంగళూరు, భువనేశ్వర్, కోల్‌కతాలోనూ డాక్టర్ నమ్రత సృష్టి పేరుతోనే ఐవీఎఫ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాలు నిర్వహించి, నిరుపేద మహిళలను గుర్తించి.. వారికి డబ్బు ఆశ చూపి.. ఈ వ్యవహారం నడుపుతున్నట్టు తెలిసింది. విశాఖలో 2010లో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఫిర్యాదులు రావడంతో ఆ దవాఖానను యూనివర్సల్ సృష్టి సెంటర్‌గా మార్చారు.

## సత్తిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం :

## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



సత్యమేవ జయతే – మెదక్ మెదక్ : రాయపోల్ మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గల్వ జీవన్ రెడ్డి తమ్ముడు సత్తిరెడ్డి గత నాలుగు రోజుల క్రితం నర్సింగ్ మండలం వల్లూరు వద్ద లారీ ఢీకొని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి . రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్ పర్సన్ బక్కి వెంకటయ్యతో కలిసి ఆదివారం రాయపోల్ మండల కేంద్రానికి వచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. చిన్న వయసులో వికలాంగుడైన సత్తిరెడ్డి లారీ ఢీకొని మృతి చెందడం ఎంతో బాధాకరమని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విచారణ వ్యక్తం చేశారు. కూతురు రెండు సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు సత్తిరెడ్డి మృతి కుటుంబ సభ్యులను తీవ్రంగా కలిసివేసిందని విచారణ వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అలాగే మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గౌరీ గారి పరశురాములు తల్లి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు.

ఈ సందర్భంగా పరుశరాములు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆపదలో ఉన్న కార్యకర్తలను తాను ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వెంట దుబ్బాక నియోజకవర్గం బీఆర్ఎస్ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్. మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి. టిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు గల్వ దయాకర్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకుడు ఇప్ప దయాకర్, బీఆర్ఎస్ నాయకులు రంగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మహమ్మద్ ఇక్బాల్. లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి. యాదవ రెడ్డి రాజు తదితరులు ఉన్నారు.

## ప్రాజెక్టులు, చెరువుల దగ్గరికి ఎవరూ

## వెళ్లొద్దు : అదనపు కలెక్టర్ నగేష్




సత్యమేవ జయతే – మెదక్ మెదక్ : భారీ వర్షాల వలన ప్రజలు ఎవ్వరూ కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గరకు వెళ్లరాదని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. ఆదివారం భారీ నీటి ప్రవాహం కారణంగా హవేలీ ఘన్ పూర్ మండలం దూప్ సింగ్ తండా వాగు పొంగి పొర్లుతుంది. ఈ విషయం తెలుసుకున్న అదనపు కలెక్టర్ నగేష్ రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు.

వరద ఉధృతి ఉన్న దగ్గర హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని, భారీ వర్షాలు వరదల వలన ప్రజలు చెరువులు దగ్గరకు వెళ్ళరాదని హెచ్చరించారు. వరద పరిస్థితిని నిశితంగా పరిశీలించాలన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వెంటనే తమకు నివేదించాలని.. ప్రజలను ఎవరు కూడా అటువైపు వెళ్లకుండా చూడాలని అధికారులతో అన్నారు.

ప్రస్తుతం దూప్ సింగ్ తండాకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ నగేష్ వెంట ఎమ్మార్వో, సిబ్బంది ఉన్నారు.

## కొండాపూర్‌లో రేవ్ పార్టీ భగ్నం..

## తొమ్మిది మంది అరెస్ట్



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : వీకెండ్ వచ్చిందంటే చాలు.. సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో మద్యం విందులు, డ్రగ్స్ వినియోగాలు, అమ్మాయిలు.. డాన్సులు.. రేవ్ పార్టీలు. ఇలా ఒకటేమిటి కొండాపూర్ ఏరియాలో జరుగుతున్న చిత్ర విచిత్రాలు ఇవి. వివరాల్లోకి వెళ్తే.. కొండాపూర్ ఎస్వీ నిలయం అనే సర్వీస్ అపార్ట్‌మెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌కి చెందిన కొన్ని ముఠాలు అక్కడివారిని వీకెండ్ సందర్భంగా హైదరాబాద్‌కు తీసుకువచ్చి రేవ్ పార్టీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం ఎస్ఐ సంధ్య బాలరాజు తన సిబ్బంది కలిసి దాడిచేశారు. రేవ్ పార్టీని భగ్నం చేసి తొమ్మిది మందిని పట్టుకున్నారు.విజయవాడకు చెందిన నాయుడు అలియాస్ వాసు, శివం రాయుడు అనే కొంతమంది గుట్టుచప్పుడు కాకుండా మారుపేర్లతో బ్యాంక్ అకౌంట్, మారు ఆధార్ కార్డులతో డబ్బున్న సరాబులను తీసుకువచ్చి రెండు రోజులపాటు ఎంజాయ్ చేయించి తీసుకు వెళుంటారు. ఈ ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వీరందరినీ శేర్లింగంపల్లి ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సీఐ సంధ్య తెలిపారు. వారి నుంచి 2.080 కేజీల గంజాయి, 50 గ్రాముల ఓజీ కుష్ గంజాయి, 11.57 గ్రాముల మ్యాజిక్ ముష్రూమ్, 1.91 గ్రాముల చెరస్ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నాలుగు కార్లు, 11 సెల్ ఫోన్లు, 9 మందిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో రాహుల్ (డ్రగ్స్ తెప్పించే వ్యక్తి), ఉన్నతి ఇమ్మాన్యుయెల్ అలియాస్ ప్రవీణ్ కుమార్ అలియాస్ మన్నే (ఆర్గనైజర్), అప్పికోట్ల అశోక్ కుమార్ (ఆర్గనైజర్), సమ్మెల సాయి కృష్ణ, నాగెళ్ల లీలా మణికంఠ, హిల్టన్ జోసఫ్, తోట కుమారస్వామి, అడపా యశ్వంత్ శ్రీదత్, నంద సుమంత్ తేజ ఉన్నారు. వీరితోపాటు మరో ముగ్గురిపై కూడా కేసు నమోదు చేశారు. ప్రస్తుతం వారు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖంగా ఉండాలి...

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలతా సుఖ సంతోషాలతో ఉండాలని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ పట్టణంలోని 30 వార్డు విద్యానగర్ లో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి రంగరాజ్ నరోత్తం రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## దశరథి సినారె రచనలు గొప్పవి..స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.




. సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా.... దశరథి సినారె రచనలు ఎంతో ఆదర్శనీయమని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు ఆదివారం వికారాబాద్ లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అనంత సాహిత్య సంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో దశార థి సినారె జయంతి వేడుకలు జరిగాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ దశరథసినారే రచనలు ప్రజలను ఎంతో మేలుకోల్పోయాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో ఆర్టిఏ సభ్యులు ఎర్రవల్లి జాఫర్ డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్ సి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 2 న చలో కొండగల్. మంద కృష్ణ మాదిగ రాక..

### ఎం ఆర్ పి ఎస్ నవాబుపేట్ మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లా నవాబ్ పెట్ మండలం లింగం పల్లి లో ఆగస్టు 2 న కొడంగల్ లోని వికలాంగులా వృద్ధులు వితంతుల సన్నాహక సదస్సు సభను విజయవంతం చేయుటకై ఆదివారం నవాబుపేట్ మండలంలోని లింగంపల్లి గ్రామం లో వికలాంగులు వృద్ధులు వితంతుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిదులుగా సీనియర్ నాయకులు కిష్టయ్య మాదిగ మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ హాజరై ఆయన మాట్లాడుతూ వృద్ధులు వితంతులు కు 4000 మరియు వికలాంగులకు 6000 పెన్షన్ పెంచాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ఆగస్టు 2 న వికలాంగులు వృద్ధులు వితంతుల సన్నాక సమావేశ సభను నిర్వహించడం జరుగుతుంది ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత గౌరవ మందకృష్ణ మాదిగ రాబోతున్నారు కావున లింగంపల్లి గ్రామం నుంచి భారీ ఎత్తున వికలాంగులు వృద్ధులు వితంతులు తరలి రావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమం లో వృద్ధులు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతుబీమా పథకంలో సీనియర్ సిటిజెన్లనూ చేర్చాలి.. సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

సత్యమేవ జయతే - జగిత్యాల జగిత్యాల : రైతు బీమా పథకంలో సీనియర్ సిటీజేన్స్ రైతులను సైతం చేర్చాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలో ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. రైతు భరోసా పోర్టల్ ప్రకారం జగిత్యాల జిల్లాలో 2.48 మంది రైతులున్నారని, కాగా రైతు బీమా పథకంలో మాత్రం ఆ సంఖ్య చాలా తక్కువగా ఉందన్నారు.

జిల్లాలో ఏటా రైతు బీమా పథకంలో 19 ఏళ్ల నుంచి 59 ఏళ్ల వరకున్న రైతులే అర్హులు కాగా 60 నుంచి 80 ఏళ్ల వరకున్న సీనియర్ సిటిజెన్లయిన రైతులను సైతం ఈ సారి చేర్చేలా చర్యలు తీసుకుంటే రైతులకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు పీసీ హన్మంత రెడ్డి, ఎండీ యాకూబ్, కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పీ ఆశోక్ రావు, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, సంయుక్త కార్యదర్శులు రాజ్ గోపాల్ చారి, దిండిగాల విఠల్, రైతు నాయకురాళ్లు జలజ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఇండ్ల నిర్మాణాల కూల్చివేత బాధ్యులపై, చర్యలు తీసుకోవాలి.. మాజీ మంత్రి జీవన్ రెడ్డి



### - రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం మినహా ఎక్కడా కూడా 150 ఎకరాలు సేకరించలేదు..

సత్యమేవ జయతే - జగిత్యాల

జగిత్యాల : ఇండ్ల నిర్మాణాల కూల్చివేత బాధ్యులపై అధికారులు చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం మినహా ఎక్కడా కూడా 150 ఎకరాలు సేకరించలేదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల అర్బన్ నూకపల్లి హౌసింగ్ కాలనీ సందర్శించి గతంలో కేటాయించిన వివిధ దశలలో నిర్మాణం ఉన్న ఇందిరమ్మ ఇండ్లను మాకు చెప్పకుండా కూలుస్తున్నారని లబ్ధిదారులు జీవన్ రెడ్డి దృష్టికి తీసుకువ్చారు. దీంతో కూల్చిన ఇండ్లను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

జగిత్యాలలో ఇళ్లు లేని నిరుపేదలకు నూకపల్లిలో 4000 ఇల్లు కేటాయించి, ప్రభుత్వ నిధులు వెచ్చించారని, గత పాలకులు నిలిచిన ఇళ్లకు నిధులు కేటాయిస్తే ఇల్లు పూర్తి అయ్యేవని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు యథావిధిగా నిర్మాణం పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు ఎక్కడ పేరు వస్తదోనని డబుల్ బెడ్రూం నిర్మాణం చేపట్టారన్నారు. 2000 ఇందిరమ్మ ఇళ్లను కూల్చివేసి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం తెరపైకి తీసుకువచ్చారని, డబుల్ బెడ్రూ ఇల్లు తక్కువ స్థలంలో ఎక్కువ మంది లబ్ధిదారులు స్థలం అందుబాటులో ఉన్నచోట డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం అవసరం లేదన్నారు. 4000 మంది లబ్ధిదారుల్లో, అనర్హులు ఉంటే తొలగించవచ్చని, సొంత ఇంటి యజమానులను చేసేందుకు రూపొందించిన పథకం నూకపెల్లి ఇందిరమ్మ హౌసింగ్ స్కీమ్ అని, 2018లో డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం పేరిట తొలగించిన 2000 ఇళ్ల లబ్ధిదారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం 2000 మంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఆన్‌లైన్‌లో లబ్ధిదారులుగా ఇల్లు ఉన్నట్టుగా చూపెడుతుండడంతో వారు నిరాశకు లోనవుతున్నారన్నారు.

వివిధ సందేశాల్లో నిర్మాణంలో ఉన్న 1611 ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదని, 2023 ఎన్నికలకు ముందు లబ్ధిదారులను గుర్తించి, ఇళ్లు మంజూరు చేశారని, మౌలిక వసతులు కల్పించకుండానే కేవలం ఎన్నికల్లో లబ్ది పొందేందుకు ఇల్లు మంజూరు చేశారన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి, ఇళ్ల నిర్మాణానికి, నిధులు మంజూరు చేయకపోవడంతో లబ్ధిదారులు త్రిశంకు స్వర్గంలో ఉన్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, మౌలిక వసతులు కల్పనపై నిధులు కేటాయించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కాగా జిల్లా అధికారులు రూ.52 కోట్లు అవసరం అవుతాయని నివేదిక ప్రభుత్వానికి అందజేశారన్నారు. నిరుపేదల సంక్షేమానికి పాటు పడాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని, దాదాపు 100 ఇళ్లను లబ్ధిదారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇళ్లు తొలగించడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించామని, ఎఫ్ బ్లాక్ ఒకే దగ్గర 10 ఎకరాలు స్థలం ఉందని, ఏవిధమైన కూల్చివేతలు లేకుండా 20 ఎకరాల స్థలం లభిస్తుందని, ముందుగా నిరుపయోగంగా ఉన్నటువంటి స్థలాన్ని గుర్తించండని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లేఅవుట్ గుర్తించారని, లే అవుట్ లేకుండా డబుల్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టారని, నిర్మాణంలో ఉన్న ఇళ్లను పూర్తి చేసేందుకు నిధుల మంజూరుకు ప్రభుత్వ పరిశీలనలో ఉండగా ఇళ్లు కూల్చివేయడం ఏమిటని ప్రశ్నించారు.

తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడితే, లబ్ధిదారుడికి ప్రత్యామ్నాయంగా కేటాయింపు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం 48 వార్డులకు అదనంగా రెండు వార్డులు ఏర్పాటు చేయాలని సూచిస్తే, 48 వార్డులను 50 వార్డులుగా చేశారని, మున్సిపల్ అధికారుల పని తీరు అర్థం కావడం లేదన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించి 20 నెలలు గడుస్తుందని, లబ్ధిదారులను తరలించలేకపోతున్నారని, అరకొర వసతులు ఉన్నా 25 శాతం మంది తరలి వెళ్లారని, మౌలిక వసతుల కల్పన తప్పనిసరిగా కల్పించాలని, నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఉపయోగించునేందుకు సిద్ధం ఉన్న డబుల్ బెడ్రూమ్ బ్లాక్‌లో తాత్కాలికంగా స్కూల్, హాస్పిటల్ ఏర్పాటు చేయవచ్చని, టెండర్ అగ్రిమెంట్ లేకుండా వర్క్ ఆర్డర్ లేకుండా పనులు చేపట్టడం, మున్సిపల్ కమిషనర్ ఎం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.

ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి సైతం తీసుకెళ్ళామని, ఇళ్ల కూల్చివేతల్లో కూడా గత పాలకుల పాలన కనపడుతుందని, తక్షణమే కలెక్టర్ శాశ్వత నిర్మాణాల కోసం స్థలాన్ని గుర్తించాలని, 2000 ఇల్లు తొలగించి, డబుల్ బెడ్రూమ్ నిర్మించిన జాబితాలో అర్హత ప్రాధాన్యతగా మంజూరు చేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాల కూల్చివేత బాధ్యులపై, చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో ప్రాజెక్టు ల నిర్మాణం కోసం మినహా ఎక్కడా కూడా 150 ఎకరాలు సేకరించింది లేదని, కేవలం జగిత్యాలలో మాత్రమే ఇళ్ల నిర్మాణం కోసం సేకరించామన్నారు.

డబల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణానికి 2000 ఇళ్ల నిర్మాణాల తొలగింపు లబ్దిదారులకు తక్షణమే, ఎవరికి కేటాయించని డబల్ బెడ్రూమ్ ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యతా ఇవ్వాలని, మౌలిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయింపు కోసం సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మకుటం లేని మహారాజు గంగా సంతోష్!













### అందరివాడు-అజాత శత్రువు:

### జగద్గిరిగుట్ట లో ఆయన స్థానం ప్రత్యేకం!:

### సంతో(ష్ )షం లేని పండగ ఇది అంటున్న గృహకల్ప ప్రజలు:

### ఆయన లేని లోటు తీర్చలేనిదని బావోద్వేగం!:

సత్యమేవ జయతే,జులై 27,కుత్బుల్లాపూర్ ప్రతినిధి: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప ప్రజలకు తెలియజేయునది ఏమనగా...... బోనాల పండగ సందర్బంగా మరికొద్దీ సేపట్లో ఎమ్మెల్యే కే. పి వివేకానంద గారు,ఎమ్మెల్సి శంబీపూర్ రాజు గారు, మన కార్పొరేటర్ జగన్ అన్నగారు శ్రీ పోచమ్మ -ఎల్లమ్మ ఆలయం వద్దకు వస్తున్నారు కనుక గృహకల్ప వాసులు అందరూ ఆలయం వద్దకు త్వరగా రాగలరు అంటూ లోకల్ వాట్సాప్ గ్రూప్ లలో తన వాయిస్ మెసేజ్ ద్వారా ఆహ్వానించే తమ ఆత్మబంధువు గొంతు మూగబోయిందని బాధ పడుతున్నారు రాజీవ్ గృహకల్ప ప్రజలు.పండగ వేళల్లో అందరికి సంతోషం పంచేలా, చిన్నా, పెద్ద అందరిని ప్రేమగా పలకరించే గంగా సంతోష్ లేని లోటు తీర్చలేనిదని అంటున్నారు.రాజీవ్ గృహకల్ప బిఆర్ఎస్ నాయకుడు గంగా సంతోష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం జగద్గిరిగుట్టలో బోనాల పండగ సందర్బంగా ఆయన స్నేహితులు గంగా సంతోష్ జ్ఞాపకాలను గుర్తుకుతెచ్చుకుంటున్నారు.

స్నేహశీలి-నిగర్వి: విభిన్న ప్రాంతాల ప్రజలు ఓకే సముదాయంలో నివసించే రాజీవ్ గృహకల్పలో జీవనం సాగించిన గంగా సంతోష్ కుల, మతాలకు అతీతంగా అందరితో కలివిడిగా ఉండేవాడు.కలిసి బతికే చోట చుట్టుపక్కల వారితో ఏదన్నా మనస్పర్థలు వచ్చినా పట్టింపులకు వెళ్ళకుండా పలకరించేవాడు.ఇక గృహకల్పలో ఏదన్నా సమస్య వస్తే స్థానిక ప్రజలను కూడగట్టి సమస్యను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండేవాడు. కరోనా విలయతాండవం చేసిన రోజుల్లో స్థానిక ప్రజలకు తన శక్తికి మించి సహాయం చెసి స్థానిక ప్రజలను ఆదుకున్నాడు. తాను బిఆర్ఎస్ లో క్రియాశీలకంగా పనిచేసినా ఇతర పార్టీ నాయకులతో సైతం స్నేహపూర్వకంగా ఉండేవాడు. ఎమ్మెల్యే కే. పి వివేకానంద,కార్పొరేటర్ జగన్ ను అమితంగా అభిమానించే సంతోష్ జగన్ అనుంగ శిష్యుడిగా పేరుగాంచాడు.

సందడి అంతా సంతోష్ దే: రాజీవ్ గృహకల్పలో బోనాలు, వినాయక చవితి, దసరా,దీపావళి ఏ పండగ వచ్చినా సందడి అంతా సంతోష్ దే ఉండేదని స్థానిక ప్రజలు అంటున్నారు.రంజాన్, బక్రీద్ పండగలలో తన స్నేహితులకు శుభాకాంక్షలు తెలుపుతూ మత సామారస్యాన్ని చాటేవాడు. ప్రదానంగా బోనాల పండగ వేళల్లో శ్రీ పోచమ్మ-ఎల్లమ్మ ఆలయంలో అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించేవాడు. ఆలయం వద్ద స్థానికులు అమ్మవారికి బోనం పెట్టె దగ్గరనుండి,తొట్టెల ఊరేగింపు కార్యక్రమం వరకు ఆయన సందడి అంతా -ఇంతా ఉండేది కాదని స్థానిక ప్రజలు అంటున్నారు. బోనాల పండగ పూట ఆయన లేని లోటు కనిపిస్తుందని కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానిక ప్రజలు గంగా సంతోష్ ను గుర్తు చేసుకుంటున్నారు....

## ఎడిటోరియల్

# గ్రంథాలయాలకు జవజీవాలు



గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు. మారుతున్న కాలానుగుణంగా వాటిని ఆధునీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విజ్ఞానం కోసం గ్రంథాలయాలను ఆశ్రయించి ఎంతో మంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. పుస్తకం హస్తభూషణం అన్న రోజులు పోయాయి. గ్రంథాలయం ఇప్పుడు కంప్యూటర్లలోకి చేరింది. టాబ్లెట్, సెల్ ఫోన్‌లోకి అమరిపోయింది. కాని ఎంతమందికి అవి అందుబాటులో ఉన్నాయన్నది అనుమానమే. ప్రతి వ్యక్తికీ సొంతంగా ఇంటర్నెట్, కంప్యూటర్ దానికి కావలసిన హంగులు అన్ని సమకూర్చగలమా అనేది ప్రశ్న. డబ్బు కలిగినవాళ్ళ పిల్లలకే పూర్తిగా అందుబాటులోకి రాలేదు. ఇక మధ్యతరగతి, పేద పిల్లలకు అందుతుందనేది పగటి కలే. ఇంటర్‌నెట్‌లో పుస్తకం చదవడం కన్నా లైబ్రరీలకు వెళ్లి పుస్తకాలు చదివే సంస్కృతి నేర్పాలి. అయితే ప్రస్తుతం దేశంలో, ముఖ్యంగా యువతరంలో గ్రంథాయల స్ఫూర్తి లోపించినట్లు కనిపిస్తున్నది. ప్రభుత్వం గ్రంథాలయాలను పట్టించుకోవడం లేదు.

పాత పుస్తకాలకు రక్షణ లేదు. కొత్త పుస్తకాలు తెప్పించరు. ఒకవేళ తెప్పించినా 100%లో 30% నుండి 40% వరకు మాత్రమే కొత్త పుస్తకాలు అందుబాటులో ఉంటున్నాయి. తెప్పించిన పుస్తకాలలో వ్యాపారుల ఒత్తిడికి లొంగి అత్యంత ఉపయోగంలేని పుస్తకాలకే ఆర్డర్లు, ఈ పుస్తకాలను చూసే ఉద్యోగులు తగినంత మంది లేకపోవడంతో వాటిని చదువుకునే వారికి ఇవ్వడం కూడా తగ్గింది. గ్రంథాలయ సెస్ మాత్రం ప్రజల నుండి ఇంటింటి వసూలు చేయబడుతూనే ఉంది. అసలు ఈ విషయం ఇంటి పన్ను కట్టే ప్రజలకు తెలియడం లేదు. వారికి దగ్గరలో ఉన్న గ్రంథాలయాల్లో సరియైన వసతులు లేవు. ఏవో ఒకటి లేదా 2, 3 పేపర్లతో మాత్రమే సరిపెడుతున్నారు. ఇక కేంద్ర గ్రంథాలయాల్లో కొత్త కొత్త పుస్తకాలతో, కొత్త శాస్త్ర పరిజ్ఞానం ఉపయోగించే కంప్యూటరీకరణతో, అన్ని హంగులతో ఏర్పాటు చేసినా అవి సంపూర్ణంగా అభివృద్ధి చెందడం లేదు. అవి ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. ముఖ్యంగా సంవత్సరం సిలబస్ మారుతుంటే దానికి సంబంధించిన ప్రభుత్వ పుస్తకాలు ప్రింట్ కాక, అందుబాటులోకి రాక సామాన్య ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ప్రజలలో గ్రంథాలయాల ప్రాముఖ్యాన్ని తెలియజెప్పాలి. ఎక్కడో ఒక దగ్గర మీకు తెలిసిన గ్రంథాలయానికి వెళ్ళి చూడండి. వేలాది మంది విద్యార్థులు చెట్లకింద, నేల మీద కూర్చొని చదువుకుంటారు. ఎక్కువమంది ఇంట్లో చదువుకునే పరిస్థితి లేదు. సరియైన వసతులు లేవు. మంచి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా? లేదా అనే ప్రశ్న ఒకటైతే అవి తెలుగుభాషలో దొరుకుతాయా అన్నది మరో ప్రశ్న? గ్రంథాలయాల్లో నూతనంగా ఏర్పడే మిత్రుల వల్ల కూడా మంచి ప్రయోజనం ఉంటుంది. కంప్యూటర్ వ్యవస్థ అభివృద్ధి చెందిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా గ్రంథాలయాలను అభివృద్ధి పరుచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. తెలుగు గ్రంథాలయాల ఉద్యమం ఓ చరిత్ర. తెలుగులో గ్రంథాలయాల కోసం ఉద్యమం నడిపిన ప్రముఖులలో గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య, అనంతరం ఉద్యమాన్ని ఉధృతి చేసి వ్యాప్తి చేసిన క్రియాశీలి వెలగ వెంకటప్పయ్య. దేశంలో అతి పురాతన గ్రంథాలయం. ఇలా గ్రంథాలయాలు విజ్ఞాన సముపార్జన, సంరక్షణ చేయాలనే దృక్పథం తెచ్చేందుకు ఈగ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయి. కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పినట్టు చిరిగిన చొక్కానైనా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక పుస్తకం నీకు కొన్ని వేల మంది వ్యక్తులకు సమానం కాబట్టి పుస్తక పఠనం అవసరం దానిని చిన్ననాటి నుండే పిల్లల్లో పెంపొందింపజేసినట్లయితే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి తోడ్పడుతుంది. ఆ దిశగా అందరం ప్రయత్నం చేయాలి. గ్రంథాలయాలను మెరుగుపరుచుకుందాం. భావితరాల భవిష్యత్తు పునాది వేద్దాం. అపుడే నేటి యువత విజ్ఞానవంతులై రాష్ట్రానికి, దేశానికి, వారు కన్న తల్లిదండ్రులకు, మంచి పేరు తీసుకొస్తారు.

# దడ పుట్టిస్తున్న సైబర్ మోసాలు

నాణేనికి బొమ్మా బొరుసూ ఉన్నట్లుగానే సమాజంలో మంచీ చెడూ కూడా పక్కపక్కనే ఉంటాయి. ఏది మంచో, ఏది చెడో గుర్తించి మసలుకోవడంపైనే మన తెలివితేటలు ఆధారపడి ఉంటాయి. నానాటికీ కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతిక పరిజ్ఞానమూ ఇంతే. దీంతో ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో, అన్ని దుష్ప్రయోజనాలూ ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా పెచ్చుమీరుతున్న సైబర్ నేరాలకు ఈ సాంకేతిక పరిజ్ఞానమే ఆధారభూతమవుతోంది. కొత్తరకం పరిజ్ఞానాన్ని ఇట్టే అందిపుచ్చుకుని అవకాశాలు వెతుక్కోవడంలో భారతీయులు ముందుంటారు. మూడు దశాబ్దాల క్రితం సమాచార సాంకేతిక పరిజ్ఞానం కొత్తగా వెలుగుచూసినప్పుడు సంబంధిత కోర్సులను అందరికంటే ముందుగా అభ్యసించి అవకాశాలను వెతుక్కుంటూ పాశ్చాత్య దేశాల్లో పాగా వేసినవారిలో అగ్రగణ్యులు మనవాళ్లే. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల్లో ఐటి రంగంలో భారతీయులు అగ్రస్థానాల్లో ఉండటానికి కారణం వారి ముందుచూపే. అయితే ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆసరా చేసుకుని మోసాలు చేయడంలోనూ మనవాళ్లు ఆరితేరిపోయారనేదే విచారించదగిన అంశం.

లింక్ పంపించి దాన్ని క్లిక్ చేస్తే కోట్ల రూపాయలు వచ్చి ఒళ్లో వాలతాయని నమ్మించి మోసం చేయడం, పిన్ నంబర్ చెబితే వెంటనే ఖాతాలో లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తామంటూ బురిడీ కొట్టించడం పాత పద్ధతి. అమాయక జనాన్ని మోసం చేస్తే వచ్చే లాభం అంతంతమాత్రంగానే ఉంటుంది కాబట్టి, బాగా చదువుకున్నవారినే టార్గెట్ చేసుకుని, వలలోకి లాగి కోట్ల రూపాయలు కాజేస్తున్న సైబర్ నేరగాళ్ల ాడద ఇప్పుడు ఎక్కువైపోయింది. ఇటీవల భాగ్యనగరానికి చెందిన ఓ డాక్టర్‌ను ట్రేడింగ్ బిజినెస్ పేరిట సైబర్ నేరగాళ్లు బుట్టలో వేసుకుని, 34 విడతలుగా పదకొండు కోట్లకు పైనే తమ ఖాతాల్లోకి బదిలీ చేయించుకున్నారు. మరో సంఘటనలో ఓ వితంతు మహిళని ట్రాయ్ అధికారులమంటూ బెదిరించి ఐదున్నర కోట్ల రూపాయలు కొల్లగొట్టారు. ఈ రెండు సంఘటనల్లోనూ బాధితులు, మోసగాళ్లు భారతీయులే కావడం, పైగా విద్యాధికులే కావడం విశేషం. తాజాగా డిజిటల్ అరెస్టు పేరిట బెదిరింపులు ఎక్కువయ్యాయి. సైబర్ నేరగాళ్లు తమను తాము పోలీసులమనో, కోర్టు అధికారులమనో పరిచయం చేసుకుని నకిలీ అరెస్టు వారెంట్లు లేదా సమన్లు పంపించి బెదిరిస్తారు. ఆన్‌లైన్‌లో జరిమానా చెల్లిస్తే గండం గట్టెక్కవచ్చని నమ్మబలుకుతారు. ఈ తరహా డిజిటల్ అరెస్టులపై అవగాహన



లేకపోవడంతో బాధితులు నిజమేనని నమ్మి మోసపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనూ సైబర్ నేరగాళ్ల ఆగడాలు రానురాను పెచ్చుమీరుతున్నాయి. ఇటీవల ఒడిశాకు చెందిన ఓ రిటైర్డ్ డాక్టర్‌ను బురిడీ కొట్టించి కోటి రూపాయలు కాజేసిన నిందితుడు నిజామాబాద్‌లో పట్టుబడ్డాడు. మరో సంఘటనలో సైబర్ ముఠాలకు ఇతరుల వ్యక్తిగత సమాచారాన్ని చేరవేసి, పరోక్షంగా సైబర్ నేరాలకు సహకరిస్తున్న ఓ యువకుడిని నిర్మల్‌లో పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణలో సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపడంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో అవిశ్రాంతంగా కృషి సలుపుతోంది. గత నెలలో రాష్ట్రంలో పలు నేరాలతో సంబంధం ఉన్న 48 మందిని అరెస్టు చేసి, కటకటాల వెనక్కు నెట్టారు. ఉద్యోగాలపేరిట ఇక్కడి యువతకు గాలం వేసి, కంబోడియాకు తరలించి వారి చేత సైబర్ నేరాలు చేయిస్తున్న ముఠాలోని కీలక వ్యక్తిని అరెస్టు చేయడం ఇటీవల తెలంగాణ సైబర్ పోలీసులు సాధించిన ఘనవిజయాల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ఇటీవల 'మన్ కీ బాత్' లో ప్రధాని ఆందోళన వెలిబుచ్చడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. బాధితులు సకాలంలో పోలీసులకు సమాచారం చేరవేయడంలో జాప్యం చేయడం, నేరగాళ్ల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడంలో బ్యాంకు అధికారుల ఉదాసీన వైఖరి కూడా మోసగాళ్లకు వరంగా మారుతున్నాయి. ఈ విషయంలో పోలీసులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేస్తే తప్ప నేరాలకు ముకుతాడు పడే అవకాశం లేదు. సైబర్ నేరాలపై ప్రజలలో చైతన్యం తెచ్చేందుకు పోలీసులు శ్రమిస్తున్నా ఫలితం అంతగా కానరావడం లేదు. ఈ విషయంలో పోలీసులతోపాటు బ్యాంకులు, స్వచ్ఛంద సంస్థలు కూడా నడుం బిగించవలసిన అవసరం ఉంది. సైబర్ మోసాలపై హైస్కూలు స్థాయి నుంచి కోర్సులు ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వాలు పరిశీలించాలి. ప్రతి పోలీస్ స్టేషన్లోనూ సైబర్ సెల్ ఏర్పాటు చేసి, నిపుణులను నియమించడం వల్ల సాధ్యమైనంత వరకూ నేరాల వ్యాప్తిని నిరోధించవచ్చు.

# బీటలు వారుతున్న వివాహ వ్యవస్థ



విడాకుల తర్వాత భర్త నుంచి భార్య పొందే భరణానికి సంబంధించిన నిబంధనలు భార్య సంక్షేమానికి ఉద్దేశించినవే తప్ప భర్తను భయపెట్టేందుకో, శిక్షించేందుకో లేక దోపిడీ చేసేందుకో ఉద్దేశించినవి కావంటూ సుప్రీం కోర్టు తాజాగా చేసిన వ్యాఖ్యలు ఎన్నదగినవి. భార్యా బాధితులకు ఊరటనిచ్చేవి కూడా. తన భర్త సంపదకు తగినట్లుగా తనకు భరణం ఇప్పించాలంటూ కేసు వేసిన ఓ గృహిణిని సర్వోన్నత న్యాయస్థానం మందలిస్తూ, ఒకవేళ విడాకులు తీసుకున్నాక భర్త ఆర్థిక పరిస్థితి దిగజారితే బాధ్యత తీసుకుంటారా? అని ప్రశ్నించడం సహేతుకమే. భర్త, అత్తింటివారినుంచి డబ్బు వసూలు చేయాలన్న లక్ష్యంతోనే ఇలాంటి తీవ్రమైన ఆరోపణలతో కేసులు పెడుతున్నారని కూడా ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించడం గమనార్హం. మనోవర్తి అనేది రాజ్యాంగపరంగా సంక్రమించిన హక్కే కాదు, మానవ హక్కుల్లో అది ఒక భాగమని గతంలోనూ సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక వివాహ చట్టం, హిందూ వివాహ చట్టం, నేర న్యాయస్మృతి వంటివి మనోవర్తికి సంబంధించిన అంశాలను వివరిస్తున్నాయి. ఈ చట్టాలలోని లొసుగులను ఆధారం చేసుకుని భర్తనుంచి ఎక్కువ డబ్బు గుంజాలనుకునే మహిళలకు తాజా తీర్పు చెంపపెట్టులాంటిదే. గృహహింస నిరోధక చట్టమూ ఇలాంటి ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. తమను రాచిరంపాన పెట్టే భర్తలనుంచి, అత్తమామలనుంచి గృహిణులకు రక్షణ కల్పించే ఉద్దేశంతో 2005లో అమలులోకి వచ్చిన ఈ చట్టం కొందరు మహిళలకు పెట్టనికోటలా మారింది. అత్తమామల్ని, భర్తనూ వేధించేందుకు ఈ చట్టం కొందరికి ఆయుధంగా మారుతోందని పలు సందర్భాల్లో న్యాయస్థానాలు ఆందోళన వ్యక్తం చేశాయి. వివాహిత స్త్రీలకు గృహహింస నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన సెక్షన్ 498ఎ దుర్వినియోగమవుతోందంటూ గతంలో కలకత్తా హైకోర్టు వ్యాఖ్యానించింది. భర్తతో విభేదించిన మహిళలు అతని తరపు బంధువులందరినీ నిందితులుగా చూపుతున్నారంటూ బాంబే హైకోర్టు ఒక సందర్భంలో అసహనం వ్యక్తం చేసింది. మరో కేసులో అలహాబాద్ హైకోర్టు తీర్పు చెబుతూ పెళ్లికి సంబంధించిన ప్రతి కేసునూ వరకట్న వేధింపుల ఆరోపణలతో పెద్దదిగా చూపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ పేర్కొంది. అంతెందుకు, బెంగళూరుకు చెందిన ఓ టెకీ ఆత్మహత్య ఇటీవల దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చనిపోయేముందు 80 నిమిషాల సేపు ఆయన చిత్రీకరించిన వీడియోలోనూ, 40 పేజీల సుదీర్ఘ లేఖలోనూ తన భార్య పెడుతున్న చిత్రహింసల గురించి వివరించిన తీరు మానవతావాదుల హృదయాలను ద్రవీభవింపజేసిందంటే అతిశయోక్తి కాదు. ఈ కేసు విషయంలో సుప్రీం కోర్టు%%% వరకట్నం వేధింపుల చట్టాలు దుర్వినియోగమవుతున్నాయనీ, ఇలాంటి కేసుల విచారణలో జాగ్రత్తగా వ్యవహరించాలని న్యాయస్థానాలకు హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సందర్భంలో విడాకుల తర్వాత భార్యకు ఎంత భరణం ఇవ్వాలో లెక్కించేందుకు ఎనిమిది అంశాలతో మార్గదర్శక సూత్రాలను కూడా జారీ చేసింది. ఒకప్పుడు ఉద్యోగం పురుష లక్షణం అనేవారు. ఇప్పుడు ఆ నానుడికి కాలం చెల్లింది. గతంలో వంటింటి కుందేళ్లుగా ఉన్న మహిళలు ఇప్పుడు పురుషులతో సమానంగా విద్య, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. పురుషాధిక్య ప్రపంచపు కోటలను బద్దలు కొట్టి అన్ని రంగాలలోనూ దూసుకుపోతున్నారు. మంచిదే, అయితే, కాపురాన్ని ముందుకు నడిపించేవి దంపతులు మధ్య ప్రేమాభిమానాలు, ఆప్యాయతానురాగాలే తప్ప, ఒకరిపై ఒకరు చూపే ఆధిపత్య ధోరణులు ఎంతమాత్రం కాదు. పవిత్రమైన హిందూ వివాహ వ్యవస్థ ఇటీవల పలుమార్లు కాలపరీక్షకు లోనవుతోంది. వివాహంపైనా, జీవితంపైనా సరైన అవగాహన లేని దంపతులు చిన్నాచితకా వివాదాలను కూడా భూతద్దంలోంచి చూస్తూ విడాకుల కోసం కోర్టుకు ఎక్కుతున్నారు. ఒకప్పుడు కాపురాల్లో కలతలు రేగితే పెద్దలు జోక్యం చేసుకుని సర్దిచెప్పేవారు. ఇప్పుడు పరిస్థితిలో మార్పు వచ్చింది. పిల్లలు విడాకులు తీసుకోవాలనుకుంటే సర్దిచెప్పడం అలా ఉంచి, పెద్దలే దగ్గరుండి విడాకులు ఇప్పించే పరిస్థితులు దాపురించాయి. మరోవైపు, వివాహ వ్యవస్థ ఒడిదుడుకులకు లోనవుతున్న విషయాన్ని గమనిస్తున్న యువతీయువకులు పెళ్లిని కాదని, సహజీవనం వైపు మొగ్గుచూపుతున్నారు. దీని వల్ల భారతీయ వివాహ వ్యవస్థ ఉనికే ప్రమాదంలో పడుతోంది. గృహి హింస, మనోవర్తి చట్టాలు దుర్వినియోగమవుతున్నంత మాత్రాన వాటిని రద్దు చేయాలనే వాదనలు ఎంతమాత్రం సహేతుకం కాదు. ఇప్పటికీ సమాజంలో మహిళలపట్ల వివక్ష కొనసాగుతూనే ఉంది. గృహహింసకు లోనవుతూనే ఉన్నారు. కాబట్టి, వారికి రక్షణగా రూపొందిన చట్టాలలోని లొసుగులను పరిహరించే ప్రయత్నం జరగాలి. వాటిని ఆసరా చేసుకుని భర్తలను, అత్తమామలను వేధించాలనుకునే మహిళల భరతం పట్టేలా చట్టాలను పటుతరంగా రూపొందించాలి. లేనిపక్షంలో పవిత్రమైన వివాహ వ్యవస్థ నాశనమయ్యే ప్రమాదం లేకపోలేదు.

# గురువారం షిరిడీ సాయిబాబును ఇలా పూజించి చూడండి..

# అనుగ్రహంతో కష్ట, నష్టాలు దూరం అవుతాయి..

షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు.గురువారం సాయిబాబా ఆరాధనకు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. అందుకే సాయిబాబాను విశ్వసించే వారు ఆయనను పూజలతో పూజించడమే కాకుండా ఆయన ఆశీస్సులు పొందేందుకు ఉపవాసం కూడా ఉంటారు. సాయిబాబాను హృదయపూర్వకంగా ఆరాధిస్తే తన భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తాడని విశ్వాసం. ఎవరైనా షిర్డీ సాయిబాబాను మనస్ఫూర్తిగా ఆరాధిస్తే, ఆయనను స్మరిస్తే, సాయిబాబా తమ జీవితంలో ఆనందాన్ని నింపుతాడని నమ్మకం. గురువారం రోజున చేసే పూజ విధానం .. ప్రాముఖ్యతను ఈ రోజు తెలుసుకుందాం.షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు. విశ్వాసాల ప్రకారం, సాయిబాబా తనను పూర్తి విశ్వాసంతో పూజించే భక్తులకు ఎటువంటి కష్టము ఎదురైనా వాటిని తొలగిస్తాడని విశ్వాసం.



### సాయి పూజ విధానం

సాయిని పూజించాలంటే ముందుగా గురువారం బ్రహ్మ ముహూర్తంలో మేల్కొని.. అభ్యంగ స్నానమాచరించాలి.

వాస్తు శాస్త్రం ప్రకారం ఇల్లు ఎలా ఉండాలి, ఏ దిశలో ఏమి ఉండాలి? పూర్తి వివరాలు మీ కోసం..

స్నానం చేసిన తర్వాత సాయిబాబాను ధ్యానించాలి. గురువారం ఉపవాస దీక్షను చేపట్టాలి.

శరీరం, మనస్సు స్వచ్ఛంగా ఉండేలా చూసుకుని సాయిబాబా విగ్రహం లేదా చిత్రపటం ప్రతిష్ఠించి.. దానిపై గంగాజలం చల్లండి. విగ్రహంపై పసుపు రంగు వస్త్రాన్ని ఖచ్చితంగా ఉంచాలి. సాయిబాబా విగ్రహానికి కుంకుమ, పూలు, అక్షతలు కూడా సమర్పించాలి.

పళ్ళెంలో అగరబత్తులు, నెయ్యి వేసి సాయిబాబాకు హారతినివ్వాలి.

ముఖ్యంగా విగ్రహానికి పసుపు పుష్పాలను సమర్పించండి. అనంతరం అక్షత, పసుపు పువ్వులను చేతిలోకి తీసుకుని బాబా కథను వినండి.

సాయిబాబా పూజకు పసుపు రంగు శుభప్రదంగా పరిగణించబడుతుంది. అందుకే బాబాకు పసుపు మిఠాయిలను మాత్రమే సమర్పించండి.

పూజ అనంతరం నైవేద్యం పెట్టిన మిఠాయి ప్రసాదాన్ని అందరికీ పంచండి. మీరు దానం చేయగలిగితే, మీ సామర్థ్యం మేరకు ఆపన్నులకు దానం చేయండి.

సాయిబాబా ఉపవాసం ఎప్పుడు ఆచరిస్తారు?

సాయిబాబా వ్రతాన్ని ఆచరించడానికి గురువారం అత్యంత విశిష్టత కలిగిన రోజు. బాబా భక్తులు ఈ రోజున ఉపవాసం ప్రారంభించి నియమ నిబంధనల ప్రకారం పూజలు చేయాలి. కనీసం 9 గురువారాలు ఉపవాసం పాటించాలి. ఉపవాస సమయంలో పండ్లు తినడం మంచిది. ఉపవాసం ప్రారంభించేటప్పుడు 5, 7, 9, 11 లేదా 21 వారాలు ఉపవాసం ఉంటానని చెప్పాలి. గురువారం రోజున ఉపవాసం ఉన్నవారు ఈ రోజున పేదలకు ఆహారాన్ని అందించాలి. శక్తిమేరకు దానం చేయాలి. పేదలకు సేవ చేసిన వారి పట్ల సాయిబాబా చాలా సంతోషిస్తారు.

సాయిబాబా ఉపవాసం చేసే విధానం

గురువారం సాయిబాబా ఉపవాసం దీక్ష సంకల్పించాలి. బాబాను నిర్మల హృదయంతో పూజిస్తేనే గురువారం వ్రతం చేసిన ఫలితం లభిస్తుంది.చిన్నపిల్లలు, వృద్ధులు లేదా స్త్రీలు ఎవరైనా సరే ఉపవాసాన్ని ఆచరించవచ్చు కానీ ఉపవాసాల సంఖ్య 9 గురువారాలు ఉండాలి.బాబా ఉపవాస సమయంలో మనశ్శాంతి కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఇతరులపై పగ పెంచుకోకుండా ప్రయత్నించండి.లేకపోతే పూజ ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

కఠిన ఉపవాస దీక్ష బాబా మెచ్చరు. కనుక మీ సామర్థ్యాన్ని బట్టి ఈ ఉపవాసాన్ని పాటించవచ్చు. ఒక పూట భోజనం లేదా పండ్లు, అల్పాహారం కూడా తీసుకోవచ్చు.

ఏవైనా అనుకోని కారణాల వల్ల మీరు గురువారం ఉపవాసం మిస్ అయితే లేదా అలా చేయలేకపోతే.. ఆ గురువారం లెక్కించవద్దు. నెక్ట్స్ గురువారం ఉపవాసం కొనసాగించండి.

ఉపవాస సమయంలో సాయిబాబాకు ప్రసాదం సమర్పించిన తర్వాత, దానిని ఇతరులకు పంచాలి.స్త్రీలు ఉపవాస సమయంలో రుతుక్రమం మొదలైన సమస్యలను ఎదుర్కొంటే లేదా కొన్ని కారణాల వల్ల ఉపవాసం చేయలేకపోతే, వారు ఇతర గురువారాల్లో కూడా ఉపవాసం ఉండవచ్చు.

బాబా ఉపవాసం చేస్తున్న సమయంలో బాబా సచ్చరిత వంటి పుస్తకాలను 5, 11 లేదా 21 పుస్తకాలను బంధువులకు లేదా పొరుగువారికి ఇవ్వవచ్చు. ఇలా చేయడం వలన ఉద్యాపనను పూర్తి అవుతుంది.

ఆఖరి రోజున ఉపవాస సమయంలో ఉపవాసం ఉండే వ్యక్తి పేదలకు అన్నదానం చేయాలి.


ఉపవాస సమయంలో సాయిబాబా ఆలయాన్ని సందర్శించి దీపం వెలిగించండి.


ఉపవాస సమయంలో మీరు టీ, పండ్లు మొదలైన వాటిని కూడా తీసుకోవచ్చు.

సాయి వ్రతం సమయంలో చేయకూడని తప్పులుసాయిబాబాకు ఉపవాస చేసే సమయంలో ఎవరితోనూ అనుచితంగా ప్రవర్తించకండి.సాయిబాబాను పూజించేటప్పుడు గొప్పను ప్రదర్శించవద్దు.

# బద్రినాథ్ రహస్యాలేంటో తెలుసా... ఈ గుడిని

# 6 నెలల పాటు ఎందుకని మూసేస్తారంటే...





హిందూ మతాన్ని విశ్వసించే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక్కసారైనా ఛార్‌థామ్ యాత్రను చేయాలని కోరుకుంటారు. ఇప్పటికే ఏప్రిల్ మాసంలో ఈ యాత్రకు వేలాది మంది భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ చార్‌థామ్ యాత్రలోని పవిత్ర పుణ్యక్షేత్రాలలో బద్రినాథ్ ఒకటి. హిందూ పురాణాల ప్రకారం, శ్రీ మహా విష్ణువుకు సంబంధించిన ప్రధాన ప్రదేశం. బద్రినాథ్ విష్ణువుకు సంబంధించిన 24 అవతారాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇందులో నర, నారాయణు బ్నుషులే నివాసం ఉండేవారు. హిందూ మత విశ్వాసాల ప్రకారం, నారాయణుడు ఈ ప్రాంతంలో నరునితో కలిసి తపస్సు చేశాడు. ఇదిలా ఉండగా బద్రినాథ్ ఆలయానికి సంబంధించిన ఎన్నో విశేషాలు.. వింతలు..రహస్యాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం...

### మూడు ప్రధాన ద్వారాలు తెరచుకోవాలంటే...

ఈ ఏడాది బద్రినాథ్ ఆలయ తలుపులు 27 ఏప్రిల్ 2023న తెరవనున్నారు. సాధారణంగా ఏ గుడి తలుపులైనా తాళపు చెవితో తెరుస్తారు. కానీ బద్రినాథ్ ఆలయ తలుపులు మాత్రం మూడు తాళాల ద్వారా తెరవబడుతుంది. ఇందులో మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. ఈ మూడు కీలు ముగ్గురు వేర్వేరు వ్యక్తుల దగ్గర ఉంటాయి. స్థానికుల సమాచారం మేరకు.. ఒక తాళపు చెవి తెహ్రీ రాజ్ కుటుంబ పూజారి దగ్గర ఉంటుంది. మరో కీ బద్రినాథ్ ధామ్ మెహతార్ వద్ద ఉంటుంది. ఇంకో తాళపు చెవి హక్ భండారీ ప్రజల దగ్గర ఉంటుంది. ఈ గుడి తలుపులను కేవలం ఒక తాళపు చెవితో తెరవలేరు. మూడు తాళపు చెవులు ఉంటేనే ఈ బద్రినాథ్ ఆలయ తలుపులు తెరచుకుంటాయి.

### నెయ్యి చెక్కు చెదరకుండా ఉంటే...

బద్రినాథ్ ఆలయ తలుపులు మూసివేయడానికి ముందు శ్రీ మహా విష్ణువు విగ్రహానికి నెయ్యి పూస్తారు. అనంతరం ఆరు నెలల తర్వాత ఈ ఆలయ తలుపు తెరిచినప్పుడు పండితులు మాత్రమే ముందుగా గుడిలోకి ప్రవేశిస్తారు. అప్పుడు విగ్రహానికి పూసిన నెయ్యి చెక్కు చెదరకుండా ఉండిపోతే దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్ముతారు. మరోవైపు నెయ్యి తక్కువగా లేదా పొడిగా ఉంటే దేశంలో అధిక వర్షపాతం సంభవిస్తుందనడానికి సంకేతంగా భావిస్తారు.ప్రతి సంవత్సరం బద్రినాథ్ ఆలయంతో సహా కేధారనాథ్, గంగోత్రి, యమునోత్రి ఆలయాల తలుపులు ఆరు నెలల పాటు భక్తుల దర్శనానికి నోచుకోకుండా మూసివేయబడతాయి. హిందూ మత విశ్వాసాల ప్రకారం, బద్రీనాథ్ విశ్వంలోని ఎనిమిదో వైకుంఠంగా పిలువబడుతుంది. ఇక్కడ శ్రీ మాహా విష్ణువు 6 నెలలు నిద్రపోతారు. మరో నెలలు మాత్రమే మేల్కొని ఉంటారు. అంతేకాదు శీతాకాలంలో విపరీతంగా మంచు కురవడం వల్ల ఈ ఆలయ తలుపులు మూసివేయబడతాయి.బద్రినాథ్ ఆలయం ఉత్తరాంచల్‌లోని అలకానంద నది ఒడ్డున నర, నారాయణ అనే రెండు పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ నర-నారాయణ విగ్రహాల్ని పూజిస్తారు. ఈ ఆలయంలో శ్రీ హరి విగ్రహం చతుర్భుజ ధ్యానంలో కూర్చున్న శాలిగ్రామ రాతితో చేయబడింది.

# నిర్వచనీయమైన అనుభూతిని పంచే

# పాపికొండల విహారయాత్ర మళ్లీ మొదలు: పూర్తి వివరాలివే!






అందమైన పాపికొండల మధ్య బోటు ప్రయాణం ఓ అనిర్వచనీయమైన అనుభూతిని మిగిలిస్తుంది. చుట్టూ ఎత్తయిన పర్వతాలు, మధ్యలో పరవళ్లు తొక్కే గోదారిపై బోటులో షికారు చేయడం..జీవితాంతం గుర్తుండిపోయేలా చిరస్మరణీయమైన తీపి గుర్తులను అందిస్తుంది. తూర్పు కనుమల్లోని దట్టమైన అడవులతో నిండిన పాపికొండల మధ్య బోటు ప్రయాణం చేయడానికి ఉవ్విళ్లూరుతుంటారు ప్రకృతి ప్రేమికులు. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల మధ్య సుమారు 40 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ పాపికొండల బోటు ప్రయాణాన్ని ఏపీ ప్రభుత్వం పునరుద్ధరించింది. రాజమహేంద్రవరం నుంచి రాజమహేంద్రవరం నుంచి పాపికొండల విహార యాత్ర మొదలవుతుంది. దేవిపట్నం మండలంలోని పోశమ్మగండి గుడి వరకు రోడ్డు మార్గంలో సాగుతుంది. అక్కడినుండి లాంచిల్లో పూడిపల్లి, సిరివాక, కొల్లూరు మీదుగా పేరంటాలపల్లి ఈశ్వరాలయం వరకు సాగుతుంది. ఈ యాత్రలో గోదావరి చాలా తక్కువ వెడల్పుతో ప్రవహిస్తుంటుంది. దేవీపట్నం మండలంలోని కచ్చులూరు వద్ద లాంచీ ప్రమాదానికి గురి కావడం, సుమారు 50 మందికి పైగా ప్రయాణకులు జలసమాధి కావడంతో దీన్ని నిలిపివేసింది ప్రభుత్వం. ఆ తరువాత కరోనా వైరస్ పరిస్థితులు తలెత్తడంతో దీని పునరుద్ధరణలో జాప్యం చోటు చేసుకుంది. ఏపీలో ముందస్తు ఎన్నికలు - తేల్చేసిన సజ్జల..!!

11 బోట్లు అందుబాటులో.. మొత్తంగా పాపికొండల విహార యాత్ర కోసం ఏపీ ప్రభుత్వం 11 బోట్లకు అనుమతి ఇచ్చింది. వాటిలో రెండు పర్యాటక సంస్థ ఆధీనంలో నడిచేవి. మిగిలిన తొమ్మిది లాంచీలను ప్రైవేటు ఆపరేటర్లు నడిపిస్తున్నారు. 2019లో సంభవించిన బోటు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం అనేక కట్టుదిట్టమైన చర్యలను చేపట్టింది. పర్యాటకులు వాటిని తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. లైఫ్ జాకెట్ ధరించాలి. కరోనా వైరస్ ప్రొటోకాల్స్‌ను పాటించాలి. ఇదివరకటి నిబంధనలతో పోల్చితే.. ఈ సారి అనేక మార్పులు చేశారు అధికారులు. గత అనుభవాల నేపథ్యంలో- ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అమరావతిపై హైకోర్టులో మరో ట్విస్ట్? జగన్ సర్కార్ ముందు కీలక ప్రశ్న..! టికెట్ ధర.. పాపికొండల విహార యాత్రకు అధికారులు 1,250 రూపాయలను టికెట్ ధరగా నిర్ధారించారు. ఒక్కో పర్యాటకుడి రానుపోను ఛార్జీలు, నివాసం, భోజన వసతిని ఇందులోనే వసూలు చేస్తారు. ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా టికెట్లను బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా టికెట్ బుకింగ్ సౌకర్యం ఏపీ పర్యాటక సంస్థకు చెందిన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.
ఈ వెబ్‌సైట్ అడ్రస్.. ఆఫ్‌లైన్ ద్వారా టికెట్లను పర్యాటక కేంద్రాల కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయవచ్చు. తిరుమలలో అత్యాధునిక టెక్నాలజీతో పటిష్టమైన ఆక్టోపస్ పోలీసు దళం ! పైలెట్ బోటు ఏర్పాటు.. ఎప్పుడూ లేనివిధంగా ఈ సారి కొత్తగా పైలెట్ బోటును ఏర్పాటు చేశారు అధికారులు. పైలెట్ బోటు ముందుగా వెళ్తుంది. పర్యాటకుల లాంచీలు దాన్ని అనుసరించాల్సి ఉంటుంది. పర్యాటకుల రక్షణ కోసం అయిదు చోట్ల కంట్రోల్‌రూమ్‌లను అందుబాటుకి తీసుకొచ్చింది. రెవెన్యూ, పోలీసు, పర్యాటక, జలవనరుల శాఖ సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్‌లల్లో అందుబాటులో ఉంటారు. వాటి పర్యవేక్షణ బాధ్యతను స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌కు అప్పగించారు.
పైలెట్ బోటులో.. పర్యాటకుల బోట్లకు చుక్కానిలా ఉండే పైలెట్ బోటులో గజ ఈతగాళ్లతో కూడిన రెస్క్యూ టీమ్ అందుబాటులో ఉంటుంది. ఏదైనా అనుకోని ప్రమాదం ఎదురైతే.. పర్యాటకులను తక్షణమే కాపాడటానికి అవసరమైన తాళ్లు, అదనపు లైఫ్ జాకెట్లు, ఆక్సిజన్ వంటివి అందుబాటులో ఉంటాయి. తొలుత ఈ రెస్క్యూ టీమ్‌తో కూడిన పైలెట్ బోటు బయలుదేరాలి. దాన్ని పర్యాటకుల బోట్లు అనుసరించాల్సి ఉంటుంది. చివరన ఎస్కార్ట్ బోటులో శాటిలైట్ ఫోన్ కూడా అందుబాటులో ఉంటుంది. పైలెట్, ఎస్కార్ట్ బోటు లేనిదే పర్యాటకుల లాంచీలను తీసుకెళ్లడం నిషేధం.

# నదిలో హైలెస్సో హైలెస్సా.. సోమశిల నుంచి

# శ్రీశైలం వరకు బోటు షికారు.. సూపర్ అంటే సూపర్..

**సోమశిలనుంచి శ్రీశైలం పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నదిఅందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు.సోమశిల పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నది అందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు .నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.**





నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.


శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల - శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.
శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల - శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.
శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది



ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.
పర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.దపర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.
సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.7/ 9 సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి.

# పర్యాటకులూ! బ్యాక్ ప్యాక్ సర్దుకోండి.. సియాచిన్ గ్లేసియర్ పిలుస్తోంది!






సియాచిన్ గ్లేసియర్. పర్యాటకులు, పర్వాతారోహల స్వర్గధామం. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించినా సరే.. సియాచిన్ గ్లేసియర్ అంచులను ముద్దాడాలని కలలు కంటుంటారు. ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధ భూమిగా దీన్ని పరిగణిస్తుంటారు. ఒకవైపు చైనా, మరోవైపు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం ఇది. వ్యూహాత్మకంగా భారత సైన్యానికి అత్యంత కీలకమైనది కూడా. కార్గిల్ యుద్ధ సమయంలో సియాచన్ గ్లేసియర్ పాత్ర చాలా ఉంది. ఆకాశాన్నంటే హిమాలయ పర్వత పంక్తుల మధ్య ఉండే ఈ ప్రాంతంలో కొద్దిరోజుల కిందటే సుమారు 130 టన్నుల చెత్తను ఏరివేశారు జవాన్లు. ఎంత అందమైనదో..అంతే ప్రమాదకరమైనది.. ఎంత అందమైనదో.. అంతే ప్రమాదకరమైనది కూడా. ఎందుకంటే- తరచూ ఇక్కడ మంచు తుఫాన్లు సంభవిస్తుంటాయి. గంటకోసారి వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటుంటాయి. ఏదో మట్టి పెళ్లల తరహాలో మంచు చరియలు విరిగి పడుతుంటాయి. దీన్నే అవలాంచ్ అంటుంటారు. అలాంటి సియాచిన్ గ్లేసియర్.. పర్వతారోహకులు, సాహస యాత్రికులు, పర్యాటకులకు రారమ్మని పిలుస్తోంది. సియాచిన్ గ్లేసియర్ లో పర్యాటకులకు అనుమతి ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని కల్పించడానికి ఉద్దేశించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడం, ఆ రాష్ట్రాన్ని రెండుగా విభజించి కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించిన తరువాత.. అభివృద్ధిపై దృష్టి సారించింది కేంద్ర ప్రభుత్వం. పారిశ్రామికంగా, మౌలిక సదుపాయాల కల్పన పరంగా పెద్దగా సౌకర్యాలు లేని జమ్మూ కాశ్మీర్ కు పర్యాటక రంగం ఒక్కటే ప్రధాన ఆదాయ వనరు. అందుకే- ఆ రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే.. సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించడానికి పర్యాటకులకు అనుమతి ఇచ్చిందని అంటున్నారు.ఆ ఘనత కేసీఆర్‌దే: సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు లడక్ కు పర్యాటకుల తాకిడి.. సియాచిన్ గ్లేసియర్ ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరవడం వల్ల లడక్ భారీగా లబ్ది పొందుతుంది. ఈ ప్రాంతానికి చేరుకోవాలంటే లడక్ గుండా రాకపోకలను సాగించాల్సి ఉంటుంది. ఫలితంగా- అక్కడ రోడ్లు, హొటళ్లు, పర్యాటక రంగానితో ముడిపడి ఉన్న మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి ఎత్తయిన కుమార్ పోస్ట్ వరకూ వెళ్లడానికి కేంద్రం ప్రభుత్వం పర్యాటకులకు అనుమతి ఇచ్చింది. ఎప్పటి నుంచో సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించాలని భావిస్తోన్న పర్యాటకులకు ఈ నిర్ణయం ఓ వరంలా మారింది. ఏపీలో ముందస్తు ఎన్నికలు - తేల్చేసిన సజ్జల..!! ఎంపిక చేసిన జర్నలిస్టులు, కొందరు కూలీలకు మాత్రమే ఇప్పటిదాకా ఛాన్స్ ఇప్పటిదాకా సియాచిన్ గ్లేసియర్ ను స్థానికులు కూడా సందర్శించలేదంటే ఆశ్చర్యం వేస్తుంది. లడక్ గానీ, చుట్టు పక్కల గ్రామాల వారు గానీ సియాచిన్ ప్రాంతాన్ని సందర్శించలేదు. కారణం- ఆర్మీ. రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులను పంచుకుంటున్న ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలో ఉంచుకుంది సైన్యం. సాధారణ ప్రజలకు కూడా ఇక్కడికి రాకపోకలు కల్పించే అవకాశం ఇవ్వలేదు. సైన్యానికి అవసరమైన సామాగ్రిని చేరవేయడానికి ఎంపిక చేసిన కొందరు కూలీలు, ఆర్మీ సన్నాహకాలను కవర్ చేయడానికి కొందరు జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఇక ఎవ్వరైనా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.

# వేగం... ఓ వ్యసనం! వీడితేనే... పదిలం!!

**చేతిలో స్టీరింగ్... కాలి కింద యాక్సిలేటర్... నరాల్లోకి మైకం మత్తులా కమ్మేస్తుంది... రోడ్డుపై వాహనం వందమైళ్ల వేగంతో దూసుకెళ్తుంది... ఆ అంతులేని వేగం అదుపు తప్పినవేళ... కారు, బైక్ తలకిందులవుతుంది... దేన్నైనా బలంగా ఢీకొడుతుంది... పడుచు ప్రాయానికి నూరేళ్లు నిండుతాయి... ఒకటా.. రెండా.. ఎక్కడో ఒకచోట నిత్యం ఇలాంటి ఘోరాలు జరుగుతూనే ఉన్నాయి... అయినా కుర్రకారు వాటి నుంచి పాఠాలు నేర్వరే! ఇంతకీ వీళ్లిలా రెచ్చిపోతూ కన్నవాళ్లకు గర్భశోకం మిగల్చడానికి దారితీసే కారణాలేంటి? యువతని ప్రమాదాలవైపు డ్రైవ్ చేసే అంశాలేంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? మానసిక నిపుణులతో చర్చించాం. వారిచ్చిన సలహాలు.. అభిప్రాయాలు ఇవిగో.**

బైక్‌పై వేగంగా వెళ్తూ అదుపుతప్పి ఇద్దరు బీటెక్ కుర్రాళ్లు మృత్యువాత గుండెను మెలిపెట్టే ఇలాంటి సంఘటనలు రోజూ చూస్తున్నాం, వింటున్నాం. యువతకి థ్రిల్ కలిగించే వేగం ఎన్నో ప్రాణాల్ని కబళిస్తూనే ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రతి నాలుగు మరణాల్లో ఒకటి రోడ్డు ప్రమాదాల కారణంగానే సంభవిస్తోంది. అందులోనూ 15నుంచి 30 ఏళ్ల వయసువారే అత్యధికులవడం విషాదం. భారత్‌లో అయితే రోడ్డుప్రమాదం కారణంగా ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు చనిపోతున్నారు. అసలే కుర్రతనం... ఆపై యవ్వనాన్ని కవ్వించేలా క్షణాల్లో వంద కిమీల వేగం అందుకునే అత్యాధునిక కార్లు, బైక్‌లు. థ్రిల్, ఉత్సుకత, సాహసం పేరేదైతేనేం... దూసుకెళ్లడం షురూ. వంద కిలోమీటర్ల వేగంతో వెళ్తూ సడెన్‌గా బ్రేక్ కొట్టడం, సైడ్ పార్కింగ్ రాడ్‌ని రోడ్డుకి రాపాడిస్తూ నిప్పురవ్వలు రాజేయడం, అర్ధరాత్రి రేసింగ్‌లు... మద్యం, మత్తుపదార్థాలు తీసుకొని రోడ్డెక్కడాలు. వీటిలో అంతులేని ఆనందం వెతుక్కోవాలని చూస్తున్నారే తప్ప క్షణం ఏమరపాటులో పరలోకం చేరతామనే ప్రమాదాన్ని గుర్తించలేకపోతున్నారు యువత.



**స్టీరింగ్ ముందు :** ద్విచక్రవాహనం ఎక్కిన, స్టీరింగ్ పట్టుకున్న ప్రతి ఒక్కరూ ప్రమాదానికి గురవుతారా? వందమైళ్ల వేగంతో దూసుకెళ్తారా? 'కానేకాదు కాదు.. ఇంపల్సివ్ నేచర్ (దుందుడుకు స్వభావం) ఉన్నవారు మాత్రమే ఈ తరహా దుస్సాహసానికి ఒడిగట్టి ప్రమాదాల బారిన పడతారు' అంటారు సైకాలజిస్టు డా.టీఎస్‌రావు. వాళ్లకు ముందూ వెనకా ఆలోచన ఉండదు. వాహనం వేగంగా నడిపితే ఒకరకమైన థ్రిల్‌కి గురవుతారు. తర్వాత పరిణామాల గురించి అస్సలు ఆలోచించరు. సహజంగా మనిషిలో ఆలోచనల మెదడు, భావోద్వేగాల మెదడు ఉంటుంది. ఫీలింగ్ బ్రెయిన్ పాళ్లు ఎక్కువగా ఉన్నవారు అత్యుత్సాహాన్ని మాత్రమే కోరుకుంటారు. దీనికితోడు మద్యం, మత్తుపదార్థాలు తీసుకుంటే మనసు, శరీరం రెండూ నియంత్రణ కోల్పోతాయి.

**ఎందుకిలా? :** 'తాగుడు, పేకాటలాగే ర్యాష్ డ్రైవింగ్ కూడా వ్యసనమే' అంటారు మరో మానసిక నిపుణురాలు గీతా చల్లా. ఈ వ్యసనానికి లోనైన వాళ్లలో భయం, భక్తి ఏమీ ఉండదు. కారు పోతే కొత్త కారు వస్తుంది. డబ్బుతో దేన్నైనా మేనేజ్ చేయొచ్చనే అతి ఆత్మవిశ్వాసం. దాంతో తాగి డ్రైవ్ చేయడం, పొద్దంతా నిద్రపోయి రాత్రుళ్లు జల్సాలు చేయడం.. స్పీడ్ డ్రైవింగ్, రేసింగ్‌లో పాల్గొనడం తప్పు కాదనే భ్రమలో ఉంటారు. ఒకవేళ ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి.. ప్రసార మాధ్యమాల్లో విపరీతమైన ప్రచారం జరిగినా వీళ్లలో చిన్నపాటి మార్పు రాదు అంటారు గీతా. వ్యక్తిగతంగా ఎలాంటి బరువు బాధ్యతలు లేకపోవడం.. కన్నవాళ్ల అతిగారాబం. ఇంకొందరు పిల్లలు నయానోభయానో తల్లిదండ్రులను ఒప్పించి కార్లు, బైక్ కొనేలా చేస్తుంటారు. డబ్బున్నవాళ్లే కాదు.. పేదవారిలో సైతం ఈ తరహా స్వభావం ఉన్న కుర్రకారు లేకపోలేదు. స్నేహితులు, సహాధ్యాయుల ప్రభావం వీరిపై బలంగా పనిచేస్తుంది. వాహనాల్ని వేగంగా నడిపిస్తేనే మజా అనుకుంటారు. స్పీడ్ డ్రైవింగ్ ఇష్టం లేకపోయినా స్నేహితుల ఒత్తిడికి తలొగ్గి వారితో జత కూడి ప్రాణాలు కోల్పోతున్నవారెందరో. 'యవ్వనంలో శారీరకంగా సంభవించే మార్పులు సైతం ఈ ధోరణికి కారణం అవుతాయి. శరీరంలోని కీలక హార్మోన్లలో ఎడ్రినలిన్ ఒకటి. దీన్నే 'ఫైట్ అఫ్ ఫ్లైట్ హార్మోన్' అంటారు. శరీరానికి ఉద్రేకం కలిగినపుడు ఈ హార్మోను విడుదలవుతుంది. కండరాలు బిగుసుకుంటాయి. రక్తప్రసరణ పెరుగుతుంది. శరీరం నొప్పులు నీరసం, బాధల్ని తాత్కాలికంగా విదుల్చుకుంటుంది. దీనివల్ల ఒక ప్రశాంతత, హాయి కలుగుతుంది.. ఈ హాయికి అలవాటుపడితే రాష్ డ్రైవింగ్ వ్యసనం ముదురుతుంది' అని మరో కోణం వివరిస్తారు టీఎస్ రావు.

**ఏం చేయాలి?**

ఒక ప్రమాదంలో ఒకరు చనిపోతే మొత్తం కుటుంబమే విషాదంలో మునిగిపోతుంది. పిల్లలపైనే ప్రాణాలు పెట్టుకున్న తల్లిదండ్రుల బాధైతే వర్ణనాతీతం. ఈ ప్రమాదాల్ని అరికట్టాలంటే ఏం చేయాలి? బాల్యం నుంచే పిల్లలకు డ్రైవింగ్, నిబంధనల పట్ల అవగాహన కల్పించాలి. 12 నుంచి 18 ఏళ్లు డ్రైవింగ్‌కి సరైన వయసు. తల్లిదండ్రులు, స్నేహితులు, గురువులు..వారిని ఉత్తమ చోదకులుగా తీర్చిదిద్దాలి. రవాణాశాఖ, పోలీసులు రోడ్డుభద్రతా వారోత్సవాలు, కౌన్సిలింగ్‌లు నిర్వహిస్తుంటారు. ఇలాంటివి పాఠాలుగా మార్చి తరగతి గదుల్లోనే బోధించాలి. ఎవరైనా ర్యాష్ డ్రైవింగ్ చేసినా, తాగి పట్టుబడ్డా ఇంకోసారలా చేయకుండా వారిలో పశ్చాత్తాపం కలిగేలా చేయాలి. వెబ్‌సైట్లలో, రోడ్డు కూడళ్లలో వారి ఫొటోలు పెడుతుండాలి. తప్పు చేస్తే శిక్ష వెంటనే అమలు చేయాలి. ఇంటికి చలానాలు పంపిస్తాం, తర్వాత చూస్తాం.. అంటే తప్పు చేసే వారిలో ఒకరకమైన నిర్లిప్తత, తేలికభావం వస్తుంది. సమ వయస్కులు, సినిమా తారలు.. సమాజంపై అత్యధిక ప్రభావం చూపిస్తారు. దుందుడుకు స్వభావం ఉన్నవాళ్లకు వీరితో పాఠాలు చెప్పించాలి. తాగితే రోడ్డుమీదకు రావొద్దు. రోడ్డుమీదికొచ్చినా వేగాన్ని నియంత్రించేలా కారు, బైక్ ఏర్పాట్లుండాలి. దానికన్నా ముందు వాహనం తాళంచెవి ఇచ్చేముందే కన్నవాళ్లు తమ పిల్లలు ఏం చేస్తున్నారో గమనించాలి. రాత్రి 11 నుంచి తెల్లవారు జామున 4 ప్రమాదాలు అత్యధికంగా జరిగే కాలం. అత్యవసరమైతే తప్ప ఈ సమయంలో వాహనాలు బయటికి తీయొద్దు. అతివేగం ఇష్టపడేవారు సాధ్యమైనంతగా వాటిని నడపకుండా దూరంగా ఉండాలి. స్పీడోమీటరుపై కుటుంబసభ్యుల ఫొటోలు అతికించుకోవాలి.

# గెలవడానికి... ఫెయిల్యూర్ సీవీ

డిగ్రీలు చేతికొచ్చింది మొదలు.. అర్హత, అనుభవాలతో చక్కని రెజ్యూమ్ క్రియేట్ చేసుకుంటారు. కానీ, మీరెప్పుడైనా ఫెయిల్యూర్ సీవీ (కర్యులమ్ వీటా) క్రియేట్ చేసుకున్నారా? 'ఏంటిది.. ఉద్యోగాల వేటలో ఉన్నప్పుడు శుభం పలకకుండా.. ఓటములతో కూడిన ఫెయిల్యూర్ సీవీ గురించి మాట్లాడతారేంటి?' అనేగా మీ సందేహం. అయితే, మీకు ఫెయిల్యూర్ సీవీ గురించి తెలియదన్నమాట. ఇప్పటికైనా తెలుసుకుని రాసేయండి. చేజిక్కించుకోవాల్సిన మరెన్నో విజయాలకు ఈ సీవీ దారి చూపిస్తుంది. ఈ ఫెయిల్యూర్ సీవీ మీ కోసం మీరు రాసుకునేది. ఒకటి రెండు పేజీల రెజ్యూమ్ మీ కెరీర్‌కి ముందు మాట అయితే.. ఫెయిల్యూర్ సీవీ మిమ్మల్ని మీరు తర్కించుకుని రాసుకునే పుస్తకం అన్నమాట.

**ఎలా క్రియేట్ చేయాలి?**

రెజ్యూమ్‌లో అర్హతలు, వర్క్ ఎక్స్‌పీరియన్స్, మీకు ఉన్న అదనపు అర్హతల గురించి చూడ చక్కగా రాస్తారు. అది చదివిన వారు మీరు రాసిన వాక్యాల మధ్యే ఆలోచించొచ్చు. కానీ, మీకు తెలుసు రెజ్యూమ్ వెనుక జర్నీ గురించి. వాటికి అక్షర రూపం ఇస్తే మీ ఫెయిల్యూర్ సీవీ రూపుదిద్దుకుంటుంది. మీకు ఇంజినీరింగ్‌లో 70 శాతమే ఎందుకు వచ్చింది? ఏడాదిగా ఉద్యోగాల వేటలో ఉన్నా ఎందుకు ఉద్యోగం సాధించలేకపోతున్నారు? ఇంటర్వ్యూల్లో అడిగే ప్రశ్నలకు ఎందుకు తడబడుతున్నారు? లోపం ఎక్కడుంది?.. లాంటి ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే మీకు ఫెయిల్యూర్ సీవీ ఉండాల్సిందే. కాస్త ఓపికతో మీ లోపాల్ని గ్రహించి రాసుకోండి. ఇతరులకు సమర్పించే పత్రం కాదు. మీకు మీరు ఇచ్చుకొనే ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇది. నిజాయితీగా నిశిత పరిశీలనతో రాసుకోండి. మీ పరాజయాలు, పరిధుల్ని రాసుకుని, వాటి పక్కనే మీలోని పాజిటివ్ అంశాల్ని జోడించండి. ఎక్కడ లోపం ఉందో విశ్లేషించండి. దీంతో ఉద్యోగాల వేటలో చేసిన తప్పులే మళ్లీ చేయడానికి ఆస్కారం ఉండదు.

**ఏం నేర్చుకోవాలి?**

ఇంటర్వ్యూకి డైనమిక్‌గా రెడీ అయ్యి వెళ్లడానికి ముందే మీరెంత వరకూ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారో తెలుసుకునేందుకు వీలుంటుంది. బలహీనతల్ని వెతికి పట్టుకునేందుకు రాసుకునే పత్రమే ఫెయిల్యూర్ సీవీ. పొందాలనుకునే ఉద్యోగం పట్ల మీరెంత నిబద్ధతతో ఉన్నారో ఇంటర్వ్యూ చేసేవారి కంటే ముందే మీకే తెలుస్తుంది. అంతేకాదు.. గతంలో మీరు చేసిన తప్పుల్ని ఒప్పుకొంటూ.. అవి పునరావృతం కాకుండా జాగ్రత్త పడొచ్చు. మీతో మీరు సెల్ఫ్‌చెక్ చేసుకోవడంతో.. గుర్తుంచుకోవాల్సిన అంశాలు మదిలో బలంగా నాటుకుంటాయి. అప్పటి వరకూ అత్యంత ఎక్కువ ఒత్తిడికి గురి చేసిన ఓటమిపై విజయం మీదవుతుంది.

అందుకో సమాధానమే!

ఇంటర్వ్యూల్లో మీరు సాధించిన విజయాలే కాదు. మీకు ఎదురైన ఓటముల గురించీ అడగొచ్చు. వాటిని మీరెలా స్వీకరిస్తారో తెలుసుకునే ప్రయత్నం చేస్తారు. అలాంటప్పుడు మీ నుంచి వచ్చే సమాధానంలో మానసికంగా మీరెంత బలమైన వ్యక్తో తెలుస్తుంది. మీ కంటూ ఓ ఫెయిల్యూర్ సీవీ ఉంటే.. తడుముకోరు. సూటిగా వారి కళ్లలోకి చూస్తూ సమాధానం చెబుతారు. మీరు చేపట్టిన ప్రాజెక్టు ఎందుకు సక్సెస్ కాలేదో వివరిస్తారు. చేసిన పొరపాట్ల నుంచి మీరేం నేర్చుకున్నారో ఆత్మవిశ్వాసంతో చెబుతారు. ఎదుటివారిని నిందించడం మానేసి మీరు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే బాగుండేదో వివరిస్తారు. దీంతో మీలోని నాయకత్వ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. అంతే.. యూ విల్ విన్.

**'రివ్యూ' రాయడమే**

ఓడిపోతున్నామంటే గెలవడానికి ప్రయత్నిస్తున్నట్టే. ఎప్పటికైనా గెలవాలంటే? ఎందుకు ఓడిపోతున్నామో తెలుసుకోవాలి. ఉదాహరణకు చదువుకి తగిన ఉద్యోగం చేయాలనేది మీ కోరిక. ఇంటర్వ్యూల్లో పదే పదే ఫెయిల్ అవుతున్నారంటే.. ఎక్కడో మీరు పసిగట్టలేని లోపం మిమ్మల్ని ఇంటర్వ్యూ గేటు దాటనివ్వడం లేదు. అప్పుడు నిత్యం మీరు ఫార్వర్డ్ చేసే రెజ్యూమ్‌తో పాటు 'సెల్ఫ్ రెజ్యూమ్' క్రియేట్ చేసుకోండి. అది మీ సినిమాకి మీరు రాసుకునే రివ్యూ అన్నమాట. నిజాయితీగా రాస్తే లోపాలు ఎక్కడున్నాయో తెలుస్తాయ్. ఒకవేళ మీ సెల్ఫ్ రెజ్యూమ్‌లో మీకు తప్పులు దొరకకుంటే.. అమ్మకో.. నాన్నకో ఫార్వర్డ్ చేయండి. లేదంటే.. మీ ప్రియ మిత్రులకు పంపండి. సూచనలు కోరండి.




# ఉదుకురక్తానికి గుండెపోటా?



యువత చాలావరకు ఎక్కువసేపు కూర్చొని ఉండే ఉద్యోగాలు చేస్తున్నది. అయితే ఎక్కువ సేపు కూర్చుని ఉండే యువతను వైద్యులు హెచ్చరిస్తున్నారు. రోజుకు 9 గంటలకు పైగా కూర్చుండే ఉద్యోగం గనుక చేస్తే తప్పనిసరిగా కొన్ని అలవాట్లు చేసుకోవాలని చెప్తున్నారు.

ఇటీవల నార్వేజియన్ స్పోర్ట్స్ స్కూల్‌కు చెందిన పరిశోధకులు ఓ అధ్యయనం నిర్వహించారు. ఇందులో కూర్చుని 9 గంటలు పనిచేసే వారికి గుండెపోటు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీరు కనీసం రోజుకు 30 నిమిషాలు వ్యాయామం చేయాలని పేర్కొన్నారు. గుండెకు మేలు చేసే ఆహారాన్ని తీసుకోవాలని చెబుతున్నారు. రోజుకు తొమ్మిది గంటలు పనిచేసే 36 వేల మంది యువతపై అధ్యయనం చేశారు. వీరిలో శారీరక శ్రమ చేయని వారి గుండె పనితీరు మందగించిందని పేర్కొన్నారు. ఎక్కువ సేపు కూర్చొని ఉండేవారు కచ్చితంగా ప్రతిరోజూ వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు.

# వాట్సాప్ థీమ్ మార్చుకోవచ్చు




రోజురోజుకూ కొత్త అప్‌డేట్స్‌తో యూజర్లను మరింత మెప్పిస్తున్నది వాట్సాప్. తాజాగా మరో సరికొత్త అప్‌డేట్ ఇవ్వనుంది. గ్రీన్ కలర్‌లో ఎప్పుడూ కనిపించే వాట్సాప్ కలర్‌ను ఈ ఫీచర్‌తో మార్చుకోవచ్చు.

ఇన్నాళ్లు వాట్సాప్‌లో వాల్‌పేపర్ మాత్రమే మార్చుకునే సదుపాయం ఉంది. దానికి బదులు ఇప్పుడు థీమ్ కూడా మార్చుకోవచ్చు. వాల్ పేపర్ మార్చుకుంటే చాటింగ్ డిస్‌ప్లే స్క్రీన్ మాత్రమే కనిపిస్తుంది. దీని కోసం ఫొటో అయినా కలర్ బ్యాక్‌గ్రౌండ్ అయినా పెట్టుకోవచ్చు. ఇప్పుడు థీమ్ చేంజ్ వస్తే థీమ్‌ను బట్టి ఐకాన్‌లలోనూ మార్పును గమనించవచ్చు. అంతేకాదు, దీంతోపాటు వాట్సాప్ స్టిక్కర్లను యాప్‌లోనే ఉండేలా.. అంటే ఈమోజీలలాగే వాడుకునేందుకు వీలుంది. ఇప్పటికే టెస్ట్ వెర్షన్‌లా గ్రీన్ కలర్ థీమ్‌ను విడుదల చేసింది వాట్సాప్.

స్పందనను బట్టి ఆండ్రాయిడ్ వెర్షన్లలోనూ అందించేందుకు కృషి చేస్తున్నది. సోషల్‌మీడియాకు అనుగుణంగా అప్‌డేట్ అవ్వాలనే ఉద్దేశంతో ఇలా థీమ్స్ మార్చుకునే సౌకర్యం కల్పిస్తున్నట్లు వాట్సాప్ వెల్లడించింది.

# పుష్పగిరిపై వింత




జరిగిన కథ : మాళవరాజ్యం శత్రువుల వశమైంది. రాజైన ధర్మపాలుని ఇద్దరు కుమారుల్లో పెద్దవాడు అదృష్టదీపుడు. గొల్లవారి వద్ద పెరిగినా, తన తెలివితేటలతో భారతావనిలోనే గొప్ప చక్రవర్తిగా పేరు గడించాడు. తన సోదరుణ్ని, తల్లిదండ్రులను కలుసుకునే క్రమంలో.. విదర్భ యువరాణిని గాంధర్వ వివాహం చేసుకున్నాడు. ఆ తరువాత పుష్పగిరిలో ఒక బ్రాహ్మణుని కలిశాడు. "అయ్యా! మాది కౌశాంబి. నేను మాళవ ప్రభువైన ధర్మపాలుని పురోహితుణ్ని. నేటికి సరిగ్గా పద్దెనిమిదేళ్ల కింద మా రాజ్యం శత్రువుల పరమైంది. మా రాజుగారు అప్పటినుంచి బందీగానే ఉన్నారు. మేమంతా పరదేశీయుల పాలనలో నానా అగచాట్లూ పడుతున్నాం. మీరు అచ్చంగా మా రాజుగారి పోలికలోనే ఉన్నారు. మీరెవరో తెలుసుకోవచ్చా?" అని ప్రశ్నించాడు బ్రాహ్మణుడు. అదృష్టదీపుడికి తానెవరో చక్కగా బోధపడింది. కానీ, ఆ విషయాన్ని బ్రాహ్మణుడితో పంచుకోలేదు. మాళవదేశం గురించి, ధర్మపాలునికి జరిగిన అన్యాయం గురించి మరికొన్ని ప్రశ్నలడిగి తెలుసుకున్నాడు.

**ఆ తరువాత బలభద్రుణ్ని దూరంగా తీసుకుపోయి..**

"మిత్రమా! అంగడివీధిలో నావంటి వాణ్ని చూశానని చెప్పావు. ఆరోజు సన్యాసి చెప్పిన జోస్యం ప్రకారం నాకు తమ్ముడు, తల్లిదండ్రులు ఉన్నారట. ఇప్పుడీ బ్రాహ్మణుడేమో మాళవ రాజ్యాధిపతి నా తండ్రి కావచ్చని చెబుతున్నాడు. ఈ మూడూ కలిపి చూస్తే.. అవన్నీ నిజాలేనని అనిపిస్తున్నది. పద.. నువ్వు ఇందాక చూసిన కుర్రవాడెవరో కనుక్కుందాం" అంటూ ముందుకు నడిచాడు. అంతకుముందు బండిమీద బందీగా రాజభటులు తీసుకువెళ్లిన కుర్రవాని పేరు హరిదత్తుడని తెలిసింది. పుష్పగిరి ప్రభువైన రాజవాహనుడి కుమార్తె ప్రియంవద అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేక పోయినందువల్ల అతనికి ఉరిశిక్ష పడింది.

"ఎలాగైనా అతణ్ని రక్షించాలి. నేనిప్పుడే పోయి రాకుమారి ప్రశ్నలకు సమాధానం చెబుతానని మాటిచ్చి, అతణ్ని విడిపిస్తాను".. అన్నాడు అదృష్టదీపుడు.

"మిత్రమా! తొందరపడకు. ఆ రాకుమారి అడిగే ప్రశ్నలేమిటో తెలియకుండా ముందుగానే సవాలు స్వీకరించడం ప్రమాదం" చెప్పాడు బలభద్రుడు.

"నాకేమీ పరవాలేదు. ఎలాగైనా అతను బతికితే చాలు. మిత్రగుప్తుడనేవాడు రాకుమారి ప్రశ్నలకు సమాధానం చెబుతాడని, రాజుగారితో మాట్లాడేంత వరకూ ఉరిశిక్షను ఆపమని భటులతో చెప్పు. సమయం లేదు. పదపద" అంటూ.. మిత్రుణ్ని వధ్యశాలకు పంపాడు అదృష్టదీపుడు. తాను నేరుగా రాజాస్థానానికి వెళ్లాడు. రాజవాహనునికి నమస్కరించి..

"అయ్యా! మాది కాశీపురం. నా పేరు మిత్రగుప్తుడు. నేను మీ కూతురు వేసిన ప్రశ్నలకు నెల రోజుల లోపుగా సమాధానాలు ఇస్తాను. కానీ, నాకోసం కాదు.. మీరు ఉరిశిక్ష వేసిన హరిదత్తుని కోసం ఆ సమాధానాలు చెప్పబోతున్నాను. దయచేసి శిక్ష రద్దు చేయండి. నేను జవాబులు ఇవ్వ లేకపోతే అతని బదులుగా నన్నే ఉరి తీయించవచ్చు" అన్నాడు అదృష్టదీపుడు.

అంతా విన్న రాజవాహనుడు విచారం వ్యక్తం చేశాడు. "ఇప్పటికే హరిదత్తుని విషయంలోనే ప్రజలు నన్ను నానారకాలుగా నిందిస్తున్నారు. అయినా మా అమ్మాయి చేపట్టిన వ్రతం ప్రకారం సమాధానం చెబుతానని ముందుకువచ్చి, చెప్పలేకపోతే ఉరి తీయకతప్పదు. ఏది ఏమైనా నీకోసం అతని శిక్షను ఆపగలను. కానీ, విడుదల చేయలేను. నువ్వు సమాధానం చెప్పలేకపోతే నిన్ను, అతణ్ని కూడా శిక్షించాల్సి వస్తుంది" అని హెచ్చరించాడు.

దానికి అదృష్టదీపుడు అంగీకరించాడు. హరిదత్తునికి శిక్ష నిలిపేయాల్సిందిగా మహారాజు ఆజ్ఞాపత్రిక రాసిచ్చాడు. ఆ తరువాత.. "మహారాజా! మీ కుమార్తె అడగాలనుకున్న ప్రశ్నలేంటో తెలుసుకోవచ్చా?" అని అడిగాడు అదృష్టదీపుడు. అప్పుడు రాజవాహనుడు ఆ ప్రశ్నల పత్రికను తెప్పించాడు. అందులో కొన్ని ప్రశ్నలు పద్యరూపంలో ఉన్నాయి. ఆ పద్యాల సారాంశమేమిటంటే.. 'భువనేశ్వరీ దేవికి ఎన్ని ముఖాలున్నాయి? ఆయా ముఖాలు ఏయే రంగుల్లో ఉంటాయి? ఆమె ఆలయం ఎక్కడుంది? ఆ ఆలయంలో కనిపించే లిపి ఏమిటి?.. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినవారిని రాకుమార్తె ప్రాణాధీశునిగా వరించాలి. చెప్పలేని వారికి మరణశిక్ష విధించాలి. ఇది భువనేశ్వరీ మాత ఆజ్ఞ'.. ఆ పత్రికను ఒకటికి రెండుసార్లు చదివి, తిరిగి మహారాజుకు ఇచ్చేశాడు అదృష్టదీపుడు. రాజాస్థానంనుంచి బయటపడి మిత్రుడు బలభద్రుణ్ని కలుసుకున్నాడు. అతనికి ఆ ప్రశ్నలు వివరించి చెప్పాడు.

"ఏమిటీ తలాతోకా లేని ప్రశ్నలు? ఆమె ఎక్కడో చూసిన భువనేశ్వరి ఆలయం మనకెలా తెలుస్తుంది? అందుకే తొందరవద్దని నేను ముందుగానే హెచ్చరించాను. నువ్వే వినలేదు. ఈ ప్రశ్నలకు ఎవడూ సమాధానం చెప్పలేడు. ఇప్పటికే ఎంతోమంది చెప్పలేక మరణించారని చెప్పుకొంటున్నారు. మిత్రమా! నువ్వు ఏమైపోతావోనని నాకు బెంగగా ఉంది" అన్నాడు బలభద్రుడు.

"మరేమీ పరవాలేదు. నాకింకా నెలరోజుల ఆయుర్దాయం ఉంది. అప్పటిలోగా మనం ఎలాగైనా ఆ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలి. అందుకోసం ప్రియంవదను రహస్యంగా అనుసరించాలి. నువ్వొక పనిచెయ్యి. ప్రియంవద పరిచారికలలో ఎవరితోనైనా ఎలాగో ఒకలా స్నేహం చేసుకో. ఆమె ద్వారా ప్రియంవద తరచుగా ఎక్కడెక్కడికి వెళ్తుందో, ఆమె అభిరుచులు ఎలాంటివో తెలుసుకో. వాటిని బట్టి మనకేమైనా ఆధారాలు దొరకవచ్చు" అని చెప్పాడు అదృష్టదీపుడు. అతను చెప్పినట్లుగానే ప్రియంవద చెలికత్తె అయిన కలహంసికతో పరిచయం పెంచుకున్నాడు బలభద్రుడు. ఆమె ద్వారా.. ప్రియంవద ప్రతి శుక్రవారం కేళీశైలానికి వెళ్తుందని తెలుసుకున్నాడు. ఎవరి కంటా పడకుండా ఆమెను అనుసరించి, అదృష్టదీపుడు కూడా పుష్పగిరి పట్టణానికి ఉత్తరదిక్కున ఉన్న కేళీశైలానికి వెళ్లాడు. ప్రియంవదతోపాటు అక్కడ పదిమంది పరిచారికలు ఉన్నారు. వారందరూ ఆ కొండకింది వరకూ ఆమెతో కలిసే వచ్చారు. కానీ, ఆ శిఖరంపైకి మాత్రం ప్రియంవద ఒంటరిగా వెళ్లింది. ఆమె పైకి వెళ్లడం చూసి, అదృష్టదీపుడు వేరే దిక్కునుంచి కొండ కొమ్ముపైకి వెళ్లి చూశాడు. అక్కడ ప్రియంవద కనిపించలేదు. ఎలా మాయమైందో అర్థంకాక అదృష్టదీపుడు తబ్బిబ్బు పడ్డాడు. తిరిగి కొండపాదం వద్ద ఉన్న పరిచారికల దగ్గరికి వచ్చాడు. అప్పటికి ప్రియంవద కొండపైనుంచి దిగివచ్చింది. ఆమె చేతిలో దేవీపూజ చేసిన పళ్లెం ఉంది. పరిచారికలు ఆ పళ్లేన్ని అందుకున్నారు. ఆ తరువాత

**వాళ్లందరూ పల్లకి ఎక్కి అక్కడినుంచి వెళ్లిపోయారు.**

అదృష్టదీపుడు మాత్రం అక్కడే ఉండిపోయాడు.

'కొండపైనే భువనేశ్వరీదేవి ఆలయం ఉండి ఉండాలి. ఎక్కడుందో కనిపెట్టాలి!' అనుకుంటూ అదృష్టదీపుడు మళ్లీ కొండపైకి వెళ్లాడు. సుమారుగా 6 కిలోమీటర్ల చుట్టుకొలతతో, సమచతురస్రంగా, ఎక్కడానికి అనువుగా ఉన్నది ఆ కొండ. అక్కడంతా తుప్పలే కానీ, దట్టమైన అడవి లేదు. ఎంతగా వెతికినా ఏమీ కనిపించలేదు.

చివరికి విరక్తి కలిగి కొండదిగి పట్టణంలోకి వెళ్లిపోయాడు. బలభద్రునితో అనేకరకాల ప్రశ్నలు అడిగించి, కలహంసిక నుంచి సమాధానాలు రాబట్టాడు. ఆమె మాటల్ని బట్టి.. ఆ కొండపైనే కీలకమైంది ఉన్నదని అదృష్టదీపునికి అర్థమైంది. కానీ, ఎంత వెతికినా ప్రయోజనం లేకుండా ఉంది. పట్టుదలగా ప్రతిరోజూ వెళ్తూ.. అణువణువూ, ప్రతి పొదా గాలించసాగాడు. ఆ వెతుకులాటలోనే వారంరోజులు గడిచిపోయాయి. మళ్లీ శుక్రవారంనాడు ప్రియంవద కొండకు రానేవచ్చింది. అదృష్టదీపుడు ఆమెకు తెలియకుండా మరోసారి నీడలా అనుసరించాడు.

చేతిలో పూజాద్రవ్యాలున్న పళ్లెంతో కొండ ఎక్కుతున్న ప్రియంవద.. ఉన్నట్లుండి ఒకచోట గాలిలో గాలిలా కలిసిపోయింది. తాను చూస్తున్నది కలనో.. వైష్ణవమాయనో.. అదృష్టదీపునికి అర్థం కాలేదు. ప్రియంవద మాయమైనచోట గాలిలో చేతులతో కలయదిప్పి చూశాడు. అక్కడ మనుషుల తాలూకు స్పర్శ ఏమీ లేదు. కొండమీద అవే పాత తుప్పలు తప్ప, వెలుగునీడల్లో మార్పులు లేవు. జరిగిన దానికి విస్తుపోతూ చాలాసేపు ఒక పొదనీడలో కూర్చున్నాడు. చూస్తుండగానే ప్రియంవద ఎలా వెళ్లిందో.. అలాగే తిరిగి వచ్చింది. భూమ్యాకాశాల మధ్య ఏ ఆలంబన లేకుండా దేవతాస్త్రీ మాదిరిగా స్వేచ్ఛగా కొండ దిగివెళ్లడం ప్రారంభించింది. 'ఈ రహస్యం ఏమిటో ఛేదించిగానీ ఊళ్లోకి వెళ్లకూడదు' అని గట్టిగా తీర్మానించుకున్నాడు అదృష్టదీపుడు. చీకటిపడినా కొండ దిగకుండా గాలింపు కొనసాగించాడు. ఫలితం ఏమీ కనిపించలేదు. పొద్దుపోయిన తరువాత ఒకచోట ఉత్తరీయం పరుచుకుని, నిద్రకు ఉపక్రమించాడు.

వెల్లకిలా పడుకుని, కండ్లు తెరిచి చూసేసరికి అల్లంత దూరాన జిగేల్మంటూ వెలుగులు విరజిమ్ముతున్న ఒక దివ్యదేవాలయం దర్శనమిచ్చింది. 'ఏమిటీ వింత?' అనుకుని, ఆశ్చర్యంతోలేచి కూర్చునేసరికి వెలుగులు లేవు.. ఆలయమూ లేదు.

'వట్టి భ్రాంతి కాబోలు!' అనుకుని మేను వాల్చేసరికి.. మళ్లీ ఆ దేవాలయం దర్శనమిచ్చింది. అలా మరో రెండుసార్లు అదేరకంగా పరీక్షించిన తరువాత.. కీలకం అంతా తన ఉత్తరీయం కిందనున్న గడ్డిమొక్కల్లో ఉన్నదని అర్థం చేసుకున్నాడు. ఉత్తరీయాన్ని జరుపుతూ దానికింద ఉన్న ఒక్కో మొక్కనూ తడిమి చూడటం మొదలుపెట్టాడు. కేవలం ఒక మొక్కను పట్టుకున్నప్పుడు మాత్రమే ఆ ఆలయం దర్శనమిస్తున్నదని గ్రహించాడు. తన మొలలో ఉన్న బాకును తీసి, ఆ మొక్కను మొదలంటా కోసి చేతిలో పట్టుకున్నాడు. ఆ సమయంలో అతని కుడికన్ను, కుడిభుజం, కుడితొడ అదరసాగాయి. ఆ శుభసూచకాలను కనిపెట్టి, సంతోషంతో తనముందు కనిపిస్తున్న ఆలయంలోకి ప్రవేశించాడు. రత్నకాంతులతో ధగధగలాడుతున్న ఆలయ ద్వారానికి రెండువైపులా ద్వారపాలకుల విగ్రహాలున్నాయి. అతను ఆ విగ్రహాలను చూసి, నిజమైన స్త్రీలేమోనని భ్రమపడ్డాడు. కాదని తెలుసుకుని, చుట్టూ పరికిస్తూ లోపల అడుగుపెట్టాడు. మణిస్తంభాలతో ప్రకాశిస్తున్న ఆ మందిరాన్ని చూడగానే దిగ్భ్రమ కలిగింది. అందులో అనేక గదులు ఉన్నాయి. అవన్నీ రత్నాలు పొదిగిన తలుపులతో మూసి ఉన్నాయి. వాటిలోని వింతలు కనిపెట్టాలని సాహసంతో ఒక తలుపు తెరిచి చూశాడు. ఒక్కసారిగా కండ్లు మిరుమిట్లు గొలిపాయి. పెద్ద ఉసిరికాయలంత వజ్రాలు గుట్టలు పోసి ఉన్నాయి. దోసెడు వజ్రాలు తీసి ఉత్తరీయంలో మూటగట్టుకున్నాడు. మరోగది తలుపు తీసేసరికి వైడూర్యాలు కనిపించాయి. ఇక వరుసగా ప్రతిగదిలో రత్నాలు, బంగారు నాణేలు.. ఇలా వరుసగా నవనిధులూ అతనికి దొరికాయి. ఆ విశేషాలన్నీ చూసుకుంటూ మందిరంలో తిరుగుతుండగా.. ఒక మూలన మెట్లు కనిపించాయి. వాటిని అనుసరించి పైకి వెళ్లాడు. మామూలు కండ్లు చూడలేనంత గొప్ప వెలుగు తప్ప అక్కడేమీ లేదు. కొంతసేపు కండ్లు మూసుకుని, నిదానంగా తెరిచేసరికి.. వెలుగంతా పోయి, తేటతెల్లంగా కనిపించసాగింది. అక్కడి గోడలలో రత్నాలు పొదిగి ఉన్నాయి. నేలపై రత్నకంబళి పరిచి ఉంది. దూరంగా ఒక బంగారు శక్తి విగ్రహం కనిపించింది. రెండుచేతులు, మూడుతలలు గల ఆ శక్తి విగ్రహం భయం గొలిపేలా ఉంది.

పెరుగుతున్న గుండెవేగాన్ని ఎలాగో అణుచుకుంటూ ఆ విగ్రహాన్ని పరీక్షించి చూడగా, దాని వెనుక మళ్లీ మెట్ల మార్గం కనిపించింది. ఆ మెట్లెక్కి పైకి వెళ్లగా దేవీ సన్నిధానం గోచరించింది. ఐదు వర్ణాలు కలిగిన ఐదు ముఖాలతోనూ, పది చేతులతోనూ.. అఖిల భువనాలనూ కాచి రక్షించగల తేజస్సుతోనూ ఒప్పుతున్న ఆ మహాదేవీ పీఠంపైన.. 'భువనేశ్వరీ మాత' అని రాసి ఉంది. ఆమె వెనుకగోడ మీద.. 'ఎవరికీ చేజిక్కని ఔషధ తీగను చేతపట్టుకుని ఎవడు ఈ ఆలయ ప్రవేశం చేస్తాడో.. అతనే ఇక్కడున్న నిధులన్నిటికీ అధికారి అవుతాడు. నా ప్రియభక్తురాలైన ప్రియంవదకు భర్త అవుతాడు' అని అర్థం వచ్చే పద్యం రాసి ఉంది.


**దానిని చూసి..**

'అయ్యయ్యో! నేను ఈ కష్టాలన్నీ పడింది హరిదత్తుని కోసమే కానీ, నాకోసం కాదు కదా! అతను వలచిన ప్రియంవదను నేనెలా చేపట్టగలను?! సరే! ముందు అతని ప్రాణాలు రక్షించగలిగితే.. ఆ పై సంగతి తరువాత ఆలోచించుకోవచ్చు' అనుకున్నాడు అదృష్టదీపుడు.

ముందుగా భువనేశ్వరీదేవిని అర్చించాలనే సంకల్పంతో తాను తెచ్చిన ఔషధ తీగను పరాకుగా కిందపెట్టి, ఆమె ఎదుట సాష్టాంగ నమస్కారం చేశాడు. కొంతసేపు భక్తిపూర్వకంగా ధ్యానం చేసి, కండ్లు తెరిచి చూసేసరికి అక్కడ దేవీ ఆలయం లేదు. పచ్చికలు, తుప్పలు, శిలలు తప్ప.. మరేమీ లేవు.

# విక్రమార్కుని మనుమడు

**మణిసిద్ధుడు అనే యతి కాశీయాత్ర చేయాలనుకున్నాడు. యాత్రలకు ఒంటరిగా వెళ్లకూడదనే నియమాన్ని అనుసరించి, తోడుగా రమ్మని గోపాలుణ్ని కోరాడు. అయితే తనకు కథలంటే ఇష్టమని, దారిమధ్యలో కనిపించిన విశేషాలన్నీ చెబితే తప్ప.. తాను రానని మెలిక పెట్టాడు గోపాలుడు. మణిసిద్ధుని వద్ద ఒక మణి ఉంది. ఆ మణిసాయంతో వాళ్లిద్దరూ చెప్పుకొన్న కథలే కాశీమజిలీలు. వీటిని 1930వ దశకంలో మధిర సుబ్బన్నదీక్షిత కవి రచించారు. ఉజ్జయినీ నగరం వెలాతెలా పోతున్నది. విక్రమార్క చక్రవర్తి రెండువేల సంవత్సరాలు ప్రజారంజకంగా పాలించి, ఇంద్రుని అర్ధ సింహాసనాన్ని అధిష్ఠించడానికి వెళ్లిపోయాడు. అతని కొడుకైన కీర్తికేతునికి పట్టాభిషేకం జరిగింది. కీర్తికేతుడు రాజ్యానికి వస్తూనే మంత్రులను పిలిచి..**



"కోశాగారంలో నిల్వలెంత ఉన్నాయి?" అని ఆరాతీశాడు.

"మహా అయితే ఓ పదిరోజుల ఖర్చులకు సరిపోతాయి మహారాజా!" అన్నారు వారు.

"ఇంత విశాలమైన రాజ్యంలో ఓ ఏడాదికి కూడా ఆదాయ నిల్వలు లేవా!? ఇదెక్కడి విడ్డూరం?!" అని విస్తుపోయాడు కీర్తికేతుడు.

"మహారాజా! తమ తండ్రిగారు జగద్విఖ్యాతులైన చక్రవర్తి అనే మాట నిజమే. రాజ్యం మాత్రం చాలా చిన్నదే! ఇదిగో ఈ పటం చూడండి. మనదేశం ఇంత మాత్రమే! విక్రమార్కుల వారెప్పుడూ దండయాత్రలు చేసి, ఇతర రాజ్యాలను ఆక్రమించలేదు. ఒకవేళ యుద్ధాలు సంభవించినా.. గెలిచిన రాజ్యాలను ఆయా రాజ్యాల వారసులకే తిరిగి ఇచ్చేసేవారు" అని వివరించారు మంత్రులు.

"పోనీలెండి ఈ కాస్తయినా మిగిల్చారు. ఇందులో వ్యవసాయ భూములపై పన్ను రాబడి ఉండాలి కదా!. ఇతర పన్నులు కూడా వేస్తారు కదా! అవన్నీ ఏమైపోయినట్లు?!" అడిగాడు కీర్తికేతుడు దేశపటాన్ని చూపిస్తూ.

**అందుకు మంత్రులు..**

"మహారాజా! దేవబ్రాహ్మణ మాన్యాలపై పన్నులు లేవు. అవి రెండూ తీసేయగా పన్నులు వసూలయ్యే భూమి అతి స్వల్పం. ఆ ఆదాయం కూడా దానధర్మాలకు, సత్రాల నిర్వహణకు బొటాబొటిగా సరిపోతుంది. ఇక పై ఖర్చులన్నీ మన దివాణం నుంచి వెళ్లాల్సినవే కదా!" అని వివరించారు.

"ఇలా అయితే ఈ రాజ్యాన్ని పాలించడానికి కావాల్సిన సంపదంతా ఎక్కడినుంచి వస్తుంది?".

"విక్రమార్కుల వారు ఎప్పుడు కోరుకుంటే అప్పుడు ఆకాశం నుంచి ధనం కురిసేది. ఆ ధనాన్ని నిల్వపెట్టుకోవడం వారికెప్పుడూ అలవాటు లేదు మహారాజా!".

**కీర్తికేతుడు ఆ మాటలకు చిరాకు పడ్డాడు.**

"ఆహా! చాలు చాలు. ఈ భరతఖండాన్ని ఏలిన చక్రవర్తులలో తనంతటివాడు తానని పేరుపడిన విక్రమార్కులవారు ఆఖరికి.. కొడుక్కు మిగిల్చింది ఇదన్నమాట. ఆయనకేమో కీర్తికావాలి.. మిగిలినవాళ్లు మట్టి తిని బతకాలి కాబోలు. ఆయనగారు ఎడాపెడా దానధర్మాలు చేసి యాచకులను పెంచాడు కానీ, యాచకులే లేకుండా చేయగలిగాడా?! సరిసరి.. ఇకనుంచి రాజ్యంలో కొత్త శాసనాలు అమలులోకి వస్తాయి" అని ప్రకటించాడు. ఆనాటినుంచి రాజ్యంలో దేవమాన్యాలు రద్దయ్యాయి. దీపారాధనలకు చమురు కొనడానికి కూడా ఆదాయాలు సరిపోక చాలా గుళ్లలో గబ్బిలాలు ఎగరసాగాయి. అగ్రహారాలపై కవిపండితుల హక్కుభుక్తాలు వెనక్కి వెళ్లిపోయాయి. సత్రాలు మూతపడ్డాయి. దానమిచ్చేవాడు, పుచ్చుకునేవాడు ఇద్దరూ పన్ను చెల్లింపుదారులే అయ్యారు. రాజ్యంలో జరుగుతున్న ఈ అవకతవకలన్నీ పట్టపురాణి చారుమతి చెవిన పడ్డాయి. ఒకనాడామె రాజును చేరవచ్చి..

"ప్రభూ! సిరులు పాదరసం లాంటివి. పట్టబోతే చెల్లాచెదురుగా ఎటుపోతాయో చెప్పలేం. యౌవనం ప్రవాహవేగం కలది. జీవితం క్షణభంగురం అని తెలుసుకుని, దానధర్మాలు చేయనివాడు స్వర్గద్వారాలను చేరుకోలేడు. పైగా ముదిమి వయసులో అనేక రోగాలపాలై నరకాన్ని అనుభవించి, మరణిస్తాడని పురాణాలు చెబుతున్నాయి. అందులోనూ విక్రమార్కుని వంటి ధర్మాత్ముని కడుపున పుట్టి మీరింత పిసినిగొట్టుగా మారడం ఎందుకు?" అని హితబోధ చేసింది. కీర్తికేతుడు ఆమెవంక చిరాకుగా చూశాడు.

"ఆదాయం లేని రాజ్యాన్ని పాలించడం ఎంత కష్టమో నీకు తెలుసా?!" అని తీవ్రంగా ప్రశ్నించాడు.

"ధనానికి మీకు లోటేముంది ప్రభూ! మీ తండ్రిగారు మీతో చెప్పని రహస్యం ఒకటి ఉంది. మన పెరటిలో కల్పవృక్షం ఉంది. మీ కుమారుని తరం వరకు ఆ కల్పవృక్షం మనకు కావాల్సినవన్నీ సమకూరుస్తుందని దేవేంద్రుడు వరమిచ్చాడట" అని చెప్పిందామె. ఆమె మాటలతో కీర్తికేతుని కన్నులు విప్పారాయి.

"ఇకనైనా మీ తండ్రితాతలు ఆచరించిన సంప్రదాయాలను మీరూ కొనసాగించండి ప్రభూ!" అన్నది రాణి వేడుకోలుగా. కానీ, కీర్తికేతుడు ఆమె మాటలు తోసిపుచ్చాడు.

"కల్పవృక్షం ఉన్నది.. దేశంలో ముష్టివాళ్లను పెంచి పోషించడానికా?! దానితో చాలా పనులున్నాయి. సైన్యాన్ని అభివృద్ధి పరచాలి. దండయాత్రలు నిర్వహించి, దేశాన్ని పెంచుకోవాలి. ఇవన్నీ నీకు చెప్పినా అర్థం కావు. మాట్లాడకుండా ఊరుకో" అన్నాడు. చారుమతి చేసేదేమీ లేక కన్నీరు నింపుకొన్నది.

కీర్తికేతునికి పదహారేళ్ల వయసున్న ఓ కుమారుడున్నాడు.. అతని పేరు విజయభాస్కరుడు. వయసులో చిన్నవాడైనా తాతకంటే దయామయుడు. అడిగినవారికి లేదనకుండా దానమివ్వడంలో ఆయనను కూడా మించిపోయాడు. తండ్రికి తెలియకుండా రోజూ ఖజానా నుంచి కొంత ధనం తీసుకుపోయి, దారిలో కనిపించే పేదసాదలకు పంచిపెడుతుండే వాడు. మొదట్లో ఆటగా మొదలైన ఆ అలవాటు ఆ కుర్రవాడికి క్రమంగా వ్యసనంగా మారిపోయింది. కోశాగారంలో పెద్దయెత్తున ధనం మాయమవ్వడం కీర్తికేతుని దృష్టికి వచ్చింది. అధికారులను పిలిచి విచారించగా.. దానికి కారణం తన కుమారుడే అని తెలిసింది.

"యువరాజు నుంచి ఎవరెవరు దానాలు తీసుకున్నారో వాళ్లందరినీ ఖైదు చేయండి" అని ఆజ్ఞాపించాడు. 'చిత్తం ప్రభూ!' అంటూ ఆ భటులు వెళ్లిన కొద్దిసేపటికే మరికొందరు వచ్చి.. అతనికో దుర్వార్త చెవిన వేశారు. "యువరాజుల వారు ఇందాకా కల్పవృక్షం వద్దకు వెళ్లారు మహారాజా! తాను బతికి ఉన్నంతకాలం ధర్మపరులైన వారిని సేవించి, స్వర్గానికి తిరిగివెళ్లమని వృక్షదేవతను ప్రార్థించారు. చూస్తుండగానే కల్పవృక్షం ఆకాశానికి ఎగిరిపోయింది. చిన్నవేరు ముక్కకూడా మిగలకుండా పెద్ద గొయ్యి మాత్రమే మిగిలింది" అని చెప్పారు. ఆ వార్త వింటూనే కీర్తికేతుడు కుప్పకూలిపోయాడు. తన ఆశలన్నీ ఆవిరి చేసిన కొడుకుపైన, అతణ్ని అలా తయారుచేసిన భార్యపైనా విపరీతమైన క్రోధం కలిగింది. ఆ ఆవేశంలో..

"తల్లీ కొడుకులిద్దరినీ దూరంగా అడవిలోకి తీసుకుపోయి వధించండి. వాళ్లిద్దరి నెత్తురంటిన కత్తి చూసేవరకూ నాకు శాంతిలేదు" అని భటులను ఆజ్ఞాపించాడు. రాజాజ్ఞను అతిక్రమించే అవకాశం లేదు కనుక, భటులు వాళ్లిద్దరినీ బంధించారు. దూరాన ఉన్న అడవిలోకి తీసుకువెళ్లి, వధ్యశిలపైకి చేర్చారు. "మహారాణీ! మా ఉద్యోగధర్మం నిర్వర్తిస్తున్నాం. మమ్మల్ని మన్నించదమ్మా!" అని వేడుకున్నారు.

"నాయనా! దయచేసి నా కొడుకుకంటే ముందుగా నన్ను వధించండి" అని కోరుకుంది మహారాణి.. తల్లిమనసు కావడం మూలాన. "ఎందుకమ్మా! నేను మాత్రం నీ మరణాన్ని తట్టుకోగలనా? మనకు ఆయువుంటే ఈ కత్తి మనల్నేమీ చేయలేదు" అని ఊరడించబోయాడు విజయభాస్కరుడు. అతడి మాటలు నిజం చేస్తూ సరిగ్గా ఆ సమయంలోనే అక్కడికో సింహం వచ్చింది. సైనికులపై పడి బీభత్సం సృష్టించసాగింది. విజయభాస్కరుడు కట్టుతాళ్లు తెంచుకునే లోపల సైనికులందరినీ చంపి ఎటో వెళ్లిపోయింది సింహం. ఇటువంటి సన్నివేశాలు చూసినప్పుడే 'దైవఘటన' అంటుంటారు పెద్దవాళ్లు. చంపడానికి వచ్చినవాళ్లంతా చంపబడ్డారు. చనిపోవాల్సిన వాళ్లిద్దరూ బతికారు. విజయభాస్కరుడు తన తల్లిని తీసుకుని, తమను నరకడానికి సైనికులు తెచ్చిన కత్తిని ధరించి.. ఆ అడవినుంచి బయలుదేరాడు. ఉజ్జయినికి పెడగా తల్లీకొడుకులిద్దరూ చాలాదూరం నడిచారు. ఎండ కన్నెరుగని సుకుమారి కావడంతో మహారాణికి ఎక్కువదూరం నడిచేసరికి కాళ్లు బొబ్బలెక్కాయి.

"నాయనా! ఇక నాకు నడిచే ఓపిక లేదు. నన్నిక్కడే వదిలేసి, చీకటి పడేలోపుగా నువ్వు ఏదైనా సురక్షితమైన ప్రాంతానికి చేరుకో" అని ఎంతగానో చెప్పి చూసింది.

విజయభాస్కరుడు ససేమిరా అంగీకరించలేదు.

"ఆయువున్నంత వరకు అడవిలో ఉన్నా, నగరంలో ఉన్నా ఒకటే. ప్రాణభయంతో తల్లిని నట్టడవిలో విడిచిపెట్టి చరిత్రహీనుణ్ని కాలేను" అన్నాడు. తల్లికోసం కొన్ని పళ్లు, దుంపలు, మంచినీళ్లు తెచ్చి ఇచ్చాడు. ఒక పొదరింటికి సమీపంలో కొంతచోటు శుభ్రంచేసి, తల్లిని నిద్రించమని తాను కాపలా కూర్చున్నాడు. చీకటి దట్టమైంది. సుమారుగా అర్ధరాత్రి కావస్తుండగా అక్కడ మనుషుల అలికిడి వినిపించింది. వాళ్లిద్దరూ ఉన్న పొదరింటికి అవతలి వైపున నలుగురు దొంగల గుంపు ఒకటి వచ్చింది. వాళ్లో పన్నెండేళ్ల బాలికను ఒక బుట్టలో పెట్టుకుని తీసుకువచ్చారు. కాగడాల వెలుతురులో ఆ పొదరింటి మాటున ఉన్న ఒక తలుపు తెరుచుకుని, వాళ్లంతా లోనికి వెళ్లడం విజయభాస్కరుడు గమనిస్తూనే ఉన్నాడు. దాదాపు ఒక ఘడియ తరువాత ఆ దొంగలు బయటికి వచ్చారు.

"ఒరేయ్! రేపు పౌర్ణమి. ఆ చిన్నదాన్ని రేపే అమ్మవారికి బలివ్వాలి. రేపు చీకటిపడే సమయానికి తిరిగి వద్దాం" అన్నాడు దొంగల నాయకుడు. "సరే దొరా!" అంటూ దొంగలందరూ ఎక్కడి వాళ్లక్కడికి వెళ్లిపోయారు. అంతా సద్దుమణిగిందని అనుకున్న తరువాత విజయభాస్కరుడు మెల్లిగా ఆ పొదరింటి తలుపు తెరిచాడు. అదో భూగృహం. లోపలికి మెట్లున్నాయి. చీకటిలో తడుముకుంటూ లోపలికి వెళ్లిన తరువాత అనేక గదులున్నాయి. మణులు వెలుగుతున్నాయి. ఆ వెలుగులో అపార ధనరాశులు కనిపించాయి. ఓ పక్కగా ఇందాక తెచ్చిన అమ్మాయి కట్టిపడవేసి ఉంది. ఆ గదులకు మధ్యలో ఒక ఎత్తయిన వేదికమీద కాళికాదేవి దర్శనమిచ్చింది. రక్తం కారుతున్న నాలుక బయటికి చాపి, ఎర్రటి కన్నులు విప్పార్చి చూస్తూ భయం గొలిపేలా ఉన్నది దేవత. విజయభాస్కరుడు అమ్మవారి ముందుకు వెళ్లాడు.

"నువ్వు బిడ్డల్ని కన్న తల్లివా? ఎందుకు వేశావమ్మా ఈ వేషం?! నీ బిడ్డలు తప్పు చేస్తుంటే వద్దని వారించాల్సింది పోయి, మరింత ప్రోత్సహిస్తున్నావా? నీకింత రక్తదాహమేంటి?!" అని దేవతను ప్రశ్నించాడు. అంతలోనే ఒక నిర్ణయానికి వచ్చి.. "నువ్వంటూ లేకపోతే తప్ప.. ఈ బలులు ఆగవు" అంటూ సర్రున కత్తి దూశాడు. అప్పుడు విగ్రహం నుంచి మాటలు వినిపించాయి.

"ఆగు కుమారా! దేవతాద్రోహానికి ఒడిగట్టకు. నువ్వు చెప్పినట్లే ఇకనుంచి నేను బలులు అంగీకరించను. కేవలం కందమూలాలు మాత్రమే ఆరగిస్తాను. నన్ను రక్షించు" అన్నది కాళికాదేవి.

ఆ మాటలతో విజయభాస్కరుడు కరవాలాన్ని పక్కన పెట్టాడు.